



# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

బుధవారం | 4 ఫిబ్రవరి 2026 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 105

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుల పక్షం తదియ రా.1.55, పుబ్బ రా.12.10, వర్జ్యం ఉ.8.00 నుంచి 9.37 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.51 నుంచి 12.37 వరకు

# సహనమే గెలిపించింది

● అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ప్రధాని వ్యాఖ్యలు ● ఎన్డీఏ సమావేశంలో మాట్లాడిన ప్రధాని మోడీ ● ఒప్పందం కుదరడంతో ప్రధాని మోడీని సత్కరించిన కేంద్ర మంత్రులు, ఎంపీలు



భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని ఈ శతాబ్దపు అతి పెద్ద ఈవెంట్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభివర్ణించారు. ఆ ఒప్పందం ప్రపంచ వేదికపై భారత్‌కు పెరుగుతున్న ప్రభావాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు. 'భారత్ ఇప్పుడు ప్రపంచ వ్యవహారాల్లో కీలక శక్తిగా ఎదుగుతోంది. గ్లోబల్ సమతుల్యతను కాపాడడంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. భారత్ ప్రపంచ వేదికపై నిర్ణయాత్మక శక్తిగా ఎదగడం ఈ శతాబ్దపు అతిపెద్ద ఈవెంట్.

వివరాలు-6లో

## దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

● ట్రంప్ ఆంక్షలకు వణికిపోయిన ప్రధాని మోడీ ● ప్రజల కష్టార్జితాన్ని అమెరికాకు దోచిపెట్టిన ప్రధాని ● అమెరికాలో అదానీపై కేసు, ఎప్‌స్టీన్ ఫైల్స్ కారణంగానే రాజీ ఫార్ములా ● అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు

అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాజీపడ్డారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని అన్నదాతలు అర్థం చేసుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. అదానీపై అమెరికాలో కేసు, ఎప్‌స్టీన్ ఫైల్స్ కారణంగానే ప్రధాని రాజీపడ్డారని విమర్శించారు. ఈ విషయాలు దేశ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు లోక్‌సభలో తన ప్రసంగాన్ని అధికార పక్షం అడ్డుకుందని రాహుల్ ఆరోపించారు.



6 లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● సెన్సెక్స్ 2,400, నిఫ్టీ 750 పాయింట్లు జంప్! ● ట్రంప్ టారిఫ్ కట్‌తో ఇన్వెస్టర్ల కాసుల పంట ● ఒకే రోజులో రూ. 10 లక్షల కోట్ల సంపద ఆవిర్భావం ● ఐటీ, టెక్స్‌టైల్, ఫార్మా షేర్ల దూకుడు ● రికార్డు స్థాయిలో కోలుకున్న రూపాయి విలువ

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్



6 లో

● భారత భవిష్యత్తును మార్చే వాణిజ్య ఒప్పందం ● 140కోట్ల భారతీయులకు ఉపయుక్తంగా ఒప్పందం ● కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్

## అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం

● ఒప్పందానికి అంగీకరించిన ఇరు దేశాలు ● దీర్ఘకాలిక వైఖరికి భారత్ కట్టుబడి ఉంటుందన్న ప్రభుత్వ వర్గాలు ● రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదని ప్రభుత్వం స్పష్టీకరణ



6 లో

## రాజ్యాంగాన్ని పాటించలేకపోతే భారత్ విడిచి వెళ్లిపోండి

వాట్సాప్, మెటాకు సుప్రీంకోర్టు వార్నింగ్



6 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం అభినందనీయం

● 22 భాషలలో రూపొందించిన క్లాత్ బ్యానర్‌తో ప్రపంచ పర్యావరణ సంస్థ అవగాహన ర్యాలీ ● పర్యావరణవేత్తలను ప్రశంసించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క



7 లో

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

● మున్సిపల్ ఎన్నికలు, రాజకీయ పరిణామాలపై చర్చ ● పార్లమెంట్ల వారీగా ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్న మంత్రులు, సీనియర్ నేతలు

తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలపై సీఎం రేవంత్ కొంతమంది మంత్రులతో సమావేశమయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియతో పాటు బీ-ఫాం అందజేత కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. ఇప్పటికే అభ్యర్థుల తరపున జోరుగా కొనసాగుతున్న ప్రచారం మరింత విస్తృతం కానుంది. 116 మున్సిపాలిటీలకు, 7 కార్పొరేషన్‌లకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. వారం రోజులపాటు ప్రచారం నిర్వహించుకునేందుకు అవకాశం ఉండడంతో వ్యూహాలకు అధికార పార్టీ పదును పెడుతోంది. అందులో భాగంగా మంగళవారం నాడు పార్లమెంట్ల వారీగా ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్న మంత్రులు, సీనియర్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.



3 లో

## బీఆర్ఎస్ భూ రాక్షసుల సమితి

● 10 ఏళ్ల పాలనలో కనబడ్డ జాగాలన్నీ కబ్జా చేశారు ● కమీషన్లు దండుకుని కేంద్ర నిధులను కూడా డైవర్ట్ చేశారు ● ఎవరి పొట్ట కొట్టాలి... ఎట్లా పైసలు సంపాదించాలన్నదే బీఆర్ఎస్ నేతల ధ్యాస ● కరీంనగర్ మేయర్ పీఠాన్ని అప్పగిస్తే మోడీని ఒప్పించి పెద్ద ఎత్తున నిధులు తెస్తా ● కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్



7 లో

## అంతా ఇంతే!




ట్రంప్ మీ మాట వింటున్నాడా సార్

## కేబినెట్ నిర్ణయం చాలు

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై స్పష్టం చేసిన సుప్రీం కోర్టు



2 లో

తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాల అంశం గత కొంతకాలంగా రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది.

## రోడ్డు భద్రతా ప్రతిజ్ఞా వెబ్ సైట్ ప్రారంభం

● ప్రతి మోటార్ సైకిల్ ఉన్న వ్యక్తి వద్దకు ఈ ఆన్‌లైన్ ప్రతిజ్ఞా సర్టిఫికెట్ చేరాలి ● అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం

సచివాలయంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. పౌరులు మరియు తల్లిదండ్రులను రోడ్డు భద్రతకు స్పృహతో కట్టుబడి ఉండేలా ప్రోత్సహించడం, ప్రాణాలను రక్షించడం ఉమ్మడి బాధ్యత అని మరియు సురక్షితమైన అలవాట్లు ఇంట్లోనే ప్రారంభమై ప్రతి రహదారిపై కొనసాగుతాయని గుర్తించడం రవాణా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.



2 లో



2 లో

## తేనెటీగల పెంపకంతో రైతులకు అధిక ఆదాయం

● ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి తుమ్మల రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో తుమ్మల ముఖాముఖి




# కేబినెట్ నిర్ణయం ఉంటే చాలు

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై స్పష్టం చేసిన సుప్రీం కోర్టు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాల అంశం గత కొంతకాలంగా రాజకీయంగా, న్యాయపరంగా తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు స్పష్టత ఇచ్చింది. ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని తేల్చి చెప్పింది. గత సంవత్సరం ఆగస్టు 13 నాటి మధ్యంతర ఉత్తర్వుల్లోనే స్పష్టంగా చెప్పామని జస్టిస్ విక్రంనాథ్ ధర్మాసనం తెలిపింది. కేబినెట్ నిర్ణయానికి అనుగుణంగా గవర్నర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేసింది. తమ ఎన్నికపై జారీ చేసిన ఉత్తర్వులు ఎత్తివేయాలని అమిర్ అలీ సుప్రీంకోర్టులో వెకేట్ పిటిషన్ వేశారు. అమిర్ అలీ పిటిషన్‌ను దాసోజు శ్రవణ్ వేసిన ప్రధాన పిటిషన్‌తో జత చేస్తూ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది.కోదండరాం, అజారుద్దీన్ నియామకాలకు మార్గం సుగమం సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టతతో కోదండరాం, అజారుద్దీన్ నియామకాలకు ఉన్న ప్రధాన అడ్డంకి దాదాపుగా తొలగినట్టే రాజకీయ నేతలు భావిస్తున్నారు. కోర్టు ఉత్తర్వుల కారణంగా నియామకాలు నిలిచిపోయాయన్న వాదనకు ఇక చెల్లుబాటు ఉండదని రాజకీయ వర్గాలు అంటున్నాయి. కేబినెట్ నిర్ణయం మేరకు గవర్నర్ ముందడుగు వేస్తే, ఎమ్మెల్సీల నియామక ప్రక్రియ వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందని అంటున్నారు. రాజకీయ ప్రభావాలు : సుప్రీంకోర్టు స్పష్టత తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రభావం చూపే అవకాశం ఉంది. అధికార పార్టీకే కాకుండా ప్రతిపక్షాలకు కూడా ఇది ఒక స్పష్టమైన సంకేతంగా మారింది. గవర్నర్ పాత్రపై జరుగుతున్న రాజకీయ విమర్శలకు కొంత మేరకు ముగింపు పలికినట్టేనని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో, రాజ్యాంగ సంస్థల మధ్య సమతౌల్యం ఎంత కీలకమో ఈ కేసు మరోసారి గుర్తు చేసింది.

న్యాయవ్యవస్థ సందేశం : సుప్రీంకోర్టు ఒక స్పష్టమైన సందేశం ఇచ్చింది. రాజ్యాంగ పరమైన అధికారాల వినియోగంలో అనవసరమైన సందేహాలకు చోటు లేదని, ప్రభుత్వ నిర్ణయాలను అడ్డుకునే ఉద్దేశం తమకు లేదని, ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగేందుకు మాత్రమే న్యాయవ్యవస్థ జోక్యం ఉంటుందని ధర్మాసనం చెప్పకనే చెప్పిందని చెప్పవచ్చు.

మొత్తానికి, తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై నెలకొన్న అనిశ్చితికి సుప్రీంకోర్టు తీర్పు కొంతవరకు తెరదించింది. కేబినెట్ సిఫారసులే కీలకమన్న స్పష్టతతో, ఎమ్మెల్సీల నియామక ప్రక్రియ ఇక ముందుకు సాగనుంది. మార్చి 19న జరిగే తదుపరి విచారణ ఈ అంశానికి పూర్తి పరిష్కారం చూపుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ సంస్థల మధ్య సమన్వయం ఎంత అవసరమో ఈ పరిణామం మరోసారి రుజువు చేసింది.

# మేడారం జాతర విజయవంతం

### విషప్రచారాలకు తావులేకుండా శాంతియుతంగా ముగిసింది: మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర అత్యంత విజయవంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ముగిసిందని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జాతర నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, గుడి పనులు అన్ని సజావుగా జరిగాయని స్పష్టం చేశారు. జాతరపై, ఏర్పాట్లపై కొంతమంది కావాలనే విషప్రచారం చేశారని మంత్రి విమర్శించారు. ఒక చిన్న దొంగతనం ఘటనను అతిగా చూపిస్తూ తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. వాస్తవానికి ఎలాంటి పెద్ద సంఘటనలు జరగకుండా జాతర ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం మేడారం జాతర ఏర్పాట్లు బాగున్నాయని బహిరంగంగా ప్రశంసించారని మంత్రి సీతక్క గుర్తుచేశారు. క్లాస్, మాస్ మాత్రమే కాకుండా హైక్లాస్ ప్రజలు కూడా భారీ సంఖ్యలో జాతరకు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారని చెప్పారు. ఈసారి సుమారు రెండున్నర కోట్ల మంది భక్తులు మేడారం జాతరకు వచ్చారని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మరో ఒకటి రెండు రోజుల్లో తిరుగు జాతర నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మేడారం చుట్టుపక్కల రోడ్లను వచ్చే జాతర నాటికి వెడల్పు చేసి, ట్రాఫిక్ జామ్‌లను పూర్తిగా నివారించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ములుగు జిల్లా పరిధిలో జరుగుతున్న పనులపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని మంత్రి సీతక్క తెలిపారు.

# ఎయిమ్స్ బీబీనగర్ పనుల పురోగతిపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సమీక్ష

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎయిమ్స్ బీబీనగర్ క్యాంపస్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది చివరి నాటికి ఎయిమ్స్ బీబీనగర్ హాస్పిటల్‌ను పూర్తిచేయాలని నిర్ణయించామని తెలిపారు. 202 ఎకరాల విస్తీర్ణంలో, 750 పడకల సామర్థ్యంతో, అన్ని రకాల ఆధునిక వసతులతో ఎయిమ్స్ నిర్మాణం జరుగుతోందన్నారు. మొత్తం రూ. 1,110 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా ఈ హాస్పిటల్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకొస్తూ, అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, దేశంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిమ్స్‌లు ఉన్నప్పటికీ, ఇక్కడ మాత్రమే బ్రౌన్ ఫీల్డ్ ఎయిమ్స్ నిర్మాణం జరుగుతుండటం ప్రత్యేకతగా పేర్కొన్నారు. మెడికల్ విద్యార్థుల కోసం 24 అంతస్తులతో హాస్టల్ భవనాలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ఎయిమ్స్‌లో వెయ్యికి పైగా సిబ్బంది నియామకం జరిగిందని, ఈ సంవత్సరం జనవరి 1 నుంచే ఎమర్జెన్సీ సేవలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ఎమర్జెన్సీ బ్లాక్‌లో ప్రస్తుతం 220 పడకలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.



ఎయిమ్స్‌లో వైద్య పరిశోధన (రిసెర్చ్) కార్యకలాపాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఎయిమ్స్‌లో మొత్తం 880 మంది మెడికల్ విద్యార్థులు ఉన్నారని, అందులో 497 మంది వీడీడీూ, 146 మంది స్పెషలిస్ట్ కోర్సులు, 142 మంది నర్సింగ్ కోర్సులు చదువుతున్నారని వివరించారు. రోగులతో పాటు వారి సహాయకుల కోసం "అమృత్ నివాసం" పేరుతో ప్రత్యేక నివాస వసతులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఎయిమ్స్‌లో నిత్యం సుమారు 1,800 మంది రోగులు ఓపీ సేవలు పొందుతున్నారని తెలిపారు. నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అధికారులతో సమీక్ష నిర్వహించామని, నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ వైద్య సేవలు నిలిచిపోకుండా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం బి ఎస్ సి, ఎం ఎస్ సి నర్సింగ్ కోర్సులు కొనసాగుతున్నాయని, విద్యార్థులు యు జి, పీ జి హాస్టల్స్‌లో నివసిస్తూ వైద్య విద్యను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎయిమ్స్ నిర్మాణంపై రూ. 831 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని, మొత్తం పనుల్లో 86 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. ఆయుష్మాన్ భవ మరియు ఆరోగ్య శ్రీ పథకాల కింద పూర్తిగా ఉచిత వైద్యం అందిస్తామని, మిగతా వారికి కూడా నామమాత్రపు ఫీజులు మాత్రమే ఉంటాయని చెప్పారు. ఎయిమ్స్ పూర్తయితే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఎయిమ్స్ సమీపంలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే రూ. 450 కోట్లతో ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్ట్ రాబోతోందని, అది పూర్తయితే ఎయిమ్స్ సమీపంలో ఎంఎంటీఎస్ స్టాప్ కూడా ఏర్పాటు అవుతుందని వెల్లడించారు. ఎయిమ్స్‌కు సంబంధించిన స్థానిక సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు.

# తేనెటీగల పెంపకంతో రైతులకు అధిక ఆదాయం

- ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను అభినందించిన మంత్రి తుమ్మల
- యూరియా యాప్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- రైతు నేస్తం కార్యక్రమంలో రైతులతో తుమ్మల ముఖాముఖి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తేనెటీగల పెంపకంతో అధికాదాయము పొందుతున్న రైతులను , ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అభినందించారు. వాటి పెంపకం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో రైతు నేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రైతులతో ముఖాముఖి ముచ్చటించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతులు తమ వ్యవసాయ అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల వల్ల పొందుతున్న ప్రయోజనాలను మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రైతు శివ గారు సమగ్ర వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఇఫ్కో కంపెనీ స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్ నానో యూరియా వినియోగం, దాని ప్రయోజనాలు, సరైన వాడక విధానంపై రైతులకు సమగ్రంగా వివరించారు. పీజేటీఎస్ఏయూ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ కిరణ్ బాబు , డాక్టర్ అరుణశ్రీ యాసంగి వరిలో వచ్చే పురుగులు, తెగుళ్లు మరియు వాటి సమర్థవంతమైన యాజమాన్యంపై రైతులకు శాస్త్రీయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూరియా యాప్ అమలుపై మంత్రి స్వయంగా రైతులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. యాప్ ద్వారా ఎరువుల సరఫరా పారదర్శకంగా, సులభంగా జరుగుతుండటంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా లభ్యత, సమయానికి సరఫరా వంటి అంశాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు తెలిపారు. తేనెటీగల పెంపకం చేస్తూ అధిక ఆదాయం సాధిస్తున్న జగిత్యాల జిల్లా పూడూరు గ్రామానికి చెందిన రైతు రామక్రిష్ణని, అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా లాభాలు పొందుతున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు శివని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి వినూత్న వ్యవసాయ విధానాలను మరింత మంది రైతులు అనుసరించేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు.

ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కంది కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రాల వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోందని, మధ్యవర్తుల బెడద తగ్గిందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుల అవసరాల మేరకు అంశాలను ముందుగానే నిర్ణయించాలి అని అధికారులకు సూచించారు. నిర్ణయించిన అంశాలకు అనుగుణంగా రైతుల అనుభవాలు, విజయగాథలను క్షేత్రస్థాయిలో -- పొలాల నుంచే ప్రత్యక్షంగా ఇతర రైతులు చూసేలా ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతున్న తీరును, రైతులకు చేరువయ్యేలా అధికారులు, శాస్త్రవేత్తలు చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసించారు. అదే సమయంలో రైతుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, ఎక్కువ సంఖ్యలో రైతులు పాల్గొనేలా ముందస్తు ప్రచారం, సమన్వయం చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు రైతు నేస్తం వేదిక మరింత బలోపేతం కావాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సచివాలయంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్ ప్రారంభం

### ప్రతి మోటార్ వాహనదారుడి వరకు ప్రతిజ్ఞ సర్టిఫికెట్ చేరాలి : మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి, మరణాల సంఖ్యను నియంత్రించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనను సమాజంలో బలంగా నెలకొల్పడమే ఈ వెబ్‌సైట్ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ అమలు చర్యలతోనే సాధ్యమయ్యేది కాదని, కుటుంబాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి తీసుకునే సామూహిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి మోటార్ సైకిల్, వాహనం కలిగిన వ్యక్తి వద్దకు ఈ ఆన్‌లైన్ రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ సర్టిఫికెట్ చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞా హామీ పత్రం ఇవ్వడం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన మరింత బలపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు తల్లిదండ్రులతో ఉన్న బంధాన్ని రవాణా శాఖ రోడ్డు భద్రత కోసం వినియోగించుకుంటోందని తెలిపారు. ఈ ప్రతిజ్ఞ ద్వారా భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించేందుకు, రోడ్డుపై ప్రతి జీవితాన్ని గౌరవించేందుకు ఈ వెబ్‌సైట్ ద్వారా పౌర ప్రతిజ్ఞ తీసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తల్లిదండ్రులు స్వయంగా ఆదర్శంగా నిలిచి పిల్లల్లో సురక్షిత అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ఇది తెలంగాణలో రోడ్డు భద్రత పట్ల ప్రభుత్వానికి ఉన్న బలమైన సంస్థాగత నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్ పెట్టెం తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మరంగా మండలి భవనం

# పునర్నిర్మాణ పనులు

### పరిశీలించిన చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ శాసన సభ ప్రాంగణములోని తెలంగాణ శాసన మండలి భవనం పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంగళవారం నాడు పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అతి త్వరలోనే శాసన మండలి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగనుంది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహా చార్యులు, ఆర్‌డబి , అగాఖాన్ సంస్థ, మరియు తదితర అధికారులతో కలిసి జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ" రాబోయే బడ్జెట్ సమావేశాలు అసెంబ్లీ పక్కనే ఉన్న ఈ భవనంలోనే నిర్వహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే శాసన మండలి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని,తాజాగా ఇప్పటి వరకు పూర్తి అయిన పనుల గురించి ముఖ్యమంత్రి ఆరా తీశారని , ఖచ్చితంగా శాసన మండలి బడ్జెట్ సమావేశాలు అసెంబ్లీ ఆవరణలో ఉన్న భవనంలోనే నిర్వహించాలని ఆదేశించారని ఆయన వివరించారు. పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగం పెంచాలని , త్వరగా భవనాన్ని పూర్తి చేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# రోడ్డు భద్రతా ప్రతిజ్ఞా వెబ్ సైట్ ప్రారంభం

- ప్రతి మోటార్ సైకిల్ ఉన్న వ్యక్తి వద్దకు ఈ ఆన్‌లైన్ ప్రతిజ్ఞా సర్టిఫికెట్ చేరాలి
- అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సచివాలయంలో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ వెబ్‌సైట్‌ను రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఇది తెలంగాణలో బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తన సంస్కృతిని నిర్మించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. పౌరులు మరియు తల్లిదండ్రులను రోడ్డు భద్రతకు స్పృహతో కట్టుబడి ఉండేలా ప్రోత్సహించడం, ప్రాణాలను రక్షించడం ఉమ్మడి బాధ్యత అని మరియు సురక్షితమైన అలవాట్లు ఇంట్లోనే ప్రారంభమై ప్రతి రహదారిపై కొనసాగుతాయని గుర్తించడం రవాణా శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు వినియోగదారులలో క్రమశిక్షణ, అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించే దార్శనికతను పునరుద్ఘాటించారు. పౌరులు ట్రాఫిక్ నియమాలను పాటించడానికి మరియు రోడ్డుపై ఉన్న ప్రతి జీవితాన్ని గౌరవించడానికి పౌర ప్రతిజ్ఞను తీసుకోవచ్చు, తల్లిదండ్రులు తల్లిదండ్రుల ప్రతిజ్ఞను ఉదాహరణగా తీసుకొని, పిల్లలలో సురక్షితమైన అలవాట్లను రూపొందించవచ్చు. ఈ చొరవ రోడ్డు భద్రత అంటే కేవలం అమలు మాత్రమే కాదని, కుటుంబాలు, పిల్లలు మరియు తెలంగాణలోని ప్రతి తోటి పౌరుడికి సమిష్టి వాగ్దానం అని గుర్తు చేస్తుంది.ఇది రోడ్డు భద్రతకు ప్రభుత్వం యొక్క బలమైన సంస్థాగత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదంత్రులతో ఉన్న బంధాన్ని రవాణా శాఖ రోడ్డు భద్రతకు ఉపయోగించుకోవడానికి ఈరోజు రవాణా శాఖ రోడ్డు భద్రత ప్రతిజ్ఞా వెబ్సైట్ ప్రారంభించిందిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రతిజ్ఞ రాబోయే కాలంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి కారణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు నిబంధనల పాటిస్తామని ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర అగ్రిమెంట్ ద్వారా విద్యార్థులతో ఉన్న వారి బాండింగ్ తో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని ఆకాక్షించారు.ఇది ఆన్లైన్ లో క్షేత్ర స్థాయిలో ప్రతి మోటార్ వెహికిల్ ఉన్న వారి దగ్గరకు తీసుకుపోయి రవాణా శాఖ అధికారులు పెద్ద ఉద్యమంలో తీసుకుపోవాలి. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య,రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్ పెట్టెం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నుండి రాష్ట్రానికి దక్కాల్సిన నిధులపై సర్కార్ ఫోకస్

- సీఎస్ కే. రామ కృష్ణా రావు ప్రత్యేక సమీక్ష
- కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026 -27 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో రాష్ట్రానికి దక్కాల్సిన నిధులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం నిర్వహించిన ఈ సమావేశంలో సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల నుండి అత్యధిక నిధులు పొందేలా ప్రణాళిక బద్దంగా పనిచేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సి.ఎస్.ఎస్ క్రింద ఐదు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతి పాదించిందని, దీనిలో భాగంగా జనాభా ప్రాతిపదికగా తెలంగాణాకు కనీసం రూ 25 వేలకోట్లు రావాల్సి ఉందని స్పష్టం చేసారు. ఈ కేంద్ర బడ్జెట్ లో ఫార్మా, రంగ అభివృద్ధి, సెమి కండక్టర్ తయారీ, వ్యవసాయ రంగంలో పలు అంశాల అభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చారని, ఈదిశగా తగు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ సూచించారు. ఖమ్మం, వరంగల్ కరీంనగర్ జిల్లాను కలుపుతూ టెంపుల్ కారిడార్ అభివృద్ధికి అవకాశం ఉందని, దీనిలో భాగంగా వరంగల్ లో మామునూరు ఎయిర్ పోర్ట్ కూడా వస్తున్నందున ఈ జిల్లాల్లో టూరిజం, పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధి కి గణనీయమైన అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ రాష్ట్రానికి మరో పది వేల కోట్ల రూపాయలు రావాల్సి ఉందని ఈ విషయంలో సంబంధిత శాఖల కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. 16 ఆర్థిక కమీషన్ లోభాగంగా 2011 జనాభా ప్రాతిపదికపై నిధుల మంజూరు ఉంటుందని, దీనితో పాటు డెమోగ్రాఫిక్ ఏరియా, పథకాల అమలు సామర్థ్యం, నిధుల వినియోగం లాంటి ప్రాతిపదికలపై కూడా నిధుల కేటాయింపు ఉంటుందని వివరించారు. ప్రధానంగా అభివృద్ధి ఆధారిత ఇండికేటర్ల ప్రాతిపదిక ప్రకారం నిధుల కేటాయింపుకు ప్రాధాన్య నిచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో వినియోగం కాకుండా ఉన్న మిగులు నిధులను రాష్ట్రానికి దక్కేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సి.వీ. ఆనంద్, వికాస్ రాజ్, సంజయ్ కుమార్, జయేష్ రంజన్, సవ్య సాచి ఘోష్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, నవీన్ మిట్టల్, ఎన్. శ్రీధర్ వివిధ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారి సేవలో పవన్ సతీమణి



వరంగల్, ఫిబ్రవరి 03: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా.. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం నాడు ఆలయానికి విచ్చేసిన అన్నా లెజినోవాకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దేవాలయంలో తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయంలోని మండపంలో అన్నా లెజినోవాకు అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం పలికి.. అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవాలయానికి సంబంధించిన విశేషాలను అర్చకులను అడిగి ఆమె తెలుసుకున్నారు.

# ఒంటరితనమే కారణమా?

### విజయా రెడ్డి ఉదంతంలో జవాబు రాని ఎన్నో ప్రశ్నలు!



హైదరాబాద్ : ఏ కాకి కూడా ఏకాకి కాదు అంటారు. దీనిని బట్టి ఒంటరిగా ఉండడాన్ని చివరికి పక్షులు కూడా తట్టుకోలేవు. అందువల్లే అవి గుంపులుగా వెళ్తాయి. సమూహం లాగా బతుకుతుంటాయి. పక్షులతో పోల్చి చూస్తే ఎంతో తెలివైన మనుషులు మాత్రం ఇప్పుడు ఒంటరితనాన్ని కోరుకుంటున్నారు. కొందరు అందులో ఆనందాన్ని వెతుక్కుంటుంటే.. మరికొందరేమో ఆ ఒత్తిడి తట్టుకోలేక కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. వారు తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ నగరంలో చర్లపల్లి, ఘట్ కేసర్ ప్రాంతాల మధ్య విజయ రెడ్డి అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. తన కుమార్తె చేతన, కుమారుడు విశాల్ తో ఆమె ఆత్మహత్య చేసుకుంది. విజయ రెడ్డి తన కుమార్తె, కుమారుడితో కలిసి అలా చనిపోడాన్ని చాలామంది జీర్ణించుకోలేకపోతున్నారు. గూడ్స్ రైలు కింద పడి అలా చనిపోవడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేస్తుంది.పోలీసులు విజయరెడ్డి ఫోన్, లాప్ టాప్ స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఫోరెన్సిక్ పరీక్షలకు పంపిస్తున్నారు. అయితే ఇప్పటికే కొంతమందిని పోలీసులు విచారించారు. ఈ కేసులో ఇప్పటికే పోలీసులు ఒక ప్రాథమిక అంచనాకొచ్చారు. విజయ రెడ్డి ఒంటరితనం వల్లే ఇంతటి దారుణానికి కారణమని తెలుస్తోంది. ఈ ఘటన కంటే ముందు విజయ రెడ్డి కారులో ప్రయాణించారు. ఆ సమయంలో ఆమె పిల్లలు కూడా ఉన్నారు. జీవితం.. ఎదురయ్యే సవాళ్లు.. ఒంటరితనం వంటి వాటిని పిల్లలకు విజయ రెడ్డి వివరించినట్టు తెలుస్తోంది. అందువల్లే వారు కూడా తల్లితో పాటు వెళ్లిపోయారు. ఈ ఘటన జరిగిన తర్వాత విజయ రెడ్డి, ఆమె పిల్లలకు వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. భర్త సురేందర్ రెడ్డి దుబాయ్ నుంచి వచ్చిన తర్వాత అంత్యక్రియలు జరిపారు. సురేందర్ రెడ్డి కి విజయకు 2007లో పెళ్లి జరిగింది. సురేందర్ కు 4 సంవత్సరాల క్రితం ఉద్యోగం రావడంతో దుబాయ్ వెళ్లిపోయాడు. విజయ రెడ్డి తన పిల్లలతో కలిసి ఉప్పల్ డిపోలో రాఘవేంద్ర నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. విజయ రెడ్డి తో పాటు ఆమె తల్లి కూడా ఉంటున్నారు. విజయరెడ్డి ఐటీ ఇండస్ట్రీలో పనిచేస్తారు. ఆమె విధులు కూడా రాత్రిపూట ఉంటాయి. అందువల్లే పిల్లల్ని హాస్టల్లో ఉంచి చదివిస్తున్నారు. అయితే పిల్లల భవిష్యత్ కోసం విజయ రెడ్డి, సురేందర్ రెడ్డి ఉద్యోగాలు చేస్తున్నారు. సురేందర్ రెడ్డి దుబాయ్ లో ఉన్నారు. నాలుగేళ్లు ఆయన అక్కడే ఉండడంతో విజయ రెడ్డి లో ఒంటరితనం అనే భావన వ్యాపించింది. దీనికి తోడు గడచిన 15 రోజులుగా ఆమె ఒంటరితనంతో తీవ్రంగా ఇబ్బంది పడింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు, తెలిసిన వారితో ఇదే విషయం చెప్పి బాధపడేది.తన ఆత్మహత్య లేఖను వాట్సాప్ స్టేటస్ గా విజయ రెడ్డి పెట్టింది. దీనిని బట్టి ఆమె ఎంత వేదనకు గురిందో అర్థం చేసుకోవచ్చు. హాస్టల్ నుంచి తన పిల్లల్ని తీసుకొచ్చిన విజయ రెడ్డి.. తన కారును చర్లపల్లి రైల్వే స్టేషన్ లో పార్కింగ్ ప్లేస్ లో నిలిపింది. పార్కింగ్ నిర్వాహకులు ఇచ్చే చీటీ మీద.. తనకు బతికే ఉద్దేశం ఏమాత్రం లేదని.. తన చనిపోతే పిల్లలు కూడా ఒంటరి అవుతారని భావించి.. ఈ నిర్ణయం తీసుకుంటున్నానని రాసింది. ఆ చీటీని కారులోనే ఉంచింది. దానిని ఫోటో తీసి వాట్సప్ స్టేటస్ గా పెట్టింది. విజయ రెడ్డి ఐటి ఇండస్ట్రీలో పనిచేస్తూ ఉంటుంది. ఆమె బృందంలో 15 మంది ఉన్నారు. చివరగా ఆమె ఇద్దరు ఐటీ నిపుణులతో చాటింగ్ చేసినట్టు తెలుస్తోంది. వారిద్దరిని కూడా పోలీసులు విచారించారు. అయితే ఇందులో ఒక వ్యక్తి ఐ యాం సారీ మేడం అని మెసేజ్ పెట్టారు. దానిని పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఐటీ ఇండస్ట్రీలో పని చేస్తున్నప్పుడు ఇటువంటి తప్పులు సర్వ సాధారణమని.. అందువల్లే ఆమెకు అటువంటి సందేశాలు నిత్యం పంపుతూ ఉంటామని ఉద్యోగులు చెప్పారు. మరోవైపు విజయ రెడ్డి కుటుంబంలో ఏవైనా ఆస్తి తగాదాలు.. ఇతర ఇబ్బందులు ఉన్నాయా.. అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




# ఢిల్లీకి నారా లోకేశ్



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం పార్లమెంట్ భవనంలో పలువురు కేంద్ర మంత్రులతో కీలక సమావేశాలకు హాజరుకాబోతున్నారు. ఈ భేటీల ప్రధాన ఫోకస్ రాష్ట్ర అభివృద్ధి మరియు కేంద్ర,రాష్ట్ర నిధుల సమీకరణ కోసం ఆయన మంగళవారం రాత్రి ఢిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ ఎంపీలు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై చర్చించేందుకు, నిధులు రాబట్టేందుకు ఆయన ఈ రోజు కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశం కానున్నారు. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలో ఐటీ రంగం విస్తరణ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటు, విద్యారంగ సంస్కరణలు వంటి అంశాలపై చర్చించనున్నారు. వీటితో పాటు ఏపీ విభజన చట్టంలోని హామీల అమలు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరు వంటి విషయాలపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపనున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయించిన రాయితీలు, మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల మంత్రులతో లోకేశ్ చర్చించనున్నారు. అలాగే, రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రూ.92,649 కోట్ల పనుల వివరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై హై-స్పీడ్ రైల్వే కారిడార్ల అంశంపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యే అవకాశం కూడా ఉంది. నారా లోకేశ్ ఈ సమావేశాలలో కేంద్రానికి రాష్ట్ర అభివృద్ధి ప్రాధాన్యతలను వివరించి, నిధుల సమీకరణ, కొత్త ప్రాజెక్టుల మంజూరీలపై చర్చించనున్నారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు, కొత్త హైటెక్ సిటీల ఏర్పాట్లకు కేంద్ర సహకారం పొందేందుకు ప్రయత్నిస్తారు. ఈ సమావేశాలు రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా మారుతాయని, కేంద్రం,రాష్ట్ర సమన్వయం ద్వారా కొత్త అవకాశాలు తెరవనున్నాయని పేర్కొన్నారు. కీలక సమావేశాల అనంతరం బుధవారం రాత్రికి ఆయన తిరిగి ఉండవల్లిలోని నివాసానికి చేరుకోనున్నారు.

## టీడీపీ ఎంపీలకు
# లోక్‌సభ స్పీకర్ తేనీటి విందు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం సాయంత్రం పార్లమెంట్‌లోని తన కార్యాలయంలో టిడిపి ఎంపీలకు తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఎంపీ, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి ప్రసాద్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంటి శ్రీనివాసులు రెడ్డి, నంధ్యాల ఎంపీ బైరెడ్డి శబరి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి ఎంపీలు స్పీకర్ ఓం బిర్లాను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా టిడిపి ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమై వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్లమెంట్ సభా కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగేందుకు ఎంపీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించారు. అలాగే తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన ఎంపీల అనుభవాలను స్పీకర్ ఓం బిర్లా ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. సభలో వారి పాత్ర మరింత బలోపేతం అయ్యేలా తాను అందించగల సహకారంపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా తొలిసారి పార్లమెంట్‌కు వచ్చిన ఎంపీలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని టిడిపి ఎంపీలు సంయుక్తంగా విజ్ఞప్తి చేయగా, అందుకు స్పీకర్ ఓం బిర్లా సానుకూలంగా స్పందించినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య విలువలు మరింత బలపడేలా అందరి సహకారంతో సభా నిర్వహణ సాగాలని స్పీకర్ ఆకాంక్షించినట్లు ఎంపీలు వెల్లడించారు.

## పది, ఇంటర్‌లో 100 శాతం
# ఉత్తీర్ణతే లక్ష్యం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ రాబోయే పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం సచివాలయం నుంచి రాష్ట్ర డైరెక్టర్ లావణ్య వేణి తో కలిసి రాష్ట్రంలోని డిప్యూటీ డైరెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు కేవలం 40 రోజులే సమయం ఉన్నందున, ప్రతి నిమిషాన్ని విద్యార్థుల ప్రగతికి వినియోగించాలని ఆదేశించారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే తక్షణ కర్తవ్యమని పేర్కొన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, 'డి' గ్రేడ్ విద్యార్థులు 'సి'కి, గ్రేడ్ విద్యార్థులు 'బి'కి, అలాగే 'బి' గ్రేడ్ విద్యార్థులు 'ఏ' గ్రేడ్‌కు చేరుకునేలా ఉపాధ్యాయులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అందించిన 'షైనింగ్ స్టార్', 'రైజింగ్ స్టార్' స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులతో క్షుణ్ణంగా చదివించాలని, ఇవి మంచి మార్కులు సాధించేందుకు కీలకంగా ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులందరూ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించాలని ఆదేశించారు. పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షలపై ఇప్పటి నుంచే అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం అత్యంత కీలకమని పేర్కొన్న మంత్రి, వసతి గృహాల్లో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పారిశుధ్యంపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. హాస్టల్‌లో చదువుతున్న ప్రతి విద్యార్థిని కుటుంబ సభ్యుడిగా భావించి సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు తమ పరిధిలోని ఏఎస్ డబ్ల్యూవోలు, హెచ్ డబ్ల్యూవోలకు స్పష్టమైన దిశానిర్దేశం చేసి లక్ష్య సాధనకు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా అధికారులు, హాస్టల్ వార్డెన్లు పూర్తి అంకితభావంతో పని చేయాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు.

# మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

- ముస్సిపల్ ఎన్నికలు, రాజకీయ పరిణామాలపై చర్చ
- పార్లమెంట్ల వారీగా ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్న మంత్రులు, సీనియర్ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలపై సీఎం రేవంత్ కొంతమంది మంత్రులతో సమావేశమయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియతో పాటు బీ-ఫాం అందజేత కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. ఇప్పటికే అభ్యర్థుల తరఫున జోరుగా కొనసాగుతున్న ప్రచారం మరింత విస్తృతం కానుంది. 116 మున్సిపాలిటీలకు, 7 కార్పొరేషన్‌లకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. వారం రోజులపాటు ప్రచారం నిర్వహించుకునేందుకు అవకాశం ఉండడంతో వ్యూహాలకు అధికార పార్టీ పదును పెడుతోంది. అందులో భాగంగా మంగళవారం నాడు పార్లమెంట్ల వారీగా ఇంఛార్జిలుగా వ్యవహరిస్తున్న మంత్రులు, సీనియర్ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయా పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో తాజా రాజకీయ పరిణామాలతో పాటు పార్టీ బలాబలాలు, ప్రచార వ్యూహాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంఛార్జి మంత్రులు, సీనియర్ నాయకులు చర్చిస్తున్నారు. పార్లమెంటు నియోజక వర్గాల వారీగా తాజా పరిస్థితులపై చర్చ ముగిసిన తరువాత ఆయా మున్సిపాలిటీలల్లో పార్టీ పరంగా అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీల వారీగా డీసీసీ అధ్యక్షుల నుంచి పీసీసీ నివేదికలు తెప్పించుకుంది. ఆ నివేదికల ఆధారంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు పీసీసీ వర్గాలు వెల్లడించాయి.

**నేడు మిర్యాలగూడలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన**

నేడు బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజక వర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. సుమారు రూ. 200 కోట్లతో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన చేయనున్నారు. మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేయనున్న ముఖ్యమంత్రి అనంతరం బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లా ఎంఎల్ఏలు, పలువురు మంత్రులు పాల్గొననున్నారు.



# వ్యాధుల నియంత్రణలో ఎంఎస్‌యూ సిబ్బందే కీలకపాత్ర

- జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో సంయుక్త ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం
- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ.కర్ణన్ సూచనలు

హైదరాబాద్ : నగర ప్రాంతాల్లో ప్రజారోగ్య భద్రతను మరింత పటిష్టం చేయడానికి జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ (ఎంఎస్‌యూ) సిబ్బందికి మూడు రోజుల సంయుక్త ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం మంగళవారం జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, థానే నగరాలకు చెందిన ఎంఎస్‌యూ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 5వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి హాజరైన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ.కర్ణన్ మాట్లాడుతూ, నగరాల్లో వ్యాధుల నివారణ, నియంత్రణలో ఎంఎస్‌యూ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వ్యాధుల వ్యాప్తిపై సత్వర సమాచారం సేకరణ, ధృవీకరణతో పాటు తక్షణ చర్యలు చేపట్టడం వారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నీటి ద్వారా వ్యాపించే ఆక్యుట్ డయేరియా, కలరా, వైరల్ హెపటైటిస్ వంటి వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్, జూనోటిక్ వ్యాధుల నియంత్రణలో 'వన్ హెల్త్' విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు.

**వ్యాధుల పర్యవేక్షణకు కేంద్రంగా హైదరాబాద్**

మురికివాడలు, అధిక జనసాంద్రత ప్రాంతాలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాల్లో వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, అక్కడ ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ సిబ్బందికి సూచించారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-ఏబీహెచ్‌ఐఎం) కింద ఏర్పాటు చేసిన ఎంఎస్‌యూ హైదరాబాద్ నగర వ్యాధుల పర్యవేక్షణకు కేంద్రంగా పనిచేస్తోందని తెలిపారు. 17 పోస్టులకుగాను ఇప్పటికే 14 మందిని నియమించగా, మిగిలిన ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. కొత్తగా నియమితులైన సిబ్బందికి శాఖాపరమైన శిక్షణ కొనసాగుతోందన్నారు. నారాయణగూడలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం)లో ప్రయోగశాల సేవలు అందుబాటులో ఉన్నాయని, బయో సేఫ్టీ లెవల్-2 పరికరాల కొనుగోలు ద్వారా మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. హరిహర కళాభవన్‌లో ఏర్పాటు చేస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వ్యాధుల పర్యవేక్షణ, స్పందన చర్యలు వేగవంతం అవుతాయని వివరించారు. హైదరాబాద్‌లో డెంగ్యూ కేసుల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన వెక్టర్ బోర్న్ డిసీజ్ యాప్ ద్వారా రియల్ టైమ్‌లో కేసుల గుర్తింపు, జీఐఎస్ మ్యాపింగ్, ఫీల్డ్ స్థాయిలో చర్యలు సమర్థంగా అమలవుతున్నాయని తెలిపారు.

**మూడు రోజుల శిక్షణ...**

మూడు రోజుల శిక్షణలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ (ఐహెచ్‌ఐపీ)పై ప్రత్యక్ష శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎపిడెమియాలజీ పరిశోధనలు, వ్యాధి ప్రబలత కేస్ స్టడీస్, డేటా భద్రత, రిస్క్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ అవగాహన, ప్రజారోగ్య చట్టపరమైన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ ఒకే శాఖ బాధ్యత కాకుండా ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్య, పశుసంవర్ధక, పర్యావరణ శాఖల సమిష్టి కృషితో సాధ్యమవుతుందని కమిషనర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పరస్పర సమన్వయం పెంపొందించుకోవాలని సూచించారు. తెలంగాణా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు , ప్రధాన శాఖల ఉన్నత అధికారులు, సీనియర్ అధికారులు పాల్గొని, పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణలో బలమైన పర్యవేక్షణ , తక్షణ వైద్య సేవలు అందించడంలో నిర్వహించవలసిన వ్యవస్థల ప్రాముఖ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు హేమంత కేశవ్ పాటిల్, రఘు ప్రసాద్, జోనల్ కమిషనర్ ప్రియాంక అల, జాయింట్ డైరెక్టర్ డా. శుభాంగి కుల్సంగే, డా. ప్రదీప్ అవాటే (ఎంఎస్‌యూ), రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్) డా. పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ వకీల్, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# చట్టం ప్రకారం ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి**



హైదరాబాద్ : ఫిబ్రవరి 3: మున్సిపల్ ఎన్నికలను చట్టం ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ శ్రీ బి.శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంగళవారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ ఎన్నికలు జరగనున్న ప్రాంతాల పోలీస్ కమీషనర్లు , జిల్లాల ఎస్పీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు (ఎస్హెచ్ఓ) లతో మాట్లాడారు.

రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొత్తగూడెం, కరీంనగర్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నిజామాబాద్, నల్గొండ, రామగుండం కార్పొరేషన్ల పరిధిలోని 414 వార్డులతో పాటు, 116 మున్సిపాలిటీల్లోని 2582 వార్డుల్లో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈనెల 11వ తేదీన పోలింగ్, 13 తేదీన కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర పోలీస్ శాఖకు, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని డిజిపి సూచించారు. ఏ రకమైన ఫిర్యాదులు గాని ,అవాంఛనీయ సంఘటనలు గాని జరగకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి స్పష్టం చేశారు. నిబంధనల మేరకు కఠినంగా వ్యవహరించాలని డిజిపి పోలీస్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ పోలీస్ లీగల్ అడ్వైజర్ శ్రీ రాములు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన చట్టాల గురించి సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....చట్టం ప్రకారం ఓటర్లను ప్రభావితం చేయడం, ఒకరికే ఓటు వేయాలని ఒత్తిడి తీసుకురావడం లేదా నామినేషన్ వేయకుండా అడ్డుకోవడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని, బాధితులపై సామాజికంగా లేదా ఆర్థికంగా బహిష్కరణలు విధిస్తే చట్టరీత్యా కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేలా మద్యం పంపిణీ చేసినా, ఎక్సైజ్ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కనీసం ఆరు నెలల నుంచి రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందనీ ,ఆయుధాల చట్టం ప్రకారం లైసెన్స్‌డ్ ఆయుధాలను కలిగి ఉన్న వారు నిబంధనల మేరకు పోలీస్ స్టేషన్లలో జమ చేయాలని, లేనిపక్షంలో ఒక ఏడాది నుంచి మూడేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించాలని నిబంధనలు ఉన్నాయన్నారు. మరోవైపు ఎన్నికల ప్రచార పర్వంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుసరించాల్సిన నిబంధనల విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. బహిరంగ ప్రదేశాల డిస్ఫిగర్మెంట్ చట్టం-1997ను అనుసరించి ఎవరైనా అనుమతి లేకుండా గోడలపై పోస్టర్లు అంటించినా, అశ్లీల ప్రకటనలు ప్రదర్శించినా వాటిని తొలగించడమే కాకుండా సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చుని, ధ్వని కాలుష్యాన్ని నియంత్రించేందుకు టౌన్ న్యూసెన్స్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సి ఉందన్నారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు వాడటం చట్టరీత్యా నేరం. ప్రచార వాహనాల విషయంలోనూ మోటార్ వాహనాల చట్టం-1988 కింద అనేక ఆంక్షలు అమల్లో ఉన్నాయనీ, ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని, ఆ అనుమతి పత్రం యొక్క ఒరిజినల్ కాపీని వాహనం ముందు భాగంలో ప్రదర్శించాలన్నారు. మతపరమైన సంస్థలు, ప్రార్థనా మందిరాలను రాజకీయ ప్రయోజనాల కోసం, పార్టీ ప్రచారాల కోసం వాడుకోవడం మతపరమైన సంస్థల దుర్వినియోగ నిరోధక చట్టం-1988 ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందనీ, ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ కులమతాల మధ్య చిచ్చు పెట్టేలా ప్రవర్తించే వారికి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు.బహిరంగ సభలు, ఊరేగింపుల నిర్వహణలో జిల్లా పోలీస్ చట్టం ప్రకారం ముందస్తు లైసెన్సులు పొందాలని, పోలీసుల సూచనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.వీటితో పాటు తెలంగాణ మున్సిపాలిటీల చట్టం-2019 ప్రకారం ఎన్నికల విధులకు ఆటంకం కలిగించినా, రిగ్గింగ్ వంటి అక్రమాలకు పాల్పడినా శిక్షార్హులన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల పోలీస్ కమీషనర్లు, ఎస్పీలు , స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, శాంతి భద్రతల ఎజిజి శ్రీ రమణ కుమార్, తదితరులు వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# అధికార పార్టీకి ఇజ్జత్ కా సవాల్‌గా మారిన పాలమూరు కార్పొరేషన్

- 2014-2023 వరకూ బీఆర్‌ఎస్‌దే మేయర్ పీఠం
- ఫిబ్రవరి 2024లో మున్సిపల్ పాలనలో వచ్చిన మార్పు
- 2025లో కార్పొరేషన్‌గా ఏర్పడిన మహబూబ్‌నగర్




మహబూబ్‌నగర్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని ఏకైక కార్పొరేషన్ మహబూబ్ నగర్. 1952లో మూడోశ్రేణి మున్సిపాలిటీగా అవతరించి అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ, 2025లో కార్పొరేషన్‌గా మారింది. అలాంటి మహబూబ్‌నగర పాలికకు తొలిసారి ఎన్నికలు జరగుతున్నాయి. తొలి మేయర్ పీఠాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని అధికార, విపక్షాలు ఉవ్విళ్లూరుతున్నాయి. రెండేళ్ల ప్రజారంజక పాలనపై హస్తంపార్టీ ధీమాగా ఉండగా పదేళ్ల పాలనలో పరుగులు పెట్టిన ప్రగతి కలిసొస్తుందని బీఆర్‌ఎస్ భావిస్తోంది. ఇక బీసీ మహిళకు రిజర్వ్ అయిన మేయర్ పదవిసైతం రసవత్తరంగా మారనుంది.

తిరుగులేని శక్తిగా బీఆర్‌ఎస్ : నిజాం కాలం నుంచి ఉమ్మడి జిల్లాకు కేంద్రంగా ఉన్న పాలమూరు 1952లో మొదటిసారి మూడో గ్రేడ్ మున్సిపాలిటీగా ఏర్పడింది. మొదటి ఛైర్మన్‌గా శంకర్ రావు, రెండో ఛైర్మన్‌గా శ్రీనివాసరావు పనిచేశారు. 1959లో రెండో గ్రేడ్, 1983 ఒకటో గ్రేడ్, 2004లో స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందింది. 2025లో మహబూబ్ నగర్ కార్పొరేషన్‌గా అవతరించింది. 1952 – 1980లలో కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థుల హవా కొనసాగింది. 1983లో తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత పట్టణ రాజకీయాల్లో ఆ పార్టీ బలపడింది. 1983, 1990లలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు చైర్మన్లుగా పనిచేశారు. 2014–2023 వరకూ బీఆర్‌ఎస్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో మారిన రాజకీయ సమీకరణాల దృష్ట్యా, ఫిబ్రవరి 2024లో మున్సిపల్ పాలనలో మార్పు వచ్చింది. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఆనంద్ గౌడ్ మున్సిపల్ ఛైర్మన్ అయ్యారు. 2025లో కార్పొరేషన్‌గా ఏర్పడింది.

కాంగ్రెస్ ధీమా : కార్పొరేషన్ కావడంతో అధికార, విపక్ష పార్టీల కన్ను మేయర్ పీఠంపై పడింది. ముఖ్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు పాలమూరు ఇజ్జత్ కా సవాల్. అక్కడి ఎమ్మెల్యే కాంగ్రెస్. స్వయంగా ముఖ్యమంత్రి సొంత జిల్లా కూడా. రెండేళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని వివరించి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని హస్తం పార్టీ భావిస్తోంది. ఇటీవలే రూ.603 కోట్లతో భారీ భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టు, రూ.220 కోట్లతో శాశ్వత తాగునీటి వ్యవస్థకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఇవికాకుండా 'విద్యాహబ్'గా మహబూబ్ నగర్, వీధివీధికి సీసీ రోడ్లు, మౌలిక వసతులు, ఆరు గ్యారంటీల అమలు, వృత్తి నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన అంశాలను జనానికి వివరించి నగర పాలికలో పాగా వేయాలని అధికార పార్టీ పావులు కదుపుతోంది. బరిలో నిలిచేందుకూ కాంగ్రెస్ నుంచి అధిక సంఖ్యలో పోటీపడ్డారు. ఈ నేపథ్యంలో బీ ఫాం దక్కక నిరాశకు గురైన అసంతృప్తులు ఆయా డివిజన్లలో కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారే అవకాశం కనిపిస్తోంది. మేయర్ అభ్యర్థిత్వానికీ హస్తం పార్టీలో తీవ్ర పోటీ ఉంది. మేయర్ పదవి బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో జనరల్, బీసీ జనరల్కు కేటాయించిన డివిజన్లలోనూ బీసీ మహిళల్ని రంగంలోకి దింపి మేయర్ పీఠం కోసం పోటీ పడుతున్నారు. 60 డివిజన్లకుగాను 50కి పైగా సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ ధీమాగా ఉన్నా అసంతృప్తుల్ని బుజ్జగించి పార్టీని గెలుపు దిశగా తీసుకువెళ్తారా లేదా వేచి చుడాల్సిందే.

గులాబీ జెండా ఎగిరేలా వ్యూహం : పంచాయతీ ఎన్నికల్లో సానుకూల పవనాలతో బీఆర్‌ఎస్ సైతం మహబూబ్ నగర్ కార్పొరేషన్పై ప్రత్యేక దృష్టి సారించింది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్.. ఈ ఎన్నికల్ని ప్రతిష్మాత్మకంగా తీసుకున్నారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి, రెండేళ్లలో కాంగ్రెస్ వైఫల్యాలను గులాబీదళం ప్రచారాస్త్రాలుగా సంధించనుంది. 60 డివిజన్లలో 30కి పైగా సీట్లు గెలుచుకున్నా మేయర్ పీఠాన్ని దక్కించుకోవచ్చు. మ్యాజిక్ ఫిగర్‌కు కాస్త అటూ, ఇటూగా సీట్లు వచ్చినా కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలు, స్వతంత్రులతో కలిసి గులాబీ జెండా ఎగురవేయచ్చన్న వ్యూహంతో బీఆర్‌ఎస్ ప్రణాళికలు వేస్తోంది. ఈ పార్టీ నుంచి ఆశావహుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. బీఫాం దక్కని అసంతృప్తులు పార్టీకి ఇబ్బందిగా మారే అవకాశముంది. ఇక భాజపా అత్యధిక డివిజన్లలో అభ్యర్థుల్ని నిలబెట్టింది. నగరానికి కేంద్ర పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని, కాంగ్రెస్–బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేలా ప్రచార వ్యూహాలు సిద్దం చేసుకుంటోంది. ఆ పార్టీకి పట్టున్న 10కి పైగా డివిజన్లలో బీజేపీకు విజయం దక్కే అవకాశాలు లేకపోలేదు. ఇక్కడ మైనారిటీల ఓట్లు కీలకంగా మారనున్నాయి. ముస్లిం ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్న డివిజన్లలో మజ్లిస్ సైతం అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది.

నగర పాలిక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములను అనేక అంశాలు ప్రభావితం చేయనున్నాయి. తాగునీరు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు, విలీన గ్రామాల్లో అభివృద్ధి, ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ నగరంలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ఎవరు తమ సమస్యలు తీర్చగలరని జనం నమ్ముతారో వారిని విజయం వరించే అవకాశముంది. ఇవేకాకుండా సామాజిక సమీకరణాలు, హామీల అమల్లో వైఫల్యాలు, అభ్యర్థుల పట్ల జనంలో వ్యతిరేకత, అంగ–అర్ధ బలం, శ్రేణుల పార్టీ ఫిరాయింపులు, స్థానిక పరిణామాలు గెలుపోటములను ప్రభావితం చేయనున్నాయి. కొత్తగా ఏర్పాటైన మహబూబ్ నగర్ కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. 1,97,841 మంది ఓటర్లుండగా వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 277 పోలింగ్ కేంద్రాలను సిద్దం చేశారు. 2020 మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్కు పట్టం కట్టిన పుర ఓటర్లు శాసనసభ ఎన్నికలకు వచ్చేసరికి కాంగ్రెస్‌కు అత్యధిక ఓట్లేశారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకు అధిక్యాన్నిచ్చారు. దీంతో ఇప్పుడు కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటరు తీర్పు ఎటువైపో వేచి చూడాలి.

# దేశ అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు

తెలంగాణ బ్యూరో: భువనేశ్వర్‌లోని ఇనిస్టిట్యూట్ఆఫ్మినరల్స్అండ్మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటీ) సంస్థ భారత దేశ అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు జరుపుతూ దేశానికి అవసరమైన మినరల్స్, మెటీరియల్స్‌ను అందిస్తుందని చీఫ్ప్రిన్సిపల్సైటింస్టు డాక్టర్ఈశ్వరయ్య తెలిపారు. ఐఎంఎంటీ సంస్థ ప్రతిష్ఠాత్మక అనేక అవార్డులను అందుకుందని వివరించారు. తెలంగాణ ప్రెస్ఇన్ఫర్మేషన్బ్యూరో ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఐదు రోజుల టూర్‌కు ఒడిషా రాష్ట్రంలోని భువనేశ్వర్‌కు చేరుకుంది. ఈ టూర్‌లో భాగంగా మంగళవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ సంస్థను సందర్శించింది. ఈ సందర్భంగా ఐఎంఎంటీకి చెందిన సీనియర్ సైంటిస్టుల బృందం ఒడిషా సాంప్రదాయానికి అనుగుణంగా ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా సీనియర్సైంటిస్టు.. ఐఎంఎంటీ ఆధ్వర్యంలో చేసిన, చేస్తున్న పరిశోధనలు, పెటెంట్‌లు, కొత్త ఉత్పత్తులకు అందిస్తున్న ప్రోత్సహకాలను ఆయన వివరించారు.1964లో స్థాపించిన ఈ సంస్థ గత సంవత్సరమే ఈ సంస్థ 50 సంవత్సరాల వేడుకను నిర్వహించిందని ఆయన తెలిపారు. ఇక్కడ దేశానికి అవసరమైన ఖనిజాలు, మెటీరియల్స్, జాతీయ అవసరాలు, ఏ రాష్ట్రాల్లో ఎలాంటి ఖనిజాలు, వాటి ద్వారా అనుబంధ ఉత్పత్తులను తయారు చేయవచ్చో తమ సంస్థ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. దేశంలోని అనేక రాష్ట్రాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్ట్రేలియా దేశాలకు తమ సేవలను, పరిశోధలను అందిస్తున్నామని ఆయన వివరించారు. 2023--24 ఆర్థిక సంవత్సరంలో గత ఐదు సంవత్సరాల్లో అత్యధికంగా 25 పెటెంట్‌లను సాధించామని, టెక్నాలజీ టాన్స్ఫర్‌లను 2024--25లో 10 చేశామని వివరించారు. సంస్థల ఇతర దేశాలు, సంస్థలు, రాష్ట్రాలతో ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున ఒప్పందాలు చేసుకొని వారికి అవసరమైన పరిశోధనలు అందిస్తున్నామని వివరించారు. రక్షణ రంగంలో కీలకమైన టంగ్స్టన్వాటిని కూడా కనుగోన్నామని తెలిపారు. ప్రపంచంలోనే 84 శాతం టంగ్స్టనైనా దేశంలోనే లభిస్తుందని, ఆ దేశం నుంచి ఏమైనా ఇబ్బందులు వస్తే మన దేశం స్వయంప్రతిపత్తితో తయారు చేసుకోవడానికి వీలుగా భారతదేశం సిద్దంగా ఉందని, అందుకు అనుగుణంగా తాము పరిశోధనలు చేసి విజయవంతమయ్యామని వివరించారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌పై, హైడ్రో, బయో ఎలక్ట్రిక్‌కు సంబంధించిన వాటిపై, హైడ్రోజన్ జనరేషన్గురించి వివరించారు.

**సింగరేణితో ఒప్పందం.. :** బొగ్గు గనుల తవ్వకాల్లో దేశంలోనే పేరుగాంచిన సింగరేణి సంస్థ ఐఎంఎంటీతో ఒప్పందం కదుర్చుకుంది. గత డిసెంబర్1వ తేదీన రేర్ఎర్త్ ఎలిమెంట్స్, బొగ్గు గనుల తవ్వకాల తరువాత ఉండే వ్యర్థాల్లో ఎలాంటి ఖనిజాలు, ఎలిమెంట్స్, మెటీరియల్స్ ఉన్నాయనే వాటిని కనుగోని వాటిని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో సింగరేణి సంస్థ తమతో ఒప్పందానికి ముందుకు వచ్చిందని వారు వివరించారు. దీనిపై ఇటీవల పరిశోధనలు ప్రారంభించామని, ఈ పరిశోధనల ఫలితాలు రావడానికి మరికొంతపడుతుందని శాస్త్రవేత్తలు వివరించారు.

**అరిటి గెలలతో ఎరువు.. :** అరటి గెలలకు సంబంధించి వృధా వెళ్లే వాటితో రైతులకు అవసరమైన పోటాషియంను, ఎరువును తయారు చేస్తున్నామని సీనియర్శాస్త్రవేత్త తెలిపారు. అరిటి గెలలు తీసిన తరువాత ఉండే బెరడును ఎండబెట్టి దాని కొబ్బరి పీచు తరహాలో తయారు చేసి దానిని ఒక ఇనుప డ్రమ్ములో వేసి కాల్చి డ్రమ్మును తిప్పుకుంటూ ఉండటం ద్వారా పోడి తయారు అవుతుందని ఆయన వివరించారు. 20 కిలోల అరటి బెరడుతో రెండు కిలోల కొబ్బరి పీచు తరహాలో తయారవుతుందని, దానిని కాల్చడం ద్వారా ఒక కిలో పౌడర్తరహాలో తయారవుతుందని తెలిపారు. దీనిని 500 గ్రాములకు రూ.60లకు కొన్ని సంస్థలు విక్రయిస్తున్నాయని తెలిపారు. ఇది పోటాయం కలిగి ఉన్నందున దీనిని పోలాలు, వ్యవసాయ యోగ్యమైన భూముల్లో వేయడం ద్వారా సహజమైన ఎరువులు వేసినట్లుగా అవుతుంది.



గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-49, ఎస్ఎల్‌పి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.50/EE/CIR-49/SLPZ/GHMC/2025-26, తేదీ: 03-02-2026
పని పేరు: పని వర్గీకరణ:ఇతర పనులు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 4.95. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేది మరియు సమయం: 04-02-2026 మ॥ 3.00 గం॥ల నుండి 11-02-2026 మ॥ 3.00 గం॥ల వరకు.అధికారి పేరు మరియు చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 49, ఎస్ఎల్‌పి జోన్, GHMC, సెల్: 9000115410.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-49, GHMC
DIPR.RO.No.14913-PP/CL/Advt/1/2025-26 , Dt: 03-02-2026




suryaeditpage@gmail.com

## భారత్-అమెరికా మధ్య సరికొత్త అధ్యాయం!

అమెరికా – భారత్ మధ్య తాజాగా కుదిరిన చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఇరు దేశాల దౌత్య మరియు ఆర్థిక సంబంధాల్లో ఒక నూతన అధ్యాయాన్ని ఆరంభించింది. సుమారు ఏడాది కాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరదించుతూ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత ఈ కీలక ప్రకటన వెలువడింది. ఈ ఒప్పందంలో భాగంగా, భారతీయ ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న పరస్పర సుంకాలను 25 శాతం నుండి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. గతంలో భారత్ నుంచి వచ్చే వస్తువులపై 50 శాతం వరకు ఉన్న శిక్షాత్మక సుంకాలు కూడా ఈ ఒప్పందంతో తొలగిపోనున్నాయి, ఇది భారత ఎగుమతిదారులకు అంతర్జాతీయ మార్కెట్లో గొప్ప ఊరటనిచ్చే అంశం. ఈ ఒప్పందం కేవలం సుంకాల తగ్గింపుకే పరిమితం కాకుండా, భారత్ వైపు నుండి కూడా కొన్ని కీలక హామీలను పొందుపరిచింది. అమెరికా ఉత్పత్తులపై భారత్ విధిస్తు న్న సుంకాలు మరియు వాణిజ్య అడ్డంకులను సున్నా స్థాయికి తీసుకువచ్చేందుకు భారత్ అంగీకరించింది. అలాగే, బై అమెరికన్ విధానానికి మద్దతుగా భారత్ సుమారు 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికన్ ఇంధనం, సాంకేతికత, వ్యవసాయ ఉత్పత్తులు మరియు బొగ్గును కొనుగోలు చేసేందుకు నిబద్ధతను వ్యక్తం చేసింది. ముఖ్యంగా, రష్యా నుండి చమురు కొనుగోలును నిలిపివేసి, అమెరికా మరియు వెనిజులా వంటి దేశాల నుండి దిగుమతులు పెంచుకోవాలనే నిర్ణయం భౌగోళిక రాజకీయాల్లో పెద్ద మార్పులకు దారితీయనుంది. ప్రధాని మోదీ ఈ ఒప్పందాన్ని కొనియాడుతూ, 140 కోట్ల భారత ప్రజల తరపున ట్రంప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు కలిసి పనిచేయడం వల్ల ప్రపంచ శాంతి, స్థిరత్వం మరియు శ్రేయస్సు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ఒప్పందాన్ని ఇరు దేశాలకు మేలు చేసే 'విన్–విన్'డీల్‌గా అభివర్ణించారు. ఈ ఒప్పందం వల్ల భారత ఐటీ, ఫార్మా మరియు ఇతర తయారీ రంగాలు అమెరికాలో మరింత విస్తరించే అవకాశం ఉంది. గత 12 నెలలుగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలను తొలగిస్తూ కుదిరిన ఈ ఒప్పందం, రాబోయే రోజుల్లో ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భారత్–అమెరికా భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయనుంది. ఈ ఒప్పందం కేవలం ఆర్థిక లాభాలకే పరిమితం కాకుండా, రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే దిశగా ఒక వ్యూహాత్మక అడుగుగా అమెరికా భావిస్తోంది. రష్యా నుండి చమురు కొనుగోలును భారత్ నిలిపివేయడం వల్ల రష్యా ఆర్థిక మూలాలు దెబ్బతింటాయని, ఇది యుద్ధం ముగియడానికి దోహదపడుతుందని అధ్యక్షుడు ట్రంప్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు, అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ ఒప్పందాన్ని భారత్–అమెరికా సంబంధాల్లో ఉన్న అపరిమితమైన సంభావ్యతకు నిదర్శనంగా పేర్కొన్నారు. గత ఫిబ్రవరిలో ప్రారంభమైన చర్చలు సుమారు ఆరు రౌండ్ల అధికారిక సంప్రదింపుల తర్వాత ఈ స్థాయికి చేరుకోవడం, ఇరు దేశాల మధ్య ఉన్న పట్టుదలకు నిదర్శనం. భారతదేశానికి సంబంధించి, ఈ ఒప్పందం పాకిస్తాన్ వంటి పొరుగు దేశాల కంటే మెరుగైన స్థానాన్ని కల్పించింది. ప్రస్తుతం భారత్ ఎదుర్కోబోయే 18 శాతం సుంకం, పాకిస్తాన్ ఎదుర్కొంటున్న 19 శాతం కంటే తక్కువగా ఉండటం గమనార్హం. దీనివల్ల అమెరికా మార్కెట్లో భారతీయ వస్తువులకు అధిక ప్రాధాన్యత లభిస్తుంది. అదనంగా, అమెరికా నుండి దిగుమతి చేసుకునే 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం మరియు సాంకేతికత వల్ల భారత పారిశ్రామిక రంగం ఆధునీకరణ చెందడమే కాకుండా, ఇంధన ధరల స్థిరీకరణకు కూడా అవకాశం ఉంటుంది. ఇది దీర్ఘకాలంలో భారత మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద పీట వేయనుంది. దౌత్యపరంగా చూస్తే, ప్రధాని మోదీ మరియు అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఉన్న స్నేహం అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రతిష్టను మరింత పెంచింది. ట్రంప్ భారత్‌ను ఒక 'శక్తివంతమైన మరియు గౌరవనీయమైన దేశం' అని పిలవడం, భారత్ యొక్క పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ప్రాధాన్యతను సూచిస్తోంది. అమెరికా విదేశాంగ శాఖ అండర్ సెక్రటరీ జాకబ్ హెల్బర్గ్ అన్నట్లుగా, ఈ ఒప్పందం కుదరడం వల్ల ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తొలగిపోయి, భవిష్యత్తులో క్లిష్టమైన ఖనిజాలు, రక్షణ రంగాల్లో మరింత లోతైన సహకారానికి మార్గం సుగమం అయింది. ఈ అద్భుతమైన సానుకూల వాతావరణం ఇరు దేశాల ప్రజలకు మరియు పరిశ్రమలకు ఒక ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ద్వైపాక్షిక సంబంధాల్లో మరొక ముఖ్యమైన పరిణామం ఏమిటంటే, అమెరికా రాయబారి సెర్గియో గోర్ ఈ ఒప్పందాన్ని భారత్–అమెరికా బంధంలోని అపరిమితమైన సంభావ్యతకు నిదర్శనంగా అభివర్ణించడం. గత ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ప్రారంభమైన ఈ వాణిజ్య చర్చలు, సుమారు ఆరు రౌండ్ల అధికారిక సంప్రదింపుల తర్వాత ఈ విజయవంతమైన ముగింపుకు చేరుకున్నాయి. ఇటీవలే డిసెంబర్ 2025లో అమెరికా ప్రతినిధి బృందం భారత్‌లో పర్యటించి, ఈ ఒప్పందానికి తుది రూపునిచ్చింది. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి జాకబ్ హెల్బర్గ్ అభిప్రాయం ప్రకారం, ఈ ఒప్పందం కుదరడం వల్ల ఇరు దేశాల మధ్య ఉన్న రాజకీయ ఉద్రిక్తతలు తగ్గి, పారిశ్రామిక సహకారానికి అవసరమైన సానుకూల వాతావరణం ఏర్పడింది. భారతదేశానికి సంబంధించి ఈ ఒప్పందం వ్యూహాత్మకంగా కూడా ఎంతో కీలకం. గత కొన్ని నెలలుగా అమెరికా అధికారులు రష్యాతో భారత్ కొనసాగిస్తున్న రక్షణ మరియు ఇంధన బంధాలపై విమర్శలు చేస్తున్నప్పటికీ, తాజా చర్చలతో ఆ సందిగ్ధత తొలగిపోయింది. అమెరికా నుండి సుమారు 500 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనం, సాంకేతికత మరియు వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తామన్న హామీతో భారత్ తన ఇంధన భద్రతను మరింత పటిష్టం చేసుకుంది. అదే సమయంలో, అమెరికా విధించిన భారీ సుంకాల వల్ల గత ఏడాది కాలంగా స్తంభించిపోయిన ద్వైపాక్షిక వాణిజ్యం ఇప్పుడు మళ్లీ కొత్త వేగాన్ని అందుకోనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో, అధ్యక్షుడు ట్రంప్ భారత్ పట్ల చూపుతున్న సానుకూలత దౌత్యపరంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ప్రధాని మోదీని అత్యంత శక్తివంతమైన మరియు గౌరవనీయమైన నాయకుడు అని కొనియాడటమే కాకుండా, తన సోషల్ మీడియాలో ఇండియా గేట్ ఫోటోను షేర్ చేస్తూ భారత్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. భారత్ మరియు యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం తర్వాత, అమెరికాతో కుదిరిన ఈ డీల్ భారత ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ వేదికపై ఒక బలమైన శక్తిగా నిలబెట్టనుంది. ఇది కేవలం పన్నుల తగ్గింపు మాత్రమే కాకుండా, రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఏర్పడిన ఒక దీర్ఘకాలిక వ్యూహాత్మక విజయంగా విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్ –అమెరికా మధ్య కుదిరిన ఈ వాణిజ్య ఒప్పందం కేవలం రెండు దేశాల ఆర్థిక ప్రయోజనాలకే పరిమితం కాకుండా, ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో ఒక నూతన శకాన్ని ఆవిష్కరించింది. గత ఏడాది కాలంగా సుంకాల పెంపు మరియు రష్యా నుండి చమురు కొనుగోళ్ల విషయంలో నెలకొన్న ఉద్రిక్తతలకు ఈ ఒప్పందం స్వస్తి పలికింది. అధ్యక్షుడు ట్రంప్ మరియు ప్రధాని మోదీల మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం, పరస్పర గౌరవం ఈ క్లిష్టమైన చర్చలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి. సుంకాలను 18 శాతానికి తగ్గించడం మరియు రష్యా చమురుకు బదులుగా అమెరికా ఇంధనాన్ని కొనుగోలు చేయాలనే నిర్ణయం భారత్ యొక్క అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో ఒక పెద్ద మార్పును సూచిస్తోంది.

# ప్రపంచ వృద్ధిలో భారత్ జోరు

- ప్రపంచ ఆర్థిక రంగంలో మారుతున్న సమీకరణాలు
- తాజాగా గణాంకాలు విడుదల చేసిన అంతర్జాతీయ ద్రవ్య నిధి
- అధికార సమతుల్యత మారుతోంది అని ఎలోన్ మస్క్ వ్యాఖ్యలు
- అగ్రస్థానంలో చైనా- రెండోస్థానమందుకున్న భారత్ -మూడో స్థానానికి అమెరికా పరిమితం
- మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేట్ రంగం బలోపేతంతో ఎదిగిన భారతావని



తేజస్విని
హైదరాబాద్

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) తాజాగా విడుదల చేసిన గణాంకాలు ప్రపంచ ఆర్థిక రంగంలో మారుతున్న సమీకరణాలను స్పష్టంగా చూపిస్తున్నాయి. ముఖ్యంగా 2026 సంవత్సరానికి సంబంధించి ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారతదేశం అగ్రరాజ్యం అమెరికానూ మించిపోతుందన్న వార్త అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామంపై ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ స్పందిస్తూ, అధికార సమతుల్యత మారుతోంది అని వ్యాఖ్యానించారు.

**ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ జోరు:** 2026 నాటికి ప్రపంచ వాస్తవ స్థూల దేశీయోత్పత్తి వృద్ధిలో భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారబోతోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి గణాంకాల ప్రకారం, ప్రపంచం మొత్తం వృద్ధిలో కేవలం రెండు దేశాలుచైనా మరియు భారత్‌కలిసి దాదాపు 43.6% వాటాను కలిగి ఉండబోతున్నాయి. అంటే ప్రపంచ ఆర్థిక చక్రం ఇప్పుడు పశ్చిమ దేశాల నుండి తూర్పు వైపు, ముఖ్యంగా ఆసియా ఖండం వైపు మళ్లిందని ఈ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ఈ జాబితాలో భారతదేశం 17% వాటాతో రెండవ స్థానంలో నిలవగా, అమెరికా 9.9% తో మూడవ స్థానానికి పరిమితమైంది. చైనా 26.6% వాటాతో మొదటి స్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పెట్టుబడులు పెరగడం, మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రైవేట్ రంగం బలోపేతం కావడం భారత్ ఈ స్థాయికి చేరడానికి ప్రధాన కారణాలని విశ్లేషణలు చెబుతున్నాయి.ఖచ్చితంగా, భారత ఆర్థిక వృద్ధి ఏ విధంగా సాధ్యం కాబోతోంది మరియు ఇది దేశ భవిష్యత్తును ఎలా మార్చబోతుందో మరిన్ని వివరాలతో ఇక్కడ విశ్లేషణ ఉంది.

**భారత ఆర్థిక అద్భుతం: ఇది ఎలా సాధ్యం కాబోతోంది? :** భారతదేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగడం వెనుక కేవలం అదృష్టం లేదు, దశాబ్ద కాలంగా చేపట్టిన క్రమబద్ధమైన సంస్కరణలు ఉన్నాయి. ముఖ్యంగా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (యు పి ఐ వంటివి) ద్వారా సామాన్యుడిని ఆర్థిక వ్యవస్థలో భాగస్వామిని చేయడం దేశానికి పెద్ద బలాన్ని ఇచ్చింది. గతంలో బ్యాంకింగ్ సేవలకు దూరంగా ఉన్న కోట్లాది మంది ఇప్పుడు డిజిటల్ లావాదేవీలు జరుపుతుండటంతో, దేశంలో నగదు చలామణి పెరిగి పారదర్శకత పెరిగింది. ఇది ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వ్యాపారాలు వేగంగా వృద్ధి చెందడానికి దోహదపడింది.మరో ప్రధాన అంశం ఉత్పాదకతతో కూడిన ప్రోత్సాహకాలు (పి ఎల్ ఐ పథకం). ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసులో మార్పులు వస్తున్న తరుణంలో, మొబైల్ ఫోన్లు, సెమీకండక్టర్లు మరియు ఎలక్ట్రానిక్స్ తయారీకి భారత్ కేంద్రంగా మారుతోంది. గతంలో మనం దిగుమతి చేసుకున్న వస్తువులను ఇప్పుడు ఇక్కడే తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. ఈ వ్యూహాత్మక మార్పు వల్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవ్వడమే కాకుండా, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం చూపుతున్న వేగం అద్వితీయం. గతంతో పోలిస్తే హైవేల నిర్మాణం, రైల్వేల ఆధునీకరణ మరియు ఓడరేవుల అభివృద్ధి రెట్టింపు వేగంతో జరుగుతున్నాయి. రవాణా ఖర్చులు తగ్గడం వల్ల వస్తువుల ధరలు నియంత్రణలో ఉండటమే కాకుండా, పారిశ్రామిక ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లో పోటీ పడగలుగుతున్నాయి. ఈ సమగ్రమైన ప్రణాళికే భారత్‌ను అమెరికా కంటే వేగంగా వృద్ధి చెందేలా చేస్తోంది.

**ప్రయోజనాలు :** ఈ ఆర్థిక వృద్ధి కేవలం అంకెలకు పరిమితం కాకుండా, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మార్చబోతోంది. భారత్ 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినప్పుడు, మన దేశ రూపాయికి అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతుంది. అనేక దేశాలు డాలర్‌కు బదులుగా రూపాయిలో వాణిజ్యం చేయడానికి మొగ్గు చూపుతాయి, ఇది మన ఆర్థిక సార్వభౌమాధికారాన్ని పెంచుతుంది. అలాగే, తలసరి ఆదాయం పెరగడం వల్ల మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, గృహ నిర్మాణం, ఆటోమొబైల్ మరియు సేవా రంగాల్లో విపరీతమైన వృద్ధి కనిపిస్తుంది.

అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ మాట చెల్లుబాటు అవుతుంది. ఆర్థికంగా బలంగా ఉన్న దేశం చెప్పే మాటను ప్రపంచ దేశాలు గౌరవిస్తాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం వంటి అంశాల్లో భారత్ వాదన మరింత బలోపేతం అవుతుంది. రక్షణ రంగంలో మనం స్వయంసమృద్ధి సాధించడం వల్ల, ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గి, మనమే ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటాం. ఇది దేశ భద్రతను మరింత పటిష్టం చేస్తుంది.

సాంకేతిక రంగంలో భారత్ ఒక నవకల్పనల కేంద్రంగా మారుతుంది. స్టార్టప్ సంస్కృతి గ్రామీణ స్థాయికి విస్తరించడం వల్ల కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయి. గ్రీన్ ఎనర్జీ (సౌర మరియు పవన శక్తి) లో భారత్ చేస్తున్న కృషి వల్ల భవిష్యత్తులో ఇంధన ధరలు తగ్గి, పర్యావరణ హితమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మొత్తంగా చూస్తే, 2026 నాటి ఈ ఆర్థిక విజయం రాబోయే శతాబ్దం భారత శతాబ్దం అని చాటి చెప్పడానికి ఒక బలమైన ప్రారంభం కాబోతోంది.

> 2026 లో ప్రపంచ వృద్ధికి వివిధ దేశాల సహకారం (శాతాల్లో)ఐ ఎం ఎఫ్ నివేదిక ప్రకారం, 2026 లో ప్రపంచ ఆర్థిక వృద్ధిని నడిపించే మొదటి పది దేశాల వివరాలు ఇలా ఉన్నాయి:
>
> 1. చైనా: 26.6%
> 2. భారతదేశం: 17.0%
> 3. అమెరికా: 9.9%
> 4. ఇండోనేషియా: 3.8%
> 5. టర్కీ: 2.2%
> 6. నైజీరియా: 1.5%
> 7. బ్రెజిల్: 1.5%
> 8. వియత్నాం: 1.6
> 9. సౌదీ అరేబియా: 1.7%
> 10. జర్మనీ : 0.9 %
>
> ఈ జాబితాలో జర్మనీ వంటి దేశాలు కేవలం 0.9% వాటాతో వెనుకబడి ఉండటం గమనార్హం. ఐరోపా మరియు అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల వృద్ధి మందగిస్తుంటే, భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రపంచ ఆర్థిక రథాన్ని ముందుకు నడిపిస్తున్నాయి.

**ప్రధాన సవాళ్లు–పరిష్కారాలు :** భారతదేశం ప్రపంచ ఆర్థిక వేదికపై అగ్రరాజ్యాల సరసన నిలబడాలని చూస్తున్న తరుణంలో, ఈ ప్రయాణం అంత సులభం కాదు. 2026 నాటికి మనం ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవ స్థానానికి ఎగబాకాలని లక్ష్యంగా పెట్టుకున్నా, మన ముందు కొన్ని క్లిష్టమైన సవాళ్లు ఉన్నాయి. ఈ అడ్డంకులను అధిగమించినప్పుడే అసలైన వృద్ధి సాధ్యమవుతుంది.ముఖ్యంగా అంతర్జాతీయ రాజకీయ అనిశ్చితి, నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణం వంటి అంశాలు మన అభివృద్ధి వేగానికి బ్రేకులు వేసే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగం మరియు నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత. మన దేశంలో యువత సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ , పరిశ్రమలకు కావాల్సిన సాంకేతిక నైపుణ్యం అందరిలో లేదు. దీనివల్ల జీడీపీ పెరుగుతున్నా, అది తగినన్ని ఉద్యోగాలను సృష్టించలేకపోతోంది. అలాగే, ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరగడం మరియు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మన ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపుతున్నాయి, దీనివల్ల సామాన్యుడి కొనుగోలు శక్తి తగ్గుతోంది.

మరోవైపు, మౌలిక సదుపాయాల లోటు మరియు లాజిస్టిక్స్ ఖర్చులు ఇప్పటికీ సవాలుగానే ఉన్నాయి. చైనా వంటి దేశాలతో పోలిస్తే భారత్‌లో వస్తువులను ఒక చోటు నుండి మరో చోటుకు చేరవేయడానికి అయ్యే ఖర్చు ఎక్కువ. ఇది మన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లో పోటీ పడకుండా చేస్తున్నాయి. వీటితో పాటు, వాతావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి, దీనివల్ల ఆహార భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది.

అంతర్జాతీయ స్థాయిలో రూపాయి విలువ క్షీణించడం మరియు విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్లడం కూడా మార్కెట్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. విజువల్ క్యాపిటలిస్ట్ మరియు ఐఎం ఎఫ్ నివేదికల ప్రకారం వృద్ధి రేటు బాగున్నా, ఈ బాహ్య సవాళ్లు ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. కాబట్టి, ప్రభుత్వం కేవలం వృద్ధిని మాత్రమే కాకుండా, ఈ మౌలిక సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

భారతదేశం ప్రపంచ ఆర్థిక వేదికపై అగ్రగామిగా ఎదగాలని చూస్తున్నప్పటికీ, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత వేగవంతం చేయడంలో మరియు వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా కొన్ని అవరోధాలు ఉన్నాయి. ప్రస్తుత నిబంధనల ప్రకారం, విదేశీ కంపెనీలు భారత్‌లోకి రావాలంటే అనేక రకాల అనుమతులు, క్లిష్టమైన పన్ను విధానాలు మరియు భూసేకరణ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే, మన దేశంలో ఒక పరిశ్రమను ప్రారంభించడానికి పట్టే సమయం మరియు ప్రక్రియ ఇప్పటికీ కొంత భారంగానే ఉంది. అంతర్జాతీయ పెట్టుబడిదారులు స్థిరమైన మరియు సరళమైన విధానాలను కోరుకుంటారు; కాబట్టి, ప్రభుత్వం విదేశీ పెట్టుబడి నిబంధనలను మరింత సరళతరం చేసి, ఏక గవాక్ష అనుమతులను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తే తప్ప, ప్రపంచ పెట్టుబడులను పూర్తిస్థాయిలో ఆకర్షించడం సాధ్యం కాదు.

మరోవైపు, మారుతున్న సాంకేతిక యుగంలో డిజిటల్ కరెన్సీ మరియు గొలుసుకట్టు సాంకేతికత వంటి వినూత్న ఆర్థిక సాధనాల పట్ల భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరి లేదా అనిశ్చితి కొంత ప్రతికూలతను కలిగిస్తోంది. ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో అంతర్జాల ఆధారిత కరెన్సీ ఒక ముఖ్యమైన భాగంగా మారుతున్న తరుణంలో, దానిపై స్పష్టమైన నియంత్రణలు లేకపోవడం లేదా భారీగా పన్నులు విధించడం వల్ల అనేక మంది సాంకేతిక నిపుణులు మరియు నూతన ఆవిష్కరణ సంస్థలు ఇతర దేశాలకు తరలిపోతున్నాయి. దీనిని కేవలం ఒక ముప్పుగా చూడకుండా, దాని వెనుక ఉన్న అత్యాధునిక సాంకేతికతను ప్రోత్సహిస్తూ ఒక క్రమబద్ధమైన విధానాన్ని తీసుకురావడం వల్ల దేశంలోకి భారీగా కొత్త తరహా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ఈ ఆధునిక ఆర్థిక సంస్కరణలను స్వీకరించడం ద్వారానే భారత్ తన వృద్ధిని మరింత వేగవంతం చేసి, అగ్రరాజ్యాల పోటీని తట్టుకోగలదు. అయితే ఈ సమస్యలను అధిగమించడానికి భారత్ ఇంకా కసరత్తు చేయాల్సిన అవసరం ఉంది. భారతదేశం కేవలం వస్తువులను అసెంబ్లీ చేసే దేశం నుండి, సొంతంగా నమూనాలను రూపొందించే దేశంగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ప్రభుత్వం ఇప్పటికే బయోఫార్మా శక్తి మరియు సెమీకండక్టర్ మిషన్ 2.0 వంటి అత్యాధునిక పథకాలను అమలు చేస్తోంది. ఈ పథకాల ముఖ్య ఉద్దేశ్యం చిన్నపాటి విడిభాగాల తయారీ మాత్రమే కాదు, ప్రపంచ స్థాయి పరిశోధన మరియు ఆవిష్కరణల కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దడం. (మిగతా రేపటి సంచికలో)

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# తెలంగాణలో బహుజనులకు ఒరిగిందేమిటి?



టి చిరంజీవులు - రిటైర్డ్ ఐఏఎస్
చైర్మన్ - బీసీ ఇంటలెక్చువల్ ఫోరం
9849058266

- సామాజిక న్యాయం ఖూనీ చేయబడింది
- త్యాగాలు ఎవరివి, భోగాలు ఎవరివి?
- ఎవడబ్బ సొమ్మయరో తెలంగాణ?
- లిఫ్ట్ ఇరిగేషన్లు 35 వేల కోట్లు దోచేశారు
- మీడియా సైతం ప్రశ్నించని వైనం

తెలంగాణ బహుజనుల చెమటతో, రక్తంతో, బలి దానాలతో ఏర్పడిన రాష్ట్రం. కానీ నేడు అట్టి తెలంగాణను దోపిడీ, ఆధిపత్య కులాలు బహిరంగంగా దోచు కుంటున్నాయి. ఇది పాలన కాదు. ఇది పగటి పూట దోపిడీ! ఇది అభివృద్ధి కాదు , వ్యవస్థాగత లూటీ! చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణను నేడు దోచుకుంటున్నారు, అమ్మేస్తున్నారు, తాకట్టు పెడుతున్నారు, పంచుకుంటున్నారు. సింగరేని ఒడిశా నైని బొగ్గు గను లే దీనికి ప్రత్యక్ష సాక్ష్యం. నిన్నటివరకు నాయకులుకాంట్రాక్టర్లుఅధికారులే దోపిడీదారులని అనుకున్నాం. కానీ నేడు మీడియా యజమానులు కూడా దోపిడీ మాఫియాలో భాగమయ్యారు! మీడియా యజమానులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోస్తున్నారు. నిజం కోసం కాదు, దోపిడీ వాటా కోసం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల లో పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ దోపిడీ బట్టబయలైంది. ఇప్పటికే 35 వే ల కోట్లు కొట్టేశారు. ఇంకా లక్ష కోట్లు కావాలట! నీళ్లు ఎక్కడ? పొలాలు ఎక్కడ? బహుజన రైతు బతుకు ఎక్కడ?. నీళ్లు లేవు, నిధులు లేవు. నియామకాలు అంత కంటే కూడా లేవు. నిజానికి తెలంగాణ ఉద్యమం ఒక భ్రాంతి గా మారింది. ఇది ఒక ప్రాంతీయ భావోద్వేగం కాదు. అది నీళ్లు, నిధులు, నియామకాలు అనే స్పష్టమైన సామాజిక ఆర్థిక లక్ష్యాలతో సాగిన ప్రజా ఉద్యమం. ఆ లక్ష్యాల వెనుక ఉన్న ప్రధాన వర్గం బీసీలు కానీ వాస్తవం ఏమిటంటే నీళ్ల కు (ఆధిపత్య కులాలకు ) కన్నీళ్లు మాకు (బహుజనులకు) నిధులు మీకు నిరాశ మాకు. నియమాలు మీకు నిరు ద్యోగం మాకు. తెలంగాణ మీకు త్యాగాలు మాకు. ఈ పంక్తులు నినాదాలు కావు. ఇవి తెలంగాణ బీసీ సమాజం అనుభవిస్తున్న దైనందిన వాస్తవాలు ఇటీవలి సామాజిక ఆర్థిక రాజకీయ ఉద్యోగ కుల సర్వే ప్రకారం, తెలంగాణలో బీసీలు జనాభాలో56.36 % ఉన్నప్పటికీ, రాజకీయ, పరిపాలనా, ఆర్థిక నిర్ణయాల్లో వారికి ప్రాతినిధ్యం లేదు. ఈ జనాభా ప్రకారం వారికి రిజర్వేషన్లు 42%కి పెంచాలని డిమాండ్లు బలపడ్డాయి. స్థానిక సంస్థల్లో కొంత ప్రభావం కనిపించినా, మొత్తానికి రాజకీయ ఆధిపత్యం లేదు. పరిశ్రమలు, భూములు ,వ్యాపారాలు వంటి కీలక రంగాలు కొద్దిమంది అధిపత్య కులాలో చేతిలోనే కేంద్రీ కృత మయ్యాయి బీసీలు త్యాగాలు చేస్తున్నా, ప్రయోజనాలు వారికి చేరడం లేదు. త్యాగాలు బీసీ లవి– భోగాలు ఆధిపత్య కులాలవి. సామాజికి న్యాయం ఇక్కడ మచ్చు కైన కనబడదు, పూర్తిగా ఖూనీ కాబడింది. నీరు– కన్నీరు – తెలంగాణ రాష్ట్రం వచ్చాక కృష్ణాగోదావరి నదుల జలాలతో తెలంగాణ సస్యశ్యామలమై, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాలు పండుతాయని ఉద్యమ కాలంలో ప్రజలంతా కలగన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత జరిగింది ఏమిటి? నీరు రాలేదు– కానీ పాలకులకు కమిషన్లు మాత్రం వచ్చాయి పంటలు కాదు– .ప్రాజెక్ట్ దోపిడీ పెరిగింది! సంతోషం కాదు అప్పులు, నిరా శలు మాత్రమే మిగిలాయి. కమిషన్లకు అలవాటు పడిన పాలకులు ప్రాజెక్టుల ఖర్చులను విపరీతంగా పెంచి ప్రజలకు మొండి చేయి చూపించారు. దానికి ప్రత్యక్ష నిదర్శనం పాలమూరురంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం. 2017 లో పరిపాలన అనుమతులు మంజూరి చేసినప్పుడు అంచనా వ్యయం రూ. 27513 కోట్లు, జూరాల బ్యాక్‌వాటర్ నుంచి శ్రీశైలంకు సోర్స్ మార్చి 2010 లో సిడబ్ల్యుసి కి డి.పి.ఆర్ సమర్పించినప్పుడు అంచనా వ్యయం 55086 కోట్లకు పెంచినారు . ప్రస్తుత అంచనా వ్యయం సుమారు 85000/ కోట్లు. ప్రాజెక్ట్ పూర్తిఅయ్యే నాటికి అది రూ. 135000/ కోట్లు కావచ్చును అని వారే అభిప్రాయపడుతున్నారుబి ఆర్ఎస్ ప్రభుత్వం రూ.26262 /కోట్లు ఖర్చు పెట్టింది, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.7,000 కోట్లు ఖర్చు పెట్టింది. కానీ ఈరోజు వరకూ పాలమూరురంగారెడ్డి జిల్లాలకు ఒక చుక్క నీరు కూడా రాలేదు!. రూ. 32622 / కోట్లు ఖర్చు ఇప్పటికే జరిగి పోయింది. మొదటి అంచనా వ్యయం దాటి పోయింది. ఇప్పుడు ఇంకా లక్ష కోట్లు కావాలంటున్నారు. విచిత్ర మేమి టంటే కేంద్ర పర్యావరణ మరియు ఇతర అనుమతులు లేకపోయినా పనులు కొనసాగుతున్నాయి, ఎందుకింత ఆత్రుత ,కమిషన్ల కొరికే అని ఆరోపణలు వినిపిస్తున్నాయి రెండు ప్రభుత్వాల ధోరణి ఒకటే అందినంత కమిషన్లు దండు కోవటం అందినంత ప్రాజెక్టు 12.3 లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యం, కానీ పాలకుల అంతు లేని ధన దాహం ను పూర్తి కానిస్తుందా అనే ప్రశ్న ప్రజల మనసుల్లో మెదలుతునే ఉంది. అదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ కాలేశ్వరం ప్రాజెక్టు మొట్టమొదట ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద రూ 35000 కోట్ల వ్యయం తో 2012 –13 లో ప్రారంభించబడింది .కానీ ప్రాజెక్టు డిజైన్ తుమ్మిడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చడం వలన ప్రాజెక్టు వ్యయం అంచన మార్చ్ 2016 నాటికి రూపాయలు 71 వేల 436 కోట్లకు చేరింది .అలాగే మార్చి 2022 నాటికి 1,10,248 కోట్లకు వ్యయం అంచనా పెరిగిపోయింది 2014 నాటికి తుమ్మిడి హట్టి వద్ద జరిగిన ఆరువేల కోట్లు అదే విధంగా 15 వందల కోట్ల టన్నెల్ పనులు కూడా వృధా ఖర్చుగా మిగి లిపోయింది .సుమారు 2023 నవంబర్ నాటికి 89వేల 775 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది .ఇంకా ప్రాజెక్టు పూర్తి కాలేదు .కాలేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ ద్వారా అధిక వడ్డీకి బ్యాంకు రుణాలు తీసుకోవచ్చారు ఇష్టమైన రీతిలో ప్రాజెక్టు వ్యయం పెంచారు. దీని మూలంగా పెట్టుబడులపై ప్రతిఫలం (కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి )తగ్గి ప్రాజెక్ట్ వ్యయం దుబారా గా మారి పోయింది. 90 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టారు, కానీ నీళ్లు మాత్రం ప్రజలకు అందలేదు! మేడిగడ్డ బ్యారేజులు కట్టిన కొద్ది రోజుల్లోనే పగుళ్లు చూపాయి. లక్షల కోట్ల ప్రజాధనం మట్టిలో కలిసింది. అలాగే కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ సామర్థ్యం 2 టిఎంసి నుంచి 3 టీఎంసీకి పెంచి 27 వేల కోట్లు అదనపు భారాన్ని మోపారు. సామర్థ్యం పెంచకుండా ఇదే డబ్బును పాలమూరు రంగ రెడ్డి ప్రాజెక్టు పై ఖర్చు చేసి ఉంటే పాలమూరు రం౧ రెడ్డి ప్రాజెక్ట్ పూర్తి అయి మహబూబ్ నగర్, రంగా రెడ్డి జిల్లాలు సస్యశ్యామల మయ్యేవి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి నవంబర్ 23 వరకు 1.83 లక్షలకోట్ల రూపాయలు ఖర్చు చేశారు.

కానీ కొత్తగా సృష్టించిన లేదా స్థిరపరి ఆయ కట్టు నామ మాత్రమే. (మూలం – సాగునీటి శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అసెంబ్లీలో తేదీ 02-01-2026) అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత రెండు సంవత్సరా లలో కాంట్రాక్టర్లకు 70 వేల కోట్లు చెల్లించినదని 90 వేల కోట్ల రూపాయల టెండర్లను పిలిచిందని పత్రికల్లో వ్యాసాలు రావడం జరుగుతుంది. అలాగే కం ప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా సాగు నీటి ప్రాజెక్ట్ పైన ఎన్నోసార్లు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఉదాహరణకు 1983 లో మొత్తం 20 నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించాలని నిర్ణయించి 2018 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు .కానీ పరిస్థితి ఏమిటంటే 22 –23 నాటికి నీటిపారుదల ప్రాజెక్టుల మొత్తం వ్యయం 206977 కోట్లు మొదట అంచనా 102388/. అంచనా వ్యయం పై అదనపు ఖర్చు 104589/ కోట్లు. నేటికి ఈ ప్రాజెక్ట్స్ పూర్తి కాలేవు. ఇక నీళ్ల పేరున నిధుల దోపిడీ 2004 నుంచి నిరాటంకముగా కొనసాగుతూనే ఉంది. జలయజ్ఞం కాస్త ధనయజ్ఞము గా మారింది. గత దశాబ్ద కాలంలో మామూలు కాంట్రాక్టర్లు కూడా బిలియన్ డాలర్ల ధనవంతులుగా మారారు .

తెలంగాణ ప్రజలను అప్పుల్లో ముంచి, పాలకులుకాంట్రాక్టర్లు–– అధికారులు మాత్రం కమిషన్లతో బిలియనీయర్లు అవుతున్నారు. ఈ సొమ్ము ఎవరిది ? ఇదే నా తెలంగాణ అభివృద్ధి? ఇదేనా బహుజనుల కల? ప్రకృతి సంపద అందరిదే. కానీ కమిషన్ల కోసం సింగరేణి సంస్థను గత పన్నెండు సంవత్సరాలుగా ఎలా బరితెగించి దోచారో ఈ మధ్య పత్రికల్లో రోజూ బయటపడుతోంది. ఒడిశాలోని నాయిని బొగ్గు గని సింగరేణికి సంబంధించినదే. ఆ కాంట్రాక్టులు దక్కించు కోవడానికి పాలకులు, వ్యాపారవేత్తలే కాదు మీడియా యజమానులు కూడా రంగంలోకి దిగారు! ఇది కేవలం దోపిడీ కాదు ఇది రాష్ట్ర సంపదపై దాడి! దోపిడీ. ప్రభుత్వనేతలకు



వేళ కోట్ల భారీ కమిషన్లు . అలాగే గనులు ఇసుక విచ్చలవిడిగా దోచుకుని పాలకవర్గాలు ప్రకృతి సంపదను ధ్వంసం చేసి తెలం గాణను శిథిలశల్యం చేస్తున్నారు. అప్పులో మునిగింది తెలంగాణ ,కమిషన్ల లో తేలింది పాలక వర్గం కానీ ప్రజలకు చివరకు మిగిలింది కన్నీరే. నిధులు నిరాశ (28 లక్షల కోట్ల ఖర్చు, బీసీలకు మాత్రం చిల్లర!) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గడచిన పన్నెండు సంవత్సరాలలో రాష్ట్ర బడ్జెట్ ద్వారా సుమారు 21 లక్షల కోట్ల రూపాయలు ఖర్చయ్యాయి. బడ్జెట్‌కు బయట అప్పుల రూపంలో మరో 7 లక్షల కోట్ల రూపాయలు తీసుకువచ్చి వ్యయం చేశారు.

మొత్తం మీద రాష్ట్రం ఖర్చు చేసిన ప్రజాధనం సుమారు 28 లక్షల కోట్ల రూపాయలు. కానీ ఈ భారీ ఖర్చులో జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు ఎంత చేరింది? బీసీ కార్పొరేషన్ ద్వారా ఖర్చు చేసిన మొత్తం కేవలం 28713.62 వేల కోట్ల రూపాయలు మాత్రమే. (బి.సి. హాస్టల్స్ ఉపకార వేత నములు మొ)ఎంబీసీ, చేనేత అంకెల్లోనే కనిపించే దోపిడీ –ముప్పయైదు కులా లతో కూడిన ఎంబీసీ కార్పొరేషన్‌కు గత పదేళ్లలో 4,900 కోట్ల రూపాయలు కేటాయిస్తే, విడుదల చేసింది కేవలం 601.50 కోట్లు, ఖర్చు చేసింది మాత్రం 20.99 కోట్ల రూపాయలే. ఇది ప్రభుత్వాల కు బలహీన వర్గాల పట్ల ఉన్న చిత్తశుద్ధి. అలాగే చేనేత & జౌళి శాఖకు 3,033.67 కోట్లు కేటాయించి, 2,696.11 కోట్లు ఖర్చు చేసినట్టు చూపించారు. కానీ ఇందులో రూ. 2,148. 58 కోట్లు కేవలం బతుకమ్మ చీరలకే వెళ్ళాయి. చేనేతల నిజమైన సంక్షేమం, అభివృద్ధి కోసం గత 12 సంవత్సరాలలో ఖర్చు చేసిన మొత్తం కేవలం 540 కోట్ల రూపాయలే. ఇతర కుల సమాఖ్యల పరిస్థితి కూడా ఇదే దయనీయ స్థాయి లో ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు సంవత్స రానికి రూ. 20,000 కోట్లు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చి ,2024 – 25 లో కేవలం 2068 కోట్లు వసతి గృహాలకు మెస్‌ఛార్జీలకు ,ఉపకార వేతనంలకు మాత్రమే ఖర్చు చేసింది .ఈ ఏడాదికి అంతే ఖర్చు చేస్తూ ఉంది.

ఈ ప్రభుత్వము అధికారంలోకి రాగానే ఉన్న 12 బీసీ కుల ఫెడరేషన్ లకు అదనంగా 9 కుల ఫెడరేషన్‌లు ఏర్పాటు చేసింది. 2024– 25 లో సుమారు రూ. 2800 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా విడు దల చేయలేదు. అలాగే ఈ ఏడాది కూడా ఈ 21 కుల ఫెడరేషన్ లకు రూ. 2800 కోట్లు కేటాయించి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఖజానా ఖాళీ అని మనకు చెప్తు కాంట్రాక్ట ర్లు మాత్రం పెద్ద ఎత్తున దోచిపెడుతున్నారు. ఇది నేటి తెలంగాణ పరిస్థితి. ఇతర సంక్షేమ పథకాలు కలిపినా గత దశాబ్ద కాలము లో బీసీలకు చేరిన మొత్తం లక్ష కోట్ల రూపాయలు కూడా దాటలేదు. మరి జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు ఈ స్థాయి నిధుల పంపిణీతో ఎప్పటికీ పేదరికం నుంచి బయటపడతారా? వారి జీవితాల్లో వెలుగు ఎప్పుడు వస్తుంది? రైతు సంక్షేమం, పారిశ్రామిక ఇన్సెంటివ్స్, అభివృద్ధి పేర్లతో ప్రభుత్వ నిధులన్నీ ఆధిపత్య కులాల చేతుల్లోకి చేరుతుంటే, బహుజనులు మాత్రం నిరాశలో, నిస్సహాయతలో మునిగిపోవడం తప్ప మరే దారి లేకుండా అణగదొక్కబడ్డారు.

# బిజినెస్

## స్టాక్ మార్కెట్ బుల్ పరుగు.. మదుపర్ల సంపద ₹12 లక్షల కోట్లు పెరిగింది

ముంబయి: ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్‌లో కొత్త ఉత్సాహం కనిపించింది. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై స్పష్టత రావడంతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రన్ పటిష్టంగా కొనసాగింది. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పటి నుంచి చివరి వరకు బుల్లెట్‌లా రన్ కొనసాగింది. ఫలితంగా, సెన్సెక్స్ 2 వేల పాయింట్లకు పైగా లాభపడి, నిఫ్టీ 25,700 పైగా చేరింది. అన్ని రంగాల స్టాక్స్ లాభపడ్డాయి. అందువల్ల బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12 లక్షల కోట్లు పెరిగి ₹467.35 లక్షల కోట్లకు చేరింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అంగీకరించినట్లు సోమవారం రాత్రి ప్రకటించారు. అలాగే, ప్రతీకార సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు తెలిపారు.

ఈ ప్రకటనతో మార్కెట్ చాలా ఉత్సాహంగా పెరిగింది. 50 శాతం ఉన్న సుంకాలను 18 శాతానికి తగ్గించడం, అమెరికా దిగుమతులపై విధించే సుంకాలు తగ్గించడం వల్ల మార్కెట్‌కు మద్దతు లభించింది. ట్రంప్ ప్రకటన నేపథ్యంలో సెన్సెక్స్ ఆరంభంలోనే దాదాపు 3600 పాయింట్ల లాభంతో 85,323.20 వద్ద ప్రారంభమైంది. ఓ



దశలో 4 వేలకు పాయింట్ల లాభంతో 85,871.73 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2072.67 పాయింట్ల లాభంతో 83,739.13 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 26,341.20 వద్ద గరిష్ఠాన్ని తాకి 639.15 పాయింట్ల లాభంతో 25,727.55 వద్ద స్థిరపడింది.

ఆక్రమంగా రూపాయి కూడా కోలుకుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 1.36 శాతం బలపడి 90.26కి చేరుకుంది, ఇది ఒక ప్రత్యేకమైన ప్రదర్శన. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, బీఈఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్ (9.12%), బజాజ్ ఫైనాన్స్ (6.68%), ఇండిగో (5.51%) మొదలైన స్టాక్స్ మంచి లాభాలను నమోదు చేశాయి.

ఈ భారీ లాభాలు అంతర్రాష్ట్ర మరియు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు, సుంకాల తగ్గింపు, పర్యావరణ మార్పులు మరియు సమర్థత, అదనపు బూమ్‌ను మార్కెట్లో కలిగించాయి. భారత్‌లో ఈ వృద్ధి, ముఖ్యంగా సాంకేతిక, ఆర్థిక, ఆరోగ్య, ఆటోమొబైల్ రంగాలలో కనిపించింది. అనేక పరిశ్రమలు మరింత లాభాలను సాధించాయి, పాత ప్రస్తుత పరిస్థితుల నుండి మెరుగుపడిన మార్కెట్ ట్రెండ్‌తో విస్తరించాయి.

ప్రస్తుత మార్కెట్ వృద్ధికి కారకాలు దేశీయంగా మంచి సంకేతాలే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడుల ప్రోత్సాహాలు, అభివృద్ధి విధానాలు కూడా చాలా ప్రభావం చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంతో, పన్నులు, కార్పొరేట్ విధానాలు, ప్రభుత్వ విధానాలు కూడా మార్కెట్లో పెట్టుబడుల పెరుగుదలకు సహాయపడుతున్నాయి. ఇంకా, ప్రపంచవ్యాప్తంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధరలు 66 డాలర్ల వద్ద స్థిరంగా ఉండగా, బంగారం ధర 4921 డాలర్ల వద్ద కొనసాగుతోంది. 2026లో శక్తివంతమైన మార్కెట్ అనుకున్న వృద్ధి కోసం విశ్లేషకులు ఇంకా ఎన్నో గమనించాల్సిన అంశాలను ముందుకు తీసుకురావాలి.

## హైదరాబాద్‌లో స్కూటీ ప్రయాణాల వృద్ధి



రాపిడో స్కూటీ సేవలు హైదరాబాద్ నగరంలో మహిళలు, వృద్ధుల కోసం అనుకూలమైన ప్రయాణ వాహనంగా రూపాంతరం చెందుతున్నాయి. గత ఆరు నెలల్లో, స్కూటీ ప్రయాణాలు 64,000 నుండి 11.3 లక్షల దాకా పెరిగాయి, ఇది 18 రెట్లు పెరిగినట్లయిత. ఈ వేగవంతమైన వృద్ధి పునరుద్ధరణ స్త్రీలు మరియు వృద్ధ ప్రయాణికుల మధ్య విశేష ఆదరణ కారణంగా జరుగుతున్నది. స్త్రీలు సుమారుగా 35% స్కూటీ ప్రయాణాలు చేయగా, సాధారణ బైక్ ప్రయాణాలలో 25% మాత్రమే. స్త్రి మరియు వృద్ధ ప్రయాణికులకు సులభంగా ఉపయోగించే డిజైన్, కుర్చీ ఎత్తు తగ్గింపు, అందుబాటులో ఉండే సౌకర్యాలు వంటి వాటి వల్ల ఈ వృద్ధి సాధ్యమైంది. రోజువారీ ఉపయోగాల కోసం, ఇళ్ల చుట్టూ అంగణాలు, వైద్య సందర్శనాలు, కార్యాలయాలకు వెళ్లడాలు, మెట్రో కనెక్టివిటీ వంటి చిన్న ప్రయాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రాపిడో సహ-సంస్థాపకులు పవన్ గుంటుపల్లి అభిప్రాయానికి అనుగుణంగా, నగరంలోకి వచ్చిన ఈ కొత్త మొబిలిటీ పరిష్కారాలు సురక్షిత, సౌలభ్యమైన ప్రయాణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడమేకాకుండా, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంచడం ఉద్దేశ్యంగా వృద్ధి చెందాయి.

## విజ్ఞానశాఖలో శ్రీధర్ గోనేపల్లి నియామకం



ప్రపంచ తెలుగు సమాచార సాంకేతికత మండలి (డబ్ల్యూటిఐటిసి) శ్రీధర్ గోనేపల్లి, టెక్స్మీ ఇన్కార్పొరేషన్ సీఈఓను గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమించుకుంది. ఈ నియామకం డబ్ల్యూటిఐటిసి గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదంతో జరిగింది. శ్రీధర్ గోనేపల్లి 25 సంవత్సరాల అనుభవం ఉన్న ప్రపంచవ్యాప్త సాంకేతిక నిపుణుడు, వివిధ దేశాలలో పెద్ద ప్రాజెక్టులపై పనిచేశారు. ప్రస్తుతం కెనడాలో ఉన్న టెక్స్మీ ఇన్కార్పొరేషన్‌ను నాయకత్వం వహిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు ఆటోమేషన్ సలహాలు, ఐటీ ప్రాజెక్టుల డెలివరీ, ఏఐ ఆధారిత సిబ్బంది పరిష్కారాలు మరియు ప్రక్రియలను సౌలభ్యం చేసే దిశగా కార్యనిర్వహణ చేస్తున్నారు. శ్రీధర్ ఇప్పటి వరకు 5,000 పైగా ఐటీ నిపుణులను మెంటర్ చేసినారు. డబ్ల్యూటిఐటిసి చైర్మన్ సందీప్ కుమార్ మక్తాల మాట్లాడుతూ, "శ్రీధర్ గోనేపల్లి గారి అంతర్జాతీయ అనుభవం, ఏఐ-ఆధారిత సలహాలలో నాయకత్వం మరియు నిపుణులను మార్గదర్శనం చేయడంలో ప్రత్యేక కృషి డబ్ల్యూటిఐటిసి గవర్నింగ్ కౌన్సిల్‌కు అనేక విలువను జోడిస్తుంది" అని చెప్పారు. డబ్ల్యూటిఐటిసి అంతర్జాతీయ సహకారం, ఆవిష్కరణ మరియు అభివృద్ధిని పెంపొందించే దిశగా తన దృష్టిని మరింత బలపరుస్తోంది.

## శ్రీకాంత్ చౌహాన్: మార్కెట్ మోర్నింగ్ ఇన్పుట్స్



తెలుగుస్తోర్ మార్కెట్లు సోమవారం బలంగా పుంజుకున్నాయి. నిఫ్టీ 263 పాయింట్లు పెరిగింది మరియు సెన్సెక్స్ 944 పాయింట్లు పెరిగింది. వివిధ రంగాలలో, క్యాపిటల్ మార్కెట్ ఇండెక్స్ 3 శాతం పైగా పెరిగింది, కానీ ఐటీ రంగం శక్తివంతమైన ర్యాలీ చూపినా, సానుకూలంగా ట్రేడ్ చేయలేదు. సాంకేతికంగా, మార్కెట్ ప్రారంభంలో చిన్న డిప్ తర్వాత, 24,700/80,400 స్థాయి వద్ద మద్దతు కనుగొంది మరియు దానిపట్ల త్వరగా పుంజుకుంది. దీనికి ఫాలుగా, ఒక బలమైన రివర్స్ ప్యాటర్న్ ఏర్పడింది, మరియు రోజువారీ చార్ట్‌లలో బుల్లిష్ కాండిల్ కన్పించాయి. ఇది మరింత పెరుగుదలకి సంకేతం. 25,000/81,500 పైన, మార్కెట్ 25,500-25,700/82,000-82,500 వరకు చేరవచ్చు.

## కోటక్ మ్యూచువల్ ఫండ్: సర్వీసెస్ ఫండ్ ప్రారంభం

kotak Mutual Fund

కోటక్ మహీంద్రా అస్సెట్ నిర్వహణ సంస్థ (కెఎంఎఎంసి) సర్వీసెస్ ఫండ్‌ను ప్రారంభించింది, ఇది భారతదేశంలోని సర్వీసెస్ రంగంలో వినియోగదారులకు సమర్థవంతమైన పెట్టుబడుల అవకాశాలను అందిస్తుంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) 4 ఫిబ్రవరి 2026 నుండి 18 ఫిబ్రవరి 2026 వరకు అందుబాటులో ఉంటుంది. భారతదేశంలో సర్వీసెస్ రంగం 55% జీడీపీ (గ్రాస్ విల్యూ యాడెడ్) మరియు 31.5% పని శక్తిని ఉపాధి చేస్తూ, ఈ రంగం దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం అనేక మౌలిక వృద్ధి డ్రైవర్లను అందిస్తుంది. కోటక్ సర్వీసెస్ ఫండ్ వ్యూహాత్మకంగా సత్కృమైన బిజినెస్‌లు, ఉత్పత్తి సామర్థ్యాలు, మరియు ముడిపడి ఉన్న ప్రగతిని శోధించే అభివృద్ధి అవకాశాలను అందించేందుకు రూపొందించబడింది.

## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్: వాణిజ్య ఒప్పందం ప్రభావం

HDFC BANK We understand your world

భారతదేశం మీద అమెరికా ఎగుమతులపై టారిఫ్‌ను 50% నుంచి 18% వరకు తగ్గించే నిర్ణయంతో వాణిజ్య ఒప్పందం విడుదలైంది. ఇందుకు ప్రతిగా, భారతదేశం అమెరికా నుంచి దిగుమతులపై టారిఫ్‌ను సున్నా చేయడానికి అంగీకరించింది. అదేవిధంగా, రష్యా నూనె కొనుగోలు నిలిపివేసి, 500 బిలియన్ డాలర్ల మేర అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం యూజమాన్య పరమైన వివరాలు ఇంకా అందకపోతేను, ఈ వాణిజ్య ఒప్పందం రూపాయి, జీడీపీ వృద్ధి, ఆర్.బి.ఐ. విధానాలు, రాబడులపై ప్రభావాలను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విస్తృతంగా విశ్లేషించింది.

## బిఎస్ఇ: జనవరి 2026లో 136 ఫిర్యాదులు పరిష్కారం

BSE The Power of Vibrance

బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బిఎస్ఇ) జనవరి 2026లో 142 ఫిర్యాదులను స్వీకరించి, 136 ఫిర్యాదులను 97 కంపెనీలకు సంబంధించిన వాటిని పరిష్కరించింది. ఈ పరిష్కరించిన ఫిర్యాదుల్లో గత కాలంలో పిలిచిన ఫిర్యాదులు ఉన్నాయి. జనవరి 2026 నాటికి జెడబ్ల్యూ స్టీల్ లిమిటెడ్, ఆల్కార్గో లాజిస్టిక్స్ లిమిటెడ్, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ వంటి కంపెనీలపై ఒక్క నెల కంటే ఎక్కువ కాలంగా పరిష్కారంకు పెండింగ్ ఉన్న ఫిర్యాదులు ఉన్నాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ - 8 ఫిర్యాదులు, ఆల్కార్గో లాజిస్టిక్స్ లిమిటెడ్ - 6 ఫిర్యాదులు, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ - 4 ఫిర్యాదులు. బిఎస్ఇ ఈ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం ద్వారా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మెరుగుపరుస్తుంది.

## రి సస్టైనబిలిటీ-జన్ను టెక్నాలజీస్ వ్యర్థాల నిర్వహణపై భాగస్వామ్యం



హైదరాబాద్: భారతదేశంలో సురక్షితమైన మరియు టెక్నాలజీ ఆధారితమైన వ్యర్థాల నిర్వహణను పటిష్టంగా ముందుకు తీసుకెళ్లేందుకు రి సస్టైనబిలిటీ మరియు జన్ను టెక్నాలజీస్ సంస్థలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యం, సాంకేతిక పరిజ్ఞానం మరియు రోబోటిక్స్ ఆధారిత పరిష్కారాలతో, నియంత్రిత వ్యర్థాల నిర్వహణలో భద్రత, సమర్థత మరియు ఇంటెలిజెన్స్‌ని మెరుగుపరచేందుకు కృషి చేస్తుంది. దీనితో, వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన కొత్త ప్రమాణాలు నెలకొల్పే ప్రయత్నం జరుగుతుంది. భారతదేశంలో వ్యర్థాల నిర్వహణ రంగం భారీగా పెరుగుతోంది, మరియు ఈ భాగస్వామ్యం పర్యావరణ నిర్వహణ మరియు వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడంపై దృష్టి పెట్టింది. రి సస్టైనబిలిటీ దేశవ్యాప్తంగా వ్యర్థాల నిర్వహణలో అనుభవం కలిగి ఉండగా, జన్ను టెక్నాలజీస్, రిమోట్ ఆపరేటెడ్ రోబోటిక్ సిస్టమ్స్ ను ఉపయోగించి ప్రమాదకరమైన వ్యర్థాలను నిర్వహించడం, గందరగోళమైన ప్రదేశాల్లో పనిచేయడం, రొంపులను తొలగించడం వంటి కష్టమైన పనులను మరింత సురక్షితంగా, సమర్థంగా చేస్తుంది.

ఈ భాగస్వామ్యం, భారతదేశంలో పర్యావరణ మౌలిక సదుపాయాలను నిర్మించడం, అలాగే పారిశ్రామిక, పర్యావరణ మరియు వ్యర్థాల నిర్వహణ అవసరాలకు అనుగుణంగా టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలను అందించడంపై దృష్టి సారిస్తుంది. ఇది, మనుషుల ప్రమేయాన్ని తగ్గించి, అత్యంత కఠినమైన ప్రదేశాల్లో పని సమర్థవంతంగా పని చేయడం మరియు ప్రయోజనకరమైన డేటాను సృష్టించడం ద్వారా, భవిష్యత్తులో విజయవంతమైన వ్యవస్థల ఏర్పడతాయని లక్ష్యంతో ముందుకు సాగుతుంది. రెన్ను ఉన్న ప్రాంతాల్లో మరింత సురక్షితమైన పరిష్కారాలను అందించే ఈ భాగస్వామ్యం, వ్యర్థాల నిర్వహణ మరియు పర్యావరణ మౌలిక సదుపాయాల కొత్త సాంకేతికతతో మెరుగుపరచి, దీర్ఘకాలంలో పర్యావరణం పై సానుకూల ప్రభావాన్ని చూపించేందుకు, భద్రత మరియు సామర్థ్యాలను పెంచేందుకు పునాదిగా నిలుస్తుంది.

## 2026-27 కేంద్ర బడ్జెట్ దీర్ఘకాలిక వృద్ధికి పునాది వేస్తుంది

2026-27 కేంద్ర బడ్జెట్ భారతదేశ ఆర్థిక వ్యవస్థలో సాధారణ స్థిరత్వాన్ని సాధించడానికి, స్థిరమైన విధానాలు, ఆర్థిక సమతుల్యత, మరియు సంపద సృష్టికి దోహదపడుతుంది. కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరణ వృద్ధి దశ నుండి క్రమక్రమం, దీర్ఘకాల ప్రణాళిక దిశలో మార్పులు తీసుకొచ్చింది. బడ్జెట్లో గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక సంకోచం మరియు రంగాల ప్రత్యేక మద్దతు చర్యలు భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలపరచే దిశలో కొనసాగుతాయి.

CareEdge RATINGS

ఈ బడ్జెట్‌లో వాస్తవికమైన, అంచనా వేయదగిన విధానాలను ప్రవేశపెట్టి, భవిష్యత్‌లో గృహ వృద్ధిని, పోటీని మరియు సామర్థ్యాన్ని పెంచే దిశలో చర్యలు చేపడుతుంది. అభివృద్ధి కోసం సమర్థవంతమైన, ఆర్థిక నిబద్ధతతో పెట్టుబడులను పెంచడం, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన స్థిరత్వాన్ని కల్పిస్తుంది. పెట్టుబడులపై మద్దతు, ప్రత్యేకంగా పబ్లిక్ కేపిటల్ ఎక్స్‌పెండిచర్‌పై దృష్టి పెట్టడం భారతదేశానికి అవసరమైన పునాది ఇవ్వడం కోసం ఆర్థిక వృద్ధి దారిని చూపిస్తుంది.

ఇది రోడ్లు, రైల్వేలు, పౌరసరఫరాలు వంటి రంగాలలో పెద్దగా ప్రయోజనాలను కల్పిస్తుంది. పైగా, పెట్టుబడులు, కనీసం మొదటి దశలో, విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. ఆర్థిక స్వతంత్రత, వ్యాపారాల, కేంద్ర ప్రభుత్వ వ్యూహాల మీద సమగ్ర దృష్టి పుంజుకోవడం, చిన్న, వ్యాపార రంగాలు మరియు చిన్న మిక్సిన్ (ఎంఎస్ఎంఇలు) తదితర రంగాలపై సమర్థతను పేరేపిస్తాయి. "వికసిత భారత్" లక్ష్యాలా తీసుకుంటూ, ఈ విధానాలు భారతదేశం యొక్క ఆర్థిక భవిష్యత్తును మరింత మెరుగుపరచేందుకు సహాయపడతాయి.

## కొమెడ్కే యుజిఇటి/యూని-గేజ్ 2026 ప్రవేశ పరీక్ష 9 మే 2026

2026లో జరగనున్న కొమెడ్కే యుజిఈటీ/యూని-గేజ్ ప్రవేశ పరీక్ష, భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లోని 150కి పైగా ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశం కల్పించేందుకు కీలకమైన పరీక్షగా మారింది. ఈ పరీక్ష మే 9, 2026న జరగనుంది, దీనిలో 1,40,000 మందికి పైగా విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉంది. ఈ పరీక్ష భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి అర్హత కలిగిన అభ్యర్థుల పాల్గొనేందుకు అంగీకరించబడ్డారు. కర్ణాటక రాష్ట్రంలోని వివిధ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలతో పాటు, యూని-గేజ్ సభ్యత్వం కలిగిన ప్రముఖ ప్రైవేట్, స్వతంత్ర, డీమ్డ్ యూనివర్సిటీలలో బీఈ/బీ.టెక్ కోర్సులకు ప్రవేశానికి ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ పరీక్ష 200కి పైగా నగరాలలో, 400కి పైగా పరీక్ష కేంద్రాలలో కంప్యూటర్ ఆధారంగా నిర్వహించబడుతుంది. అభ్యర్థులు 3 ఫిబ్రవరి 2026 నుంచి 16 మార్చి 2026 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందులో



విద్యార్థుల అర్హత, దరఖాస్తు విధానం మరియు పరీక్ష నియమాలపై పూర్తి వివరాలు అధికారిక వెబ్సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అభ్యర్థులు తమ దరఖాస్తును అధికారిక వెబ్సైట్ నుంచి సులభంగా అందుకోవచ్చు. కొమెడ్కే కేరీస్ ఇన్నొవేషన్ హబ్‌లు, 2022లో ప్రారంభించబడ్డాయి. ఇవి విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య ప్రాతిపదిక శిక్షణ ను అందించే లక్ష్యంతో

రూపొందించబడ్డాయి. ప్రస్తుతం కర్ణాటకలో 9 ఇన్నొవేషన్ హబ్‌లు కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఈ హబ్‌లు శిక్షకు సంబంధించి అత్యాధునిక సదుపాయాలతో సజ్జితమయ్యాయి, వీటిలో రాపిడ్ ప్రోటోటైపింగ్ సాధనాలు, 3 డి ప్రింటర్లతో పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్ వంటి శీఘ్ర అభివృద్ధి చెందుతున్న రంగాలలో ప్రోగ్రామ్‌లు అందిస్తాయి. కొమెడ్కే ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ పరీక్ష విద్యార్థులకు న్యాయం, పారదర్శకత మరియు సమాన అవకాశాలను కల్పించడానికి మరియు శ్రేష్ఠమైన విద్యతో యువ ప్రతిభను కలుపుకోవడానికి ఎంతగానో కట్టుబడి ఉన్నట్టు స్పష్టం చేసింది. ప్రతిభ, సమర్థత మాత్రమే విద్యార్థుల ఎదుగుదలకు ప్రామాణికం మార్గదర్శకంగా ఉండాలని కొమెడ్కే విశ్వసిస్తోంది. 150కి పైగా ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలు ఈ వేదిక ద్వారా విద్యార్థులను అంగీకరించి, వారి భవిష్యత్తును మెరుగుపరచేందుకు కృషి చేస్తాయి.

## వృద్ధుల సంరక్షణ: భారతదేశంలో జాతీయ అత్యవసరతగా మారింది



భారతదేశంలో వృద్ధుల సంఖ్య అంగీకారానికి అందని వేగంతో పెరిగిపోతున్న నేపథ్యంలో, ఇలిసెస్ టు వెల్‌నెస్ సదస్సులో జేరోంట్రలు సంరక్షణపై ప్రాముఖ్యతను పెంచే అవసరాన్ని హైలైట్ చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న నిపుణులు, పాలకవర్గాలు మరియు వైద్య నిపుణులు వృద్ధుల సంరక్షణకు ఇంటి ఆధారిత, సమాజ ఆధారిత, సమగ్రమైన మోడల్స్ అవసరమని పేర్కొన్నారు. వృద్ధులకు సంబంధించిన సమస్యలు అనేక వైశాల్యాలుగా ఉంటాయి. వీటిలో ఆందోళన చేసే ఆరోగ్య పరిస్థితులు, డిమెన్షియా, ఆర్థ్రయిటిస్ వంటి ఆరోగ్య సమస్యలు, అసుపత్రుల్లో సంరక్షణ సౌకర్యాల కొరత, శరీర ఆధారిత సాంకేతిక పరిజ్ఞానం లోపం వంటి అంశాలు ఉన్నాయని నిపుణులు చెప్పారు.

సదస్సులో ఉన్నతాధికారులు, వైద్య నిపుణులు మరియు ప్రజా ఆరోగ్య వేత్తలు వృద్ధుల సంరక్షణను ఒక ముఖ్యమైన ప్రజా ఆరోగ్య ప్రాధాన్యతగా గుర్తించాలని సూచించారు. రాజేష్ భూషణ్ గారు గెలిచిందని వృద్ధులకు వైద్య సంరక్షణ అవసరం మాత్రమే కాదు, వారి ఆత్మగౌరవాన్ని, స్వతంత్రతను మరియు శక్తిని కాపాడే పద్ధతులు కూడా అవసరమని చెప్పారు.

దేశంలో పెద్ద సంఖ్యలో వృద్ధులకు సంరక్షణ అవసరమైనది, కానీ అది ఆసుపత్రుల వద్ద మాత్రమే కాకుండా, కుటుంబాల నుంచి కూడా అందించబడాలి అని ఆయన అన్నారు.

ఇంకా, వృద్ధుల సంరక్షణలో మానసిక ఆరోగ్యం, న్యూట్రిషన్, సామాజిక జీవనశైలి, యోగ మరియు శ్వాస చర్యలు కూడా కీలకమైన అంశాలుగా చర్చించబడ్డాయి. డాక్టర్. ఆ. బి. దే గారు వృద్ధుల సంరక్షణ ఏర్పరిచేవడుకు మరియు సంఘానికి ఆధారితంగా ఉండాలి, ఇది ఎక్కడా నిలిచిపోయే విధంగా కాకుండా, సమగ్రమైన దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఇంకా, సామాజిక భాగస్వామ్యం, జీవనశైలి మోడల్స్, నూతన సాంకేతిక పరిజ్ఞానం వృద్ధుల సంరక్షణలో ఒక కీలకమైన పాత్రను పోషిస్తాయని నిపుణులు తెలిపారు.

ఈ సదస్సు ముగిసిన తర్వాత, నిపుణులు మరియు నాయకులు జాతీయ విధానాలను అమలు చేయడానికి, శ్రేష్ఠ శిక్షణ మరియు సామాజిక భాగ్యతను పెంపొందించడానికి సంయుక్త ప్రయత్నం చేయాలని తీర్మానించారు. ఫోకా సింగ్ వంటి జీవన ఉదాహరణలు మానసిక శక్తి, ఆరోగ్యం మరియు ఆశావాదం ఒకటి ఒకటిగా సంస్కృతిని మార్చేలా ప్రభావం చూపాయని, దీనిని ప్రతిభావంతంగా ప్రతిష్టించాలని వారు సూచించారు.

## 2025లో వారంగల్‌లో స్విగ్గీ చికెన్ బిర్యానీ నుంచి ఇడ్లి వరకు

2025లో, భారతదేశంలోని వారంగల్ నగరంలో ఆహార అలవాట్లు కీలకమైన మార్పులను చూసినట్టు, "హౌ ఇండియా స్విగ్గీడ్" నివేదిక గమనిస్తుంది. ఈ నివేదిక ప్రకారం, నగరంలోని వాస్తవ ఆహార గుర్తింపులో కొన్ని క్లాసిక్ డిషెస్ మరియు ప్రతి రోజు సంస్కృతి కష్టంగా నిలిచాయి. చికెన్ బిర్యానీ 4.46 లక్షల ఆర్డర్లతో నగరంలో అత్యధికంగా ఆర్డర్ చేయబడింది, ఇది రోజుకు సగటున 1222 ప్లేట్లు ఆర్డర్ చేయబడుతున్నట్లు సూచిస్తుంది. వెజ్ దోసా, ఇడ్లి మరియు వెజ్ బిర్యానీ వంటి మరిన్ని డిషెస్ కూడా ప్రజల మద్దతు పొందాయి.

ఒక వినియోగదారుడు 13,778 రూపాయలు విలువైన ఆర్డర్ చేసినట్లు, ఇందులో 37 ప్లేట్ల ఆఫ్గానీ మటన్ బిర్యానీ, చికెన్ టిక్కా మసాలా



మరియు చికెన్ షావర్మా వంటి ప్రాంతీయ ప్రత్యేకతలు ఉన్నాయి. వారం రోజుల లేట్ నైట్ బింజింగ్ కూడా పెరిగింది, ఒకే ఒక్క రాత్రిలో బిర్యానీ మరియు చికెన్ షావర్మా అత్యధికంగా ఆర్డర్ చేసినట్లు తెలుస్తోంది. డార్క్ చాకొలేట్‌స్తోం అత్యధికంగా ఆర్డర్ చేయబడిన డెజర్ట్‌గా నిలిచింది, అనంతరం చాకొలేట్ కేక్ మరియు చాకొలేట్

వాఫిల్ ఉంటాయి. వారంగల్ లో ఉదయం అలవాట్లు క్లాసిక్‌గా కొనసాగాయి. ఇడ్లి ప్రతి ఉదయం 200 ప్లేట్లకు పైగా ఆర్డర్ చేయబడింది, అదే సమయంలో వెజ్ దోసా, వడా మరియు బోండా కూడా ప్రజల మధ్య ప్రాచుర్యం పొందాయి. స్నాక్ టైమ్ (3 - 7 సాయంత్రం) లో చికెన్ బిర్యానీ, చికెన్ బర్గర్, చికెన్ షావర్మా మరియు చికెన్ పిజ్జా ఎక్కువగా ఆర్డర్ చేయబడ్డాయి. రాత్రి సమయమే నగరంలో అత్యధిక ఆర్డర్లు ఉన్న సమయంగా నిలిచింది. అంతేకాకుండా, 99 స్టోర్ ఆర్డర్లలో కూడా చికెన్ బిర్యానీ ప్రజలకు అత్యంత ఇష్టమైన ఆహారంగా నిలిచింది. చికెన్ నగెట్లు, చికెన్ ఫ్రైడ్ రైస్ మరియు మటన్ బిర్యానీ కూడా అత్యధికంగా ఆర్డర్ చేయబడిన డిషెస్‌గా ఉన్నాయి.

## జియోబ్లాక్‌రాక్ వ్యక్తిగతీకరించిన పెట్టుబడి సలహాలు ప్రారంభం




జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు బ్లాక్‌రాక్ కలిసి 'జియోబ్లాక్‌రాక్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్' సంస్థను స్థాపించి, భారతీయులకు వ్యక్తిగతీకరించిన డిజిటల్ పెట్టుబడి సలహాలను అందించే కొత్త సేవను ప్రారంభించింది. ఈ సేవ, దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండి, ప్రతి వ్యక్తి యొక్క పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ అభిరుచులకు అనుగుణంగా సలహాలను అందిస్తుంది. బ్లాక్‌రాక్ యొక్క అల్లాడిన్ సాంకేతికత ఆధారంగా, ఈ సేవలు సరళమైన, సరసమైన ధరల్లో అందించబడతాయి. ₹10,000తో పెట్టుబడి ప్రారంభించవచ్చు, మరియు ఈ సేవ మొదటి మూడు నెలల పాటు ఉచితంగా అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త ప్రాజెక్ట్, భారతదేశంలో ఆర్థిక స్వావలంబనను పెంచి, ప్రజలను తెలివైన పెట్టుబడిదారులుగా మారుస్తోంది.

## ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్-హోండాతో భాగస్వామ్యం



ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియాతో భాగస్వామ్యం కుదుర్చుకుని, భారతదేశంలో ద్విచక్ర వాహనాల కోసం సౌకర్యవంతమైన, వేగవంతమైన ఫైనాన్సింగ్ ఎంపికలను వినియోగదారులకు అందించడానికి నూతన డిజిటల్ సేవలను ప్రారంభించింది. ఈ భాగస్వామ్యం ద్వారా, వినియోగదారులు హోండా ద్విచక్ర వాహనాలను సులభంగా కొనుగోలు చేయగలుగుతారు, పేపర్‌లెస్ ప్రక్రియతో అర్హత నిర్ధారణ మరియు ఆన్‌లైన్ రియల్ టైమ్ ట్రాకింగ్ తో. అలాగే, ఈ సేవలు సరసమైన ధరలతో, ఆకర్షణీయమైన ప్రమోషన్లతో, కస్టమర్లకు ప్రత్యేకంగా అనుగుణంగా రూపొందించబడ్డాయి. ఈ సమగ్ర కార్యాచరణ వ్యవస్థ ద్వారా, ఇరు సంస్థలు భాగస్వామ్య ప్రభావాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లి, వినియోగదారుల కేంద్రితంగా ఉండే, స్థిరమైన మరియు సమర్థవంతమైన ఫైనాన్సింగ్ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## ఎంజి సైబర్‌స్టర్: 2025లో భారతదేశం టాప్ స్పోర్ట్స్ కారు



జేఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ప్రకటించిన ప్రకారం, ఎంజి సైబర్‌స్టర్ 2025లో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన స్పోర్ట్స్ కారు గా అవతరించింది. 6 నెలల్లో 500కు పైగా యూనిట్ల విక్రయాలతో, ఎంజి సెలెక్ట్ బ్రాండ్ భారతదేశంలో లగ్జరీ ఈవీ విభాగంలో రెండవ స్థానాన్ని ఆక్రమించింది. ఎంజి సైబర్‌స్టర్‌కు భారీ డిమాండ్‌ను స్పందించేందుకు, ఎంజి సెలెక్ట్ తాజాగా "ఐరిస్ సియాన్" అనే ప్రత్యేక షేడ్‌ను ప్రవేశపెట్టింది, ఇది సైబర్‌స్టర్ డిజైన్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చింది. అలాగే, ఎంజి ఎం9 మరియు ప్రెసిడెన్షియల్ లిమోజిన్ కూడా అగ్రస్థానంలో నిలిచాయి. ఎంజి సెలెక్ట్ లక్ష్యంగా కస్టమర్ అనుభవాన్ని మరింత పటిష్టంగా చేయడమే కొనసాగిస్తోంది, లగ్జరీ ఈవీ భాగాలను మారుతున్న అభిరుచులకు అనుగుణంగా మరింత విలువైన అనుభవాలను అందించేందుకు.

## బోయింగ్ బియుఐఎల్డి కార్యక్రమం: ఐదు సంవత్సరాల తర్వాత



బోయింగ్ కంపెనీ 2025-26 సంవత్సరానికి గాను తన బోయింగ్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ (బియుఐఎల్డి) కార్యక్రమం ఐదవ ఎడిషన్ కోసం అర్హులైన దరఖాస్తులను ఆహ్వానించింది. 2019లో ప్రారంభమైన ఈ కార్యక్రమం, భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు మరియు ప్రారంభ స్టార్టప్‌ల ప్రతిపాదించే ఆవిష్కరణలను మార్కెట్‌కి తీసుకురావడంలో సహాయపడుతుంది. ఈ కార్యక్రమం, సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అనుభవం మరియు పెట్టుబడిదారులతో పటిష్టమైన సహకారాన్ని అందించి, ఆవిష్కరణలను మరింత పరిపక్వతకు తీసుకువెళ్లే వాణిజ్య రూపంలో మరింత సమర్థంగా అభివృద్ధి చేయడానికి అనువుగా మారింది. బోయింగ్, ఐఐటీ ముంబై, ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ గాంధీనగర్, ఐఐటీ మద్రాస్, ఐఐఎస్సీ బెంగళూరు, టి-హబ్ హైదరాబాద్, మరియు కేటీ బియవేన్సర్ వంటి సంస్థలతో కలిసి, ఈ బియుఐఎల్డి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ ఏడాది, 2026 జూలైలో ఆఖరి దొరవగా, విజేతలకు ₹10 లక్షల గ్రాంటు లభించనుంది.

## మెర్సిడెస్-బెంజ్ రైపూర్‌లో లగ్జరీ షోరూమ్ ప్రారంభం



మెర్సిడెస్-బెంజ్ భారతదేశంలో తన ప్రగతిని మరింత బలోపేతం చేస్తూ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రైపూర్‌లో సిటీ స్టార్ అనే కొత్త లగ్జరీ షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ షోరూమ్ రైపూర్‌లోని తొలి "మైబ్యాక్ కార్నర్" ను ప్రదర్శిస్తోంది, ఇది అత్యుత్తమ వాహనాలపై ప్రత్యేక దృష్టిని పెంచి, కస్టమర్లకు అనుకూలీకరించిన అనుభవాన్ని అందిస్తోంది. ఈ షోరూమ్ 5,300 చదరపు అంగుళాల విస్తీర్ణంతో, 3,500 చదరపు అంగుళాల ప్రదర్శన ప్రాంతంతో రూపొందించబడింది. ఇది టాప్-ఎండ్ వాహనాల కోసం ప్రత్యేక లాంజ్, ప్రైవేట్ మరియు సెమీ-ప్రైవేట్ కన్సల్టేషన్ ప్రాంతాలు, ఒక హ్యాండోవర్ బే మరియు మెర్సిడెస్-బెంజ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ కోసం 120 ఏబీ ఫాస్ట్ ఛార్జర్ తో అమర్చబడింది. ఈ షోరూమ్ రైపూర్‌లోని ప్రధాన వాణిజ్య కేంద్రానికి సమీపంగా ఉంది, ఇది భవిష్యత్తులో లగ్జరీ వాహనాలను కోరుకునే కస్టమర్లకు మెర్సిడెస్-బెంజ్ యొక్క అత్యుత్తమ బ్రాండ్ ప్రాముఖ్యతను మరింత సమీపం తీసుకువస్తుంది. 2026లో 12 కొత్త ఉత్పత్తులు మరియు 20 కొత్త డీలర్‌షిప్‌లను ప్రారంభించడానికి కంపెనీ ప్రయత్నిస్తోంది.

## జియోస్టార్ గ్రూప్: స్టీఫన్ బుగాజ్ నియామకం




జియోస్టార్ గ్రూప్ 2026 ఫిబ్రవరి 3న ఎమి అవార్డ్ విజేత స్టీఫన్ బుగాజ్‌ను జెనఎఐ కంటెంట్ ఓ టెక్నాలజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించుకున్నట్లు ప్రకటించింది. ఈ నియామకం, ఏఐ ఆధారిత తదుపరి తరం అనుభవాలను సృష్టించే తమ దృష్టిని వేగంగా అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. బుగాజ్ గతంలో జెన్ఏఐ ఎంటర్‌టైన్‌మెంట్‌లో క్రియేటివ్ ఆఫీసర్‌గా పనిచేసే సమయంలో భారీగా ఇంటరాక్టివ్ లైవ్ ఈవెంట్ (మైలు) ఫార్మాట్‌ను అభివృద్ధి చేసి, స్ట్రీమింగ్, గేమింగ్, ప్రత్యక్ష ప్రేక్షకుల పాల్గొనడాన్ని కలిపి, ఒక కొత్త అనుభవాన్ని సృష్టించారు. 30 సంవత్సరాల అనుభవం గల బుగాజ్, పిక్సార్, లిటిల్ గేమ్స్, హాన్సన్ రోబోటిక్స్ వంటి ప్రముఖ సంస్థల్లో కీలక టెక్నాలజీ మరియు క్రియేటివ్ నాయకత్వం వహించారు. జియోస్టార్ గ్రూప్ ఇప్పటికే ఏఐ ఆధారిత ఫీచర్లను, సంభాషణ ఇంటర్ఫేస్‌లు, రెండవ-స్క్రీన్ ఎంగేజ్మెంట్, ఏఐ సహాయక కంటెంట్ సృష్టిల్లో వంటి వాటిని అమలు చేస్తోంది. బుగాజ్ చేరికతో, డిజిటల్-ఫస్ట్ ప్రేక్షకుల అనుకూలంగా తదుపరి తరం అనుభవాలు మరియు ఇంటరాక్టివ్ ఫార్మాట్లలో ప్రగతి మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.

## క్లాసిక్ లెజెండ్స్: నేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం



క్లాసిక్ లెజెండ్స్, తన సాంకేతిక సామర్థ్యాన్ని మరియు సేవా విశిష్టతను బలపరచడానికి, ఇండోరిలోని పీతాంపూర్ ప్లాంట్‌లో అధునాతన నేషనల్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సెంటర్, రియల్-వరల్డ్ డయాగ్నోస్టిక్స్, భద్రతతో మరియు మరమ్మతుల పద్ధతులు మరియు సరైన నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టి, డీలర్‌షిప్‌లలో పనిచేసే సాంకేతిక నిపుణుల కోసం అభివృద్ధి చేయబడింది. ఇది సేవా నాణ్యతను స్థిరపరచడం మరియు ఆఫ్టర్-సేల్ అనుభవాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. క్లాసిక్ లెజెండ్స్ సహ-సంస్థాపకుడు అనుపమ్ థరేజా పేర్కొన్నట్లు, ఈ కేంద్రం జావా, యెజ్డీ మరియు బీఎస్ఏ బైక్ వినియోగదారులకు స్థిరమైన మరియు అధిక నాణ్యత గల యజమాన్య అనుభవాన్ని అందించడంలో సహాయపడుతుంది. సాంకేతిక నైపుణ్యాన్ని పెంచేందుకు, ఆధునిక ప్రదర్శన గదులు, క్లాసులు, ఇంజిన్, విద్యుత్ మరియు మెరుగైన ట్రబుల్షూటింగ్ ల్యాబ్‌లతో పాటు నూతన డయాగ్నోస్టిక్ ఉపకరణాలు, ప్రత్యేక సేవా సాధనాలు అందుబాటులో ఉన్నాయి. 1 నుండి 3 వరకు అన్ని స్థాయిల కవర్ చేస్తూ, ఈ కేంద్రం ఉన్నత నైపుణ్యాల ప్రోగ్రామ్‌లను ప్రోత్సహించి, సాంకేతిక సామర్థ్యాన్ని పెంచుతుంది.






# సహనమే గెలిపించింది

● అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ప్రధాని వ్యాఖ్యలు ● ఎన్డీఏ సమావేశంలో మాట్లాడిన ప్రధాని మోడీ
● ఒప్పందం కుదరడంతో ప్రధాని మోడీని సత్కరించిన కేంద్రమంత్రులు, ఎంపీలు

న్యూఢిల్లీ : భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని ఈ శతాబ్దపు అతి పెద్ద ఈవెంట్గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఆ ఒప్పందం ప్రపంచ వేదికపై భారత్కు పెరుగుతున్న ప్రభావాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. మంగళవారం ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ మేరకు పలు వ్యాఖ్యలు చేశారు.

'భారత్ ఇప్పుడు ప్రపంచ వ్యవహారాల్లో కీలక శక్తిగా ఎదుగుతోంది. గ్లోబల్ సమతుల్యతను కాపాడడంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. భారత్ ప్రపంచ వేదికపై నిర్ణయాత్మక శక్తిగా ఎదగడం ఈ శతాబ్దపు అతిపెద్ద ఈవెంట్. ట్రంప్ విధించిన సుంకాలపై ప్రజలు మమ్మల్ని విమర్శించారు. అయినా సహనంతో ఉన్నాం. అదే ఇప్పుడు గెలిపించింది. ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించింది. వాణిజ్య చర్చల పట్ల ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనం. ఇది భారత ఎగుమతులు, పెట్టుబడులు, పరిశ్రమలకు కొత్త అవకాశాలు తెస్తుంది' అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

రాబోయే 25 ఏళ్ల దృష్టితో బడ్జెట్ 2026 రూపొందించాం : ప్రధాని మోదీ కేంద్ర బడ్జెట్ 2026ను రాబోయే 25 సంవత్సరాల దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ ఉద్దేశాలు, దీర్ఘకాలిక లక్ష్యాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని ఎన్డీఏ ఎంపీలకు ప్రధాని సూచించారు. బడ్జెట్లోని ప్రాధాన్యాంశాలను సాధారణ ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ఎంపీల బాధ్యత అని ఆయన అన్నారు.

'దేశవ్యాప్తంగా ఎన్డీఏ బలపడుతోంది' : దేశవ్యాప్తంగా అనేక చిన్న పార్టీలూ ఎన్డీఏతో చేతులు కలుపుతున్నాయని ప్రధాని చెప్పారు. ఇప్పుడు ఎన్డీఏతో కలిసిన పార్టీల సంఖ్య 50 శాతానికి మించిపోయిందని అన్నారు. ఇది దేశంలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా ఎన్డీఏ రాజకీయ దృక్పథానికి పెరుగుతున్న ఆదరణను చూపిస్తోందని పేర్కొన్నారు.

9 ఎఫ్టీఏలు, 39 దేశాలతో ఒప్పందాలు: కిరణ్ రిజిజు ఇటీవలే భారత్ తొమ్మిది వాణిజ్య ఒప్పందాలు పూర్తి చేసిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ప్రధాని నాయకత్వంలో చారిత్రక వాణిజ్య ఒప్పందాలు కుదిరాయని అన్నారు. 39 అభివృద్ధి చెందిన దేశాలతో ఎఫ్టీఏలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇది దేశానికి చారిత్రక ఘట్టమని చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలకు భారత్ కు ప్రాధాన్యం ఇస్తున్నాయన్న చెప్పడానికి అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం ఒక ఉదాహరణ అని తెలిపారు. తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ తమపై తప్పుడు ప్రచారాలు చేస్తోందని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు భారత్ –అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదరడంతో ప్రధాని నరేంద్ర మోదీని కేంద్రమంత్రులు, ఎంపీలు సత్కరించారు. ప్రధాని మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో బీజేపీ, టీడీపీ, జేడీయూ, ఎల్జేపీఆర్ శివసేన, జేడీఎస్ సహా ఎన్డీఏలోని ఇతర పార్టీల ఎంపీలు హాజరయ్యారు. రాజకీయం, పాలనాపరమైన అంశాలు సహా బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధాని, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ట్రూత్ సోషల్లో భారత్––అమెరికా ట్రేడ్ డీల్ను ప్రకటించారు. ప్రధాని మోదీతో ఫోన్లో చర్చలు జరిపిన ట్రంప్, వాణిజ్య భారత్తో వాణిజ్య ఒప్పందానికి అంగీకారం తెలిపినట్లు సోషల్ మీడియాలో ప్రకటించారు. భారత్పై విధించిన ప్రతీకార సుంకాలను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ భారీ స్థాయిలో అమెరికా ఎనర్జీ, టెక్నాలజీ, వ్యవసాయ ఉత్పత్తులు, బొగ్గు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఆగస్టు 2025లో అమెరికా భారత్పై 50శాతం సుంకాలు విధించింది.

# అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం

● ఒప్పందానికి అంగీకరించిన ఇరు దేశాలు ● దీర్ఘకాలిక వైఖరికి భారత్ కట్టుబడి ఉంటుందన్న ప్రభుత్వ వర్గాలు
● రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదని ప్రభుత్వం స్పష్టీకరణ ● వెనిజువెలా నుంచి ముడి చమురు కొనుగోలు చేయనున్నట్లు ప్రకటన ● వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి అత్యంత సున్నిత రంగాలను కాపాడే ప్రయత్నం



న్యూఢిల్లీ : అమెరికాతో కుదిరిన అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంలో భారత రైతుల ప్రయోజనాలకు ఎలాంటి ముప్పు లేదని, వారి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తేల్చిచెప్పాయి. వ్యవసాయం, పాడి పరిశ్రమ వంటి అత్యంత సున్నితమైన రంగాలను విదేశీ ప్రభావం నుంచి కాపాడేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశాయి. అదే సమయంలో దేశ ఇంధన అవసరాల కోసం వెనిజువెలా నుంచి ముడి చమురును కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించాయి. ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య జరిగిన చర్చల అనంతరం వెలువడిన ఈ ఒప్పందంపై వస్తున్న సందేహాలకు ప్రభుత్వ వర్గాలు మంగళవారం పూర్తి వివరణ ఇచ్చాయి.

రైతులే మాకు ముఖ్యం : అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్యం అంటే భారతీయ రైతులు నష్టపోతారనే ఆందోళన ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టతనిచ్చాయి. "మా చర్చల్లో ప్రధాన అజెండా రైతుల రక్షణే. వ్యవసాయం, డెయిరీ రంగాలు భారత్కు గుండెకాయ లాంటివి. ఈ రంగాల్లోకి విదేశీ ఉత్పత్తులను ఇష్టారీతిన అనుమతించం. 'కీ ప్రొటెక్షన్స్' విషయంలో ఎక్కడా తగ్గలేదు. మార్కెట్ విస్తరణ జరుగుతున్నా, దేశీయ రైతుల ప్రయోజనాలకు రక్షణ కవచం ఉంటుంది" అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు భరోసా ఇచ్చాయి.

వెనిజువెలా ఆయిల్ ఎందుకు?

ఇంధన సరఫరా విషయంలో భారత్ తన విదేశాంగ విధానానికి కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. "మేము చమురు ఎక్కడి నుంచి కొనాలనేది ఆయా మార్కెట్ రేట్లపై ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ ఆంక్షలు లేని ఏ దేశం నుంచైనా మేము ఆయిల్ కొంటాం. గతంలో వెనిజువెలాపై ఆంక్షలు ఉన్నాయి కాబట్టి కొనలేదు. ఇప్పుడు ఆంక్షలు తొలగిపోయాయి. కాబట్టి కచ్చితంగా కొంటాం" అని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టం చేశారు.

ట్రంప్ మాస్టర్ ప్లాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా దీనిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూడు రోజుల క్రితం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "మేము ఒక డీల్ కుదుర్చుకున్నాం. భారత్ ఇకపై వెనిజువెలా నుంచి ఆయిల్ కొంటుంది. ఈ కాన్సెప్ట్తో ఒప్పందం జరిగింది" అని ఆయన వెల్లడించారు. అటు రష్యాను దెబ్బకొట్టడానికి, వెనిజువెలాను దగ్గర చేసుకోవడానికి ట్రంప్ ఈ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, భారత్పై విధించిన టారిఫ్లను కూడా ట్రంప్ ఎత్తేశారు. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ తర్వాత ట్రంప్ ఈ గుడ్ న్యూస్ చెప్పారు. భారతీయ వస్తువులపై ఇప్పటివరకు ఉన్న 50శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. ఇది భారత ఎగుమతిదారులకు పెద్ద ఊరట. పరస్పర సుంకాల తగ్గింపు ద్వారా ఇరు దేశాలకు మేలు జరుగుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

సంబంధాలు మళ్లీ పట్టాలెక్కాయి : గత ఏడాది కాలంగా భారత్–అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. భారత్ రష్యా నుంచి ఆయిల్ కొనడంపై ట్రంప్ ఆగ్రహంతో ఉన్నారు. భారత్పై ప్రతీకారంగా భారత వస్తువులపై 50 శాతం వరకు సుంకాలు విధించారు. ఇది దశాబ్ద కాలంలోనే అత్యంత గడ్డు పరిస్థితి. కానీ తాజా ఒప్పందంతో ఆ మబ్బులన్నీ విడిపోయాయి. వ్యూహాత్మక, ఆర్థిక సహకారం మళ్లీ బలపడింది. ఈ ఒప్పందం ద్వారా భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.45 లక్షల కోట్లు) చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశీయ ప్రాధాన్యతలను కాపాడుకుంటూనే, అమెరికాతో బంధాన్ని పెనవేసుకోవడమే ఈ ఒప్పందం సారాంశం అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో ఈ ఒప్పందం అమలుకు సంబంధించిన పూర్తి విధివిధానాలు వెల్లడికానున్నట్లు అధికారులు తెలిపారు.

# భారత్ అమెరికా ట్రేడ్ డీల్

● వ్యాపార వర్గాల్లో జోష్ ● పలు రంగాలకు పెరగనున్న ఆర్థిక ప్రయోజనాలు ● పెరగనున్న ఉద్యోగ అవకాశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి భారత్ అమెరికా మధ్య కుదిరిన తాజా ట్రేడ్ డీల్ ఆంధ్రప్రదేశ్కు ఆర్థికంగా కీలక మలుపుగా మారనుంది. ఈ ఒప్పందంతో అమెరికా మార్కెట్లో భారత ఉత్పత్తులపై టారిఫ్‌లు తగ్గడం వల్ల రాష్ట్రం నుంచి ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, టెక్స్టైల్, ఇంజనీరింగ్, రసాయన రంగాలకు ఈ డీల్ పెద్ద ఊతంగా మారనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే సముద్ర ఆహార ఎగుమతుల్లో అగ్రస్థానంలో ఉంది. ట్రేడ్ డీల్ కారణంగా అమెరికాలో శ్రింప్, చేపలు వంటి ఉత్పత్తులకు డిమాండ్ పెరిగే అవకాశముంది. దీనివల్ల మత్స్యకారులకు, ఆక్వా రైతులకు ఆదాయం పెరగడంతో పాటు ప్రాసెసింగ్ యూనిట్లకు కొత్త ఆర్డర్లు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. అదే సమయంలో రాష్ట్రంలోని కోల్డ్ స్టోరేజ్‌లు, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు కూడా మరింత చురుగ్గా మారనున్నాయి. టెక్స్టైల్ మరియు గార్మెంట్ రంగాల్లో ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఈ ఒప్పందం కొత్త మార్కెట్‌ను తెరుస్తోంది. అమెరికా నుంచి వచ్చే ఆర్డర్లతో మీవీజులకు పనిభారం పెరిగి, ఉపాధి అవకాశాలు కూడా విస్తరించే అవకాశముంది. ఇంజనీరింగ్ ఉత్పత్తులు, ఆటో భాగాలు, మెషినరీ తయారీ రంగాల్లోనూ రాష్ట్ర పరిశ్రమలకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు లభించనున్నాయి. రసాయనాలు, ఫార్మా, సముద్ర ఆధారిత ఉత్పత్తుల ఎగుమతులు పెరగడంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విదేశీ మారక ద్రవ్య ప్రవాహం పెరుగుతుందని అంచనా. దీని ప్రభావంతో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలు కూడా బలపడతాయి. ఎగుమతుల ఆధారిత పరిశ్రమలకు రుణ సదుపాయాలు పెరగడం వల్ల కొత్త పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చే అవకాశముంది. ట్రేడ్ డీల్ వల్ల 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి బలం చేకూరడంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో తయారీ రంగ అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది. అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే పరిస్థితి ఏర్పడుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. దీని ఫలితంగా యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగి, రాష్ట్ర ఆర్థిక వృద్ధి మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది.



# లోక్‌సభలో గందరగోళం

● కాగితాలు చించి విసిరిన విపక్ష సభ్యులు ● రాహుల్ గాంధీ నేతృత్వంలో ఆందోళన ● స్పీకర్ చైర్‌పై పత్రాలు విసిరిన ఎంపీలు ● 8 మంది ఎంపీలు సస్పెండ్ ● మిగిలిన బడ్జెట్ సెషన్ మొత్తం సభ నుంచి వేటు

న్యూఢిల్లీ : లోక్సభలో మరోసారి తీవ్ర గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల ఆందోళనలతో సభ కార్యకలాపాలు మంగళవారం పూర్తిగా స్థంభించాయి. స్పీకర్ చైర్పై నిరసన వ్యక్తం చేస్తూ కొందరు సభ్యులు కాగితాలు చించి విసరడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆ ఘటనపై కఠినంగా స్పందించిన స్పీకర్ మొత్తం బడ్జెట్ సమావేశాల కాలానికి ఎనిమిది విపక్ష సభ్యులను సస్పెండ్ చేశారు.

మంగళవారం మధ్యాహ్నం పలు సార్లు వాయిదాల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు సభ మళ్లీ సమావేశమైంది. ఆ సమయంలో చైర్లో ఉన్న ఎంపీ దిలీప్ సైకియా సభను ప్రారంభించగానే విపక్ష సభ్యులు నిరసనలు చేపట్టారు. నినాదాలు చేస్తూ వెల్లోకి దూసుకెళ్లిన కొందరు సభ్యులు పత్రాలు చించి స్పీకర్ వైపు విసరడం కలకలం రేపింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించినందుకు ఎనిమిది మంది కాంగ్రెస్ సభ్యులను గుర్తించారు. సస్పెండ్ అయిన వారిలో ఎంపీలు హిబీ ఈడెన్, అమరీందర్ సింగ్, రాజా వారింగ్, మాణికం ఠాగూర్, గుర్జీత్ సింగ్, కిరణ్కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు. వీరిపై మిగిలిన బడ్జెట్ సమావేశాల కాలానికి సస్పెన్షన్ విధించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. అనంతరం తీవ్ర గందరగోళం కొనసాగడంతో లోక్సభ బుధవారానికి వాయిదా పడింది.

పార్లమెంట్ వెలుపల నిరసన : మరోవైపు, ఎంపీల సస్పెన్షన్పై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో పార్టీ ఎంపీలు పార్లమెంట్ భవనం వెలుపల నిరసన వ్యక్తం చేశారు. అవన్నీ ప్రజాస్వామ్య హక్కులను హరించే చర్యలని తెలిపారు. విపక్ష స్వరాన్ని అణిచివేస్తున్నారని వారు ఆరోపించారు. సభ్యులను సస్పెండ్ చేయడం అన్యాయమని, వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పోరాటం చేస్తాం: సస్పెండ్ అయిన ఈడెన్ లోక్సభ నుంచి సస్పెండ్ అయిన తర్వాత హిబీ ఈడెన్ మాట్లాడుతూ, "ప్రతిపక్ష నాయకుడు పార్లమెంటు లోపల ఎందుకు మాట్లాడలేకపోతున్నారో స్పష్టంగా చెప్పారు. దానికి కారణం ప్రధానమంత్రి అమెరికా ముందు లొంగిపోయిన తీరు, వాణిజ్య ఒప్పందం కుదిరిన విధానం, ఆ ఒప్పందంలో జరిగిన అక్రమాలే. ఎప్స్టీన్ విషయం పార్లమెంటులో చర్చించాల్సిన అంశం, కానీ ఈ విషయాలేవీ చర్చించడం లేదు. మేం సభ లోపల, వెలుపల మా నిరసనను కొనసాగిస్తాం. మా ఎనిమిది మంది ఎంపీలను సస్పెండ్ చేశారు, కానీ మేం పార్లమెంటు లోపల, వెలుపల మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని తెలిపారు. అయితే లోక్సభలో గందరగోళానికి కారణంగా భారత్– చైనా సరిహద్దు ఘర్షణలకు సంబంధించిన అంశం నిలిచింది. 2020లో జరిగిన భారత్– చైనా ఘర్షణలపై మాజీ ఆర్మీ చీఫ్ నరవణె రాసిన ప్రచురితం కాని పుస్తకంలోని కొన్ని విషయాలను సభలో ప్రస్తావించాలని రాహుల్ గాంధీ ప్రయత్నించారు. అయితే అవి అధికారికంగా వెలువడని సమాచారమని పేర్కొంటూ స్పీకర్ అనుమతి ఇవ్వలేదు. దీంతో కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసనలు ప్రారంభించారు.

రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ప్రభుత్వం కీలక జాతీయ భద్రతా అంశాలపై చర్చకు భయపడుతోందని ఆరోపించారు. సైన్యానికి సంబంధించిన విషయాలపై పారదర్శకత ఉండాలని, పార్లమెంట్లో చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని అన్నారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడమే కాకుండా సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. మరోవైపు అధికార పక్షం మాత్రం విపక్షంపై మండిపడింది. సభా నియమాలను పాటించకుండా, అల్లరి సృష్టించడం సమంజసం కాదని పేర్కొంది. సభా కార్యకలాపాలను అడ్డుకోవడం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆటంకమని వ్యాఖ్యానించింది. చర్చలు జరపడానికి సభ ఉందని, హింసాత్మక చర్యలు సరైన మార్గం కాదని తెలిపింది. ఇటీవల కాలంలో లోక్సభ, రాజ్యసభల్లో తరచూ జరుగుతున్న నిరసనలతో సభా సమయం వృథా అవుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. బడ్జెట్ సమావేశాల కీలక దశలో పలు ఘటనలు జరగడం గమనార్హం.

రాజ్యాంగాన్ని పాటించలేకపోతే

# భారత్‌ను వీడండి

● వాట్సాప్, మెటాకు సుప్రీంకోర్టు వార్నింగ్
● పౌరుల గోప్యతపై సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
● భారత ప్రజల హక్కులను కాపాడే విషయంలో రాజీపడేది లేదని స్పష్టీకరణ




న్యూఢిల్లీ : భారత రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలని ప్రఖ్యాత సోషల్ మీడియా కంపెనీలు వాట్సాప్, మెటాలకు సుప్రీంకోర్టు హితవు పలికింది. భారత ప్రజల గోప్యతా (ప్రైవసీ) హక్కును కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ తాము రాజీపడేది లేదని దేశ సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. దేశంలోని కోట్లాది పేద, నిరక్షరాస్య ప్రజలకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా అని వాట్సాప్, మెటాలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. పేద మహిళ, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే నిరుపేద వ్యక్తి, ఎవరైనా తమిళం మాత్రమే మాట్లాడే వ్యక్తి లాంటి వాళ్లకు మీ ప్రైవసీ పాలసీలు అర్థమవుతాయా అని సోషల్ మీడియా కంపెనీలను సుప్రీంకోర్టు బెంచ్ నిలదీసింది. కొన్నిసార్లయితే తమలాంటి వ్యక్తులే ఆ పాలసీలను అర్థం చేసుకోలేక సతమతం అవుతుంటారని ధర్మాసనం పేర్కొంది. 2024 నవంబరు 18న వాట్సాప్ నిర్వాహక కంపెనీ మెటాపై రూ.213.14 కోట్ల జరిమానాను కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించింది. వాట్సాప్ యూజర్ల సమాచారాన్ని అడ్వర్టయిజ్మెంట్ కంపెనీలకు షేర్ చేసే ప్రక్రియపైనా ఐదేళ్ల నిషేధాన్ని విధించింది. "వాడితే వాడండి, లేదంటే వదిలేయండి" అన్నట్టుగా వాట్సాప్ ప్రైవసీ పాలసీ ఉందని సీసీఐ వ్యాఖ్యానించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వాట్సాప్, మెటా అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశాయి. మంగళవారం వీటిపై విచారణ నిర్వహించే క్రమంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తాజా వ్యాఖ్యలు చేసింది.

ఆప్ట్ ఔట్ గురించి మాలాంటి వాళ్లకే తెలియదు : భారత ప్రభుత్వ సంస్థ సీసీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, వాట్సాప్, మెటా కంపెనీల తరఫు న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, అఖిల్ సిబల్ వాదనలు వినిపించారు. నిలిపివేయండి (ఆప్ట్ ఔట్) అనే ప్రస్తావన తమ ప్రైవసీ పాలసీలో ఉందని, అలాంటప్పుడు యూజర్ల సమాచారాన్ని తాము వాణిజ్య ప్రకటనల సంస్థలకు బదిలీ చేయడంపై అభ్యంతరం ఎందుకని వాట్సాప్ తరఫు న్యాయవాదులు వాదించారు. ఆప్ట్ ఔట్ లాంటి ఆప్షన్ల గురించి తమలాంటి వాళ్లకే సరిగ్గా తెలియదని, ఎక్కడో బిహార్లోని మారుమూల పల్లెల్లో ఉండే భారతీయులకు ఎలా తెలుస్తుందని సుప్రీంకోర్టు బెంచ్ ప్రశ్నించింది. ప్రైవసీ పాలసీ మాటున భారతీయ వాట్సాప్ యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని చోరీ చేస్తున్నారని మండిపడింది. ఇలా జరగకుండా అడ్డుకుంటామని ధర్మాసనం తేల్చి చెప్పింది.

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యక్తిగత అనుభవం : ఈక్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తన వ్యక్తిగత అనుభవం ఒకటి చెప్పారు. "కొంతమంది వాట్సాప్ యూజర్లు, డాక్టర్లతో వాట్సాప్లో ప్రైవేట్ ఛాటింగ్ చేశారట. ఆ వెంటనే వాళ్లకు మెడిసిన్స్కు సంబంధించిన యాడ్స్ కనిపించడం మొదలైందట. ఈ లెక్కన యూజర్ల సమాచారాన్ని, ఆసక్తులను కూడా డబ్బుగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు" అని సీజేఐ పేర్కొన్నారు. వాట్సాప్ తరఫు న్యాయవాదులు స్పందిస్తూ, అన్ని వాట్సాప్ మెసేజ్లు ఎండ్ టు ఎండ్ ఎన్క్రిప్టెడ్గా ఉంటాయన్నారు. స్వయంగా వాట్సాప్ కంపెనీ కూడా వాటిని చూడలేదని స్పష్టం చేశారు.

యూజర్ల మెటా డేటా భద్రతకు మార్గదర్శకాలివ్వండి : సీసీఐ తరఫు న్యాయవాది తుషార్ మెహతా జోక్యం చేసుకుంటూ, యూజర్ల సమాచారాన్ని అడ్వర్టయిజ్మెంట్ కంపెనీలకు షేర్ చేసే విషయంలో వాట్సాప్, మెటాలు దోపిడీదారు వైఖరితో అన్యాయంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. యూజర్ల నుంచి నిర్దిష్ట అనుమతిని పొందకుండానే వారి వ్యక్తిగత యాక్టివిటీలు, ఆసక్తుల సమాచారాన్ని సోషల్ మీడియా కంపెనీలు అమ్ముకోకుండా నిరోధించాలని తుషార్ మెహతా కోరారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం ప్రకారం సోషల్ మీడియా యూజర్ల మెటా డేటా భద్రత కోసం నిర్దిష్ట మార్గదర్శకాలను ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విన్నవించారు.

మెటా డేటా భద్రతపై సూచనలివ్వండి.. కేంద్రానికి ఆదేశం :తుషార్ మెహతా వాదనతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఏకీభవిస్తూ రాజ్యాంగాన్ని పాటించలేకపోతే, దేశం విడిచి వెళ్లిపోవాలని వాట్సాప్, మెటాలను హెచ్చరించారు.

# దేశాన్ని అమెరికాకు అమ్మేశారు

● ట్రంప్ ఆంక్షలకు వణికిపోయిన ప్రధాని మోడీ ● ప్రజల కష్టార్జితాన్ని అమెరికాకు దోచిపెట్టిన ప్రధాని
● అమెరికాలో అదానీపై కేసు, ఎప్ స్టీన్ ఫైల్స్ కారణంగానే రాజీ ఫార్ములా
● అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ : అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రాజీపడ్డారని లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ ఆరోపించారు. ఈ ఒప్పందం ద్వారా రైతుల కష్టాన్ని, దేశాన్ని అమ్మేశారని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని అన్నదాతలు అర్థం చేసుకోవాలని రాహుల్ పిలుపునిచ్చారు. అదానీపై అమెరికాలో కేసు, ఎప్స్టీన్ ఫైల్స్ కారణంగానే ప్రధాని రాజీపడ్డారని విమర్శించారు. ఈ విషయాలు దేశ ప్రజలకు తెలియకుండా ఉండేందుకు లోక్సభలో తన ప్రసంగాన్ని అధికార పక్షం అడ్డుకుందని రాహుల్ ఆరోపించారు. భారత జాతీయ ప్రయోజనాల విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని దుయ్యబట్టారు. లోక్సభ నుంచి బయటకు వచ్చిన అనంతరం పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 4 నెలలుగా ఆగిపోయిన ఒప్పందం సాయంత్రానికి ఎలా జరిగిందని ప్రతిపక్ష రాహుల్గాంధీ ప్రశ్నించారు. ప్రధాని మోదీపై తీవ్రమైన ఒత్తిడి ఉందన్నారు. సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవటం ఇదే మొదటిసారి అని రాహుల్ అన్నారు."అమెరికా ఒత్తిడితో ప్రధాని మోదీ వణికిపోయారు. అమెరికాకు మోదీ మన దేశాన్ని అమ్మేశారు. నాలుగు నెలలుగా నిలిచిన ఒప్పందంపై అకస్మాత్తుగా సోమవారం రాత్రి మోదీ సంతకం చేశారు. సంతకం చేయాలని మోదీపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. అమెరికా ఒత్తిడితోనే ఒప్పందంపై మోదీ రాజీపడ్డారు. ప్రజల కష్టార్జితాన్ని మోదీ అమెరికాకు దోచిపెట్టారు. నరేంద్ర మోదీ ఇమేజ్ను వేలాది కోట్ల రూపాయలు వ్యయం చేసి తీర్చిదిద్దారు. అందుకే మన ప్రధాని రాజీపడాల్సి వచ్చింది. ఎవరు చేశారు? ఎలా చేశారు? అనేది దేశప్రజలు ఆలోచించాలి. కానీ చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగంపై మాట్లాడకుండా ప్రతిపక్ష నేతను అడ్డుకున్నారు. దేశ రైతుల కష్టాన్ని ఈ ఒప్పందంలో మోదీ అమ్మేశారు. కేవలం రైతులనే కాదు దేశాన్ని కూడా అమ్మేశారు. అందుకే నన్ను సభలో మాట్లాడనివ్వలేదు." అని లోక్సభలో ప్రతిపక్ష నేత ––రాహుల్గాంధీ, అన్నారు.

వాటి ఒత్తిడితోనే ప్రధాని రాజీపడ్డారు : "అదానీపై అమెరికాలో ఓ కేసు ఉంది. వాస్తవానికి ఆ కేసు మోదీపై పెట్టాల్సిన కేసు. వారు అదానీని టార్గెట్ చేయటంలేదు. వారు నరేంద్ర మోదీ ఆర్థిక నిర్మాణాన్ని టార్గెట్ చేశారు. రెండోది ఎప్స్టీన్ ఫైల్స్ అవి ఇంకా విడుదల కాలేదు. అమెరికా బయటపెట్టని ఎప్స్టీన్ ఫైల్స్లో చాలా విషయాలున్నాయి. ఎప్స్టీన్ ఫైల్స్ విషయంలో మోదీపై చాలా ఒత్తిడి ఉంది. వాటి ఒత్తిడితోనే ప్రధాని రాజీపడ్డారు. ప్రధాని అమెరికాకు ఎందుకు లొంగిపోయారన్నది ప్రజలు అర్థం చేసుకోవాలి." అని రాహుల్ గాంధీ ఆన్నారు.

రాహుల్ గాంధీ విమర్శలకు బీజేపీ కౌంటర్ బీ మరోవైపు వాణిజ్య ఒప్పందం విషయమై అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ తలొగ్గారన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలను అధికారపక్షం తిప్పికొట్టింది. కాంగ్రెస్ పార్టీ, ఇతర ప్రతిపక్షాలు దేశ ప్రయోజనాలకు అనుకూలమా?లేక వ్యతిరేకమా? చెప్పాలని బీజేపీ ఎంపీ, మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ డిమాండ్ చేశారు.

పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగిన ప్రతిపక్ష సభ్యులు : అంతకుముందు భారత ఆర్మీ మాజీ చీఫ్ ఎం.ఎం.నరవణె రాసిన ఆత్మకథలోని అంశాలపై లోక్సభలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం తనను మాట్లాడనివ్వడం లేదని రాహుల్ దుయ్యబట్టారు. చరిత్రలో మొదటిసారి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ఓ ప్రతిపక్ష నేతకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చెలరేగడంతో సభను కాసేపు వాయిదా వేయాల్సి వచ్చింది. ఆ తర్వాత కూడా సభ అదుపులోకి రాకపోవడంతో బుధవారానికి లోక్సభ వాయిదా పడింది. అనంతరం ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటు ఆవరణలో నిరసనకు దిగారు. ఈ ఆందోళనలో రాహుల్గాంధీ, ప్రియాంకగాంధీ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. సరెండర్ మోదీ, ఎప్స్టీన్ మోదీ, మోదీ–ట్రంప్ అంటూ నినాదాలు చేశారు.

# భారత్-అమెరికా ట్రేడ్ డీల్

● భారత భవిష్యత్తును మార్చే వాణిజ్య ఒప్పందం
● 140కోట్ల భారతీయులకు ఉపయుక్తంగా ఒప్పందం
● కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్



న్యూఢిల్లీ : అమెరికాతో వాణిజ్య ఒప్పందంతో భారత్కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. సోమవారం రాత్రి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో వాణిజ్య ఒప్పందం జరిగిందని 140 కోట్ల భారతీయులకు ఈ ట్రేడ్ డీల్ ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ డీల్ను భారత భవిష్యత్ మార్చే ఒప్పందాన్ని అభివర్ణించారు. వాణిజ్య ఒప్పందం విషయాన్ని పార్లమెంటులో చెప్పాలని చూసినా, రాహుల్ గాంధీ నేతృత్వంలో విపక్షాలు తీవ్ర నిరసన చేపట్టాయని చెప్పారు."భారత భవిష్యత్తును మార్చే వాణిజ్య ఒప్పందం జరిగింది. సోమవారం రాత్రి మోదీ నేతృత్వంలో వాణిజ్య ఒప్పందం జరిగింది.

## హెచ్-1బి వీసా రిజిస్ట్రేషన్ షెడ్యూల్ విడుదల!!




వాషింగ్టన్: అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే విదేశీ నిపుణుల కోసం ఇచ్చే హెచ్–1బి వీసా విధానంలో యూఎస్ ప్రభుత్వం కీలక మార్పులు తీసుకొచ్చింది. 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి హెచ్–1బి వీసా రిజిస్ట్రేషన్ షెడ్యూల్ను యూఎస్ సిటిజన్షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ అధికారికంగా ప్రకటించింది. ఈసారి నిబంధనలు గతంతో పోలిస్తే మరింత కఠినంగా ఉండటంతో విదేశీ ఉద్యోగార్థుల్లో ఆందోళన మొదలైంది. ముఖ్యంగా ఐటీ, టెక్నాలజీ, ఇంజినీరింగ్ రంగాల్లో అమెరికాలో ఉద్యోగాలు ఆశిస్తున్న వారికి ఈ మార్పులు కీలకంగా మారనున్నాయి. కొత్త విధానాల ద్వారా కేవలం అధిక నైపుణ్యం కలిగిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలనే లక్ష్యంతో అమెరికా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. యుఎస్ సిఐఎస్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం హెచ్–1బి వీసా రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2026 మార్చి 4వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రారంభమవుతుంది. ఈ రిజిస్ట్రేషన్కు చివరి తేదీ మార్చి 19గా నిర్ణయించారు. అనంతరం లాటరీ ఫలితాలను మార్చి 31వ తేదీన ప్రకటించనున్నారు. ఈసారి కూడా ముందుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసిన వారిలో నుంచే అర్హులను ఎంపిక చేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులే ఏప్రిల్ 1 నుంచి పూర్తి స్థాయిలో హెచ్–1బి వీసా పిటిషన్లు దాఖలు చేయడానికి అర్హులు అవుతారు. నియామక సంస్థలు ముందుగా ఖుజ×ూ వెబ్సైట్లో అకౌంట్ క్రియేట్ చేసి తమ ఉద్యోగుల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఇక ఈసారి వీసా ప్రక్రియలో అత్యంత చర్చనీయాంశంగా మారింది భారీ ఫీజు పెంపు. ట్రంప్ ప్రభుత్వం 2025 సెప్టెంబర్లో తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, కొన్ని హై–స్కిల్డ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు అదనంగా 1,00,000 డాలర్లు (సుమారు రూ.83 లక్షలు) చెల్లించాల్సి ఉంటుంది. ముఖ్యంగా అమెరికా వెలుపల నుంచి వీసా కోసం దరఖాస్తు చేసే వారికి ఈ అదనపు భారం తప్పనిసరి కానుంది.

రాష్ట్రీయం తెలంగాణ

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం అభినందనీయం

● 22 భాషలలో రూపొందించిన క్లాత్ బ్యానర్‌తో ప్రపంచ పర్యావరణ సంస్థ అవగాహన ర్యాలీ

● పర్యావరణవేత్తలను ప్రశంసించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సి. హెచ్. సాగర్ మరియు ములుగు జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో మేడారం మహాజాతర సమ్మక్క–సారలమ్మ గద్దెల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణపై భారీ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ నివారణ కోసం జ్యూట్ మరియు క్లాత్ బ్యాగుల పంపిణీని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ భద్ర గార్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. భారత రాజ్యాంగంలో గుర్తింపు పొందిన 22 భాషలలో "మేడారాన్ని కాపాడుకుందాం" అని రూపొందించిన ప్రత్యేక క్లాత్ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ, భక్తులకు ప్లాస్టిక్ అనర్థాలను వివరిస్తూ జ్యూట్, క్లాత్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. "గత 14 సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ సభ్యులు, వాలంటీర్లు కాలుష్య రహిత, ప్లాస్టిక్ రహిత మేడారం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణికులకు అవగాహన కల్పిస్తూ, మేడారం జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి వీరు చేస్తున్న కృషి అభినందనీయం. 22 భాషలలో పర్యావరణ సందేశాన్ని ఇవ్వడం ద్వారా జాతీయ స్థాయిలో మేడారం విశిష్టతను చాటుతున్నారు. మనమందరం ఈ వనదేవతలను, ప్రకృతిని కాపాడుకుంటే భవిష్యత్తులో మేడారం 'ప్రపంచ వారసత్వ సాంస్కృతిక పండుగ'గా గుర్తింపు పొందుతుంది" అని అన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ సందేశం:** మంత్రి పొన్నం ప్రభాకర్ గారు గద్దెల ప్రాంగణంలో క్లాత్, జ్యూట్ సంచులను పంచిపెట్టారు. అమ్మవార్ల ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న ఈ యజ్ఞాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భక్తులంతా ప్లాస్టిక్ రహిత జాతరగా మార్చడానికి సహకరించాలని కోరారు.

డాక్టర్ భద్ర (వ్యవస్థాపక అధ్యక్షులు)

అనంతరం ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ భద్ర గారు మాట్లాడుతూ.. "సమ్మక్క సారలమ్మలు కేవలం దేవతలు మాత్రమే కాదు, అడవిని, ప్రకృతిని కాపాడే శక్తులు. అటువంటి పవిత్రమైన అడవి తల్లి ఒడిలో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయడం మన సంస్కృతి కాదు. దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది అందరి బాధ్యత అని గుర్తుచేయడానికే 22 భాషలతో కూడిన ఈ బ్యానర్‌ను రూపొందించాం. ఈ మేడారం జాతరను ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు భక్తులు, అధికారులు మరియు మా సంస్థ వాలంటీర్లు కలిసికట్టుగా పనిచేయాలి. మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని, నీటిని అందించడమే మనం అమ్మవార్లకు ఇచ్చే నిజమైన కానుక" అని పిలుపునిచ్చారు.

**సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ మాటల్లో:** సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ "జాతర జరిగే ఈ నాలుగు రోజులు మా బృందాలు ఆర్టీసీ బస్టాండ్లు, గద్దెల ప్రాంగణంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తాయి. శుభకార్యాలు, వేడుకల్లో ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, కవర్లు వాడకుండా ప్రజలను చైతన్యపరుస్తున్నాం. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు. భవిష్యత్తులో దీనిని ఒక నిరంతర చైతన్య కార్యక్రమంగా మారుస్తాం" అని తెలిపారు. పర్యావరణ బాధ్యతపై ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి మాట్లాడుతూ.. "జాతర నాలుగు రోజులే అయినా, భక్తులు ఏడాది పొడవునా వస్తుంటారు. ఈ అందమైన అడవిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది" అని గుర్తుచేశారు.



**జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ఆవేదన:** జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర మాట్లాడుతూ.. "మేడారం అంతర్జాతీయ ఖ్యాతి గాంచడం ఆనందదాయకమే అయినా, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల మా ప్రాంతం తీవ్రంగా నష్టపోతోంది. ప్లాస్టిక్ తిని మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. భూసారం దెబ్బతింటోంది. దయచేసి మా వనదేవతల పుణ్యభూమిని ప్లాస్టిక్ రహితంగా ఉంచడానికి సహకరించండి" అని విజ్ఞప్తి చేశారు. సహాయ కార్యదర్శి సహాయ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ.. "జీవవైవిధ్య పరిరక్షణ కోసం మేం చేస్తున్న ఈ మహా ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్లాస్టిక్ అనే భూతంపై సమ్మక్క–సారలమ్మ సాక్షిగా యుద్ధం చేద్దాం" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడు యువరాజ్, జాతీయ యువజన కార్యదర్శి సుమేర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు భరత్, అఖిల్, రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరంతా గద్దెల ప్రాంగణంలో 22 భాషలతో కూడిన క్లాత్ బ్యానర్‌ను ప్రదర్శిస్తూ "సేవ్ మేడారం – క్లీన్ మేడారం" నినాదాలతో భక్తులను చైతన్యవంతులను చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 52 శాతం బీఫామ్‌లివ్వాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాబోయే మున్సిపల్ అండ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 52 శాతం బీఫాంలు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ డిమాండ్ చేశారు. గత సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లోనే 52 శాతం విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. ఇది బీసీల రాజకీయ సామర్థ్యానికి, ప్రజాదరణకు నిదర్శనమని పేర్కొన్నారు. అయినా ఎన్నికలు వస్తే బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం అన్యాయమని విమర్శించారు. దేశ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో అన్ని పార్టీలు విఫలమవుతున్నాయని ఆరోపించారు. మాటలకే పరిమితమయ్యే బీసీ హామీలు ఇకనైనా ఆచరణలోకి రావాలని అన్నారు. బీసీలకు బీఫాంలు కేటాయించక పోతే పార్టీలకు అతీతంగా బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బీసీల రాజకీయ హక్కులు కాపాడాలంటే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నుంచే న్యాయమైన ప్రాతినిధ్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని గవ్వల భరత్ కుమార్ స్పష్టం చేశారు. బీసీలకు 52 శాతం బీఫాంలు కేటాయించినప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో కంచిగారి ప్రవీణ్ తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అభిలాష్ గౌడ్ బీసీ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు విశాల్ పటేల్ గ్రేటర్ హైదరాబాద్ బిసి యువజన సంఘం అధ్యక్షులు సుమన్ బీసీ యువజన సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కాశ్యప్ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్ విచారణను ప్రభావితం చేసేలా రేవంత్ మాటలు

బీఆర్ఎస్ ఎంఎల్‌సీ సిరికొండ మధుసూదనా చారి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నిన్నకేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి చేసిన వెకిలి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. రేవంత్ మాటలు సిట్ విచారణను ప్రభావితం చేసేలా ఉన్నాయి. కేసీఆర్ ఏనాడు కూడా విచారణ ను ఎదుర్కోనన్నారు అని అనలేదు ..మున్సిపల్ ఎన్నికలు ఉన్నందున మొదటి నోటీసు విచారణకు టైమ్ కోరారు. ఎన్నో విచారణలను రెండేళ్లలో ఎదుర్కొన్నారు. దేనికి భయపడమన్నారు. కేసీఆర్ ముమ్మాటికీ జాతిపితే.. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన చరిత్ర కేసీఆర్‌దన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రెడ్డిది చీమ కుట్టినంత ప్రమేయం కూడా లేదు. నిన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి విద్వేష పూరిత ప్రసంగాలు వద్దని సూచించినా దాన్ని పెడచెవిన పెట్టి రేవంత్ కేసీఆర్ పై విద్వేషం చేశారని సిరికొండ మధుసూదనా చారి అన్నారు. రేవంత్ ది కుక్క తోక వంకర అనే బుద్ధి. హార్వర్డ్ వెళ్లినా అంతరిక్షం వెళ్లినా రేవంత్ బుద్ధి మారదు. గ్యారంటీల అమలు వదిలి గారడీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు... కేసీఆర్ పదవులను రాజీనామా చేసి సొంతంగా పార్టీ పెట్టి తెలంగాణ సాధించారు...రేవంత్ తన చిల్లర బుద్ధిని చాటుకుంటూ కేసీఆర్ పై అదే పనిగా పిచ్చి విమర్శలు చేస్తున్నారు. రేవంత్ విమర్శలను తెలంగాణ సమాజం గమనిస్తోంది. తగిన బుద్ధిచెబుతుందన్నారు మధుసూదనా చారి. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యింది.. జాతర నిర్వహణకు శాశ్వత ఏర్పాట్లు చేస్తామని సీఎం, మంత్రులు ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. 15 గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. కనీస ఏర్పాట్లు చేయలేకపోయారన్నారు మధుసూదనా చారి. ఇవాళ్టి వైఫల్యం చాలు రేవంత్ ప్రభుత్వం ఎట్లా పనిచేస్తోందో చెప్పడానికి. కేసీఆర్ హయాంలో సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా జరిగింది. మాటలు తప్ప ఈ ప్రభుత్వంలో చేతలు లేవు. సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చిన భక్తులకు ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని మధుసూదనా చారి డిమాండ్ చేశారు.

## జస్టిస్ ఫర్ వర్షిణి దళిత విద్యార్థినికి న్యాయం చేయాలి

ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం తెలంగాణ అధ్యక్షులు ఎమ్. దశకుమార డిమాండ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వెస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ బాలికల కళాశాల దళిత విద్యార్థిని జి. వర్షిణి మృతికి బాధ్యులు వన ఆ కళాశాల లెక్చరర్స్ మధుర. శ్రీ లక్ష్మి, ప్రిన్సిపాల్ ఓ. నాగమణి లను అరెస్ట్ చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం తెలంగాణ అధ్యక్షులు ఎమ్. దశకుమార ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. మంగళవారం ఫోరం కార్యాలయం లో జరిగిన సమావేశం లో ఆమె మాట్లాడారు. వర్షిణి పట్ల కుల వివక్షత జరిగిన వేధింపుల వల్లే వర్షిణి తీవ్ర మనోవేదనతో మృతి చెందిందని తెలిపారు. మృతి చెంది రెండు వారాలు పూర్తి అవుతున్నా.. బాధ్యులను ఇంతవరకూ ఎందుకు అరెస్ట్ చేయలేదని.. ఇంటర్మీడియట్ కమిషనర్, కార్యదర్శి, ఆర్జేడీ అధికారులు పట్టించుకోకపోవడం అత్యంత దారుణం ఇది కుల వివక్షత అన్నారు. డీఈఓ వచ్చిన వర్షిణి మృతి కి బాధ్యులు లో కుమ్మక్కు తో అండదం ద్వారా అన్యాయం జరుగుతుందని, నగర పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని డిమాండ్ చేసారు. ఇలాంటి ఘటనలలో బాధ్యులు కు సరైన శిక్షలు వేయకపోవడం తోనే.. రాష్ట్రం లో లో దళితుల పైన దాడులు, కుల వేధింపులు అధిక మరణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. బాధ్యుల పైన తక్షణమే చట్టం ప్రకారం చర్యలు తీసుకోకపోతే ప్రజా ఆందోళన చెప్పడతామని ప్రకటించారు. మృతురాలి తల్లిదండ్రులకు కోటి రూ.. ఎక్స్‌గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో అడ్వకేట్స్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం. వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్. రాయప్ప, రాష్ట్ర చీఫ్ అడ్వైసర్ డాక్టర్. టీ. ఎల్. రాజు హై కోర్టు అడ్వకేట్ ఎస్. సామాల్ నరేంద్ర. పి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలపై త్వరలో సీఎం ప్రకటన

కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి.. కాంగ్రెస్ పార్టీని గెలిపించింది నిరుద్యోగులేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొలువుల పండగ ఎలా జరిగిందో తెలంగాణ యువతకి తెలుసన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు ఎందుకు ఇచ్చామంటే యువతకి భరోసా కల్పించేందుకేనని వివరించారు. నోటిఫికేషన్స్ ఇస్తే కొలువు వస్తుందనే భరోసా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుద్యోగులకు కల్పించామని చెప్పారు. మంగళవారం నాడు నాంపల్లిలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకర్లతో మాట్లాడారు. కేటీఆర్ 10 ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలను అంగట్లో సరకులు అమ్మినట్టు అమ్మారని విమర్శించారు. 10 ఏళ్లలో నిరుద్యోగులను బాధపెట్టిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు సానుభూతి చూపిస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులపై మండిపడ్డారు బల్మూరి వెంకట్. వాళ్లకు చిత్తశుద్ధి ఉంటే 10 ఏళ్లలో అమ్ముకున్న ఉద్యోగాలపై స్పష్టత ఇవ్వాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు.

# తెలంగాణలో రిక్రూట్‌మెంట్ జీరో

● మాట తప్పిన సీఎం ముక్కు నేలకు రాసినా నిరుద్యోగులు క్షమించరు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రెండు లక్షల ఉద్యోగాలు మొదటి ఏడాదిలోనే అని ఇచ్చిన మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్.. తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని అన్నారు. తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక గాంధీ మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేదన్నారు కేటీఆర్ . కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి ఫోటోలకు ఫోజులు కొట్టిన సీఎం, ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని కాంగ్రెస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఎండగట్టారు.

**జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి.. :** అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పనిగట్టుకుని రేవంత్ చల్లిన బురద అంతా అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పట్టుమని 10 వేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును నిత్యం తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉందని, రెండు లక్షల ఉద్యోగాల హామీపై నాలుక మడతేసినంత మాత్రాన నాలుగు కోట్ల ప్రజలు ఊరుకుంటారని, ముఖ్యమంత్రి చేసిన మోసాన్ని మరిచిపోతారని అనుకుంటే అది పొరపాటే అని హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కున వేలేసుకుని క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులకు, విద్యార్థులకు చేస్తున్న ఈ ద్రోహంపై వెంటాడుతామన్నారు.

**మీరు చేసిన పాపం ఊరికే పోదు.. :** మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతుకలన్నీ గత రెండేళ్ల నుంచి మూగబోయినంత మాత్రాన మీరు చేసిన పాపం ఊరికే పోదని, నిరుద్యోగులకు, యువతకు అండగా ఉండాల్సిన బాధ్యత ఉందని కేటీఆర్ అన్నారు. కేవలం ఎన్నికల్లో గెలవడానికి మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని తెలిపారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటలకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారును నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం అన్నారు. మెగా డీఎస్సీ పేరిట దగా, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకు ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. చైతన్యానికి ప్రతీక తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని కేటీఆర్ తెలిపారు.

# ప్రజలకు ఏం చేశారో చెప్పండి

హడావిడిగా మున్సిపల్ ఎన్నికలపై జాగృతి నేతల మండిపాటు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు హడావుడిగా నోటిఫికేషన్ ఇచ్చిందని, గ్రామ పంచాయితీ ఎన్నికలను నిర్వహించినట్లుగానే ఆగమాగం మున్సిపల్ ఎన్నికలు పెడుతున్నారని కానీ అసలు రాష్ట్రంలో మున్సిపాలిటీల పరిధిలో ఏం అభివృద్ధి జరిగిందని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపాధ్యక్షుడు కోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి కార్యాలయంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గ్రామపంచాయితీలను మున్సిపాలిటీల్లో, మున్సిపాలిటీలను కార్పొరేషన్లలో కలపటం తప్ప ఏం అభివృద్ధి చేశారన్నారు. జీహెచ్ఎంసీలో పరిధిలో ఒక్క వర్షం పడితే ఆగమయ్యే పరిస్థితి ఉందని, మరి పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ హయాంలో ఏం అభివృద్ధి జరిగింది? తెలపాలన్నారు. జాగృతి మద్దతుతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి మన అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, అన్ని వర్గాల కోసం పనిచేసే కవిత కూడా త్వరలో పార్టీ పెట్టబోతున్నారని తెలిపారని వివరించారు. ఆమె పెట్టబోయే పార్టీ కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని, కవిత మద్దతిస్తున్న అభ్యర్థులకు ఓటు వేయాలని కోరుతున్నామన్నారు. ప్రజల కోసం పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల హడావుడి నడుస్తోందని, అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు, అధికార కాంగ్రెస్ మున్సిపాలిటీలకు ఏం చేశారు? ఏం చేస్తామన్నారు చెప్పి ఓట్లు అడగకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం, బీఆర్ఎస్ వాళ్లు జనాన్ని పోగు చేసి హంగామా చేయటం తప్ప ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించడం లేదన్నారు. మున్సిపాలిటీల్లో చేసిన అభివృద్ధి ఏంటి? హైదరాబాద్ నగర సుందరీకరణ పేరెత్తడం తప్ప మురికి కాలువల వైపు చూడడం లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు, కాంగ్రెస్ రెండేళ్లు అధికారంలో ఉండి కూడా ప్రజలకు ఏమీ చేశామని చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఉన్నారన్నారు. కేవలం ప్రజల దృష్టి మరల్చేందుకు పథకం ప్రకారం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. చాలా మున్సిపాలిటీల్లో సమస్యలు తిష్ట వేశాయని, తాగు నీళ్లు మోరీ నీళ్లతో కలిసి కలుషితమవుతున్నాయి.. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదన్నారు. హైదరాబాద్ సిటీలో పార్క్ ల స్థలాలు, చెరువులు కబ్జాలు చేస్తున్నారని, వాటి గురించి యువత ప్రశ్నిస్తే వారిని దిక్కున్న చోట చెప్పుకోండి అని అధికార పార్టీ నేతలు అంటున్నారని, అసలు ఈ నగరానికి ఏం చేశారో చెప్పుకోలేని పరిస్థితి కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలదన్నారు. కవిత జనంబాట కోసం వెళ్లినప్పుడు ప్రజలు ఎన్నో సమస్యలు చెప్పారని, వాటిని ప్రభుత్వం దృష్టికి కవిత తీసుకెళ్తే కూడా పరిష్కారం జరగడం లేదన్నారు. కానీ వాటిలో మీరు పరిష్కారం చేసిన సమస్యలు ఎన్ని అన్నది చెప్పండి? అందుకే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను నిలదీయండి. సమస్యల పరిష్కారం కోసం ఏం చేస్తారో చెప్పాలని అడగండి. ప్రజా సమస్యలను వదిలి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న వాళ్లను కచ్చితంగా ప్రజలు శిక్షిస్తారు. ఈ ఎన్నికల్లో జాగృతి అభ్యర్థులు సింహం గుర్తు పైన పోటీ చేస్తున్నారు. జాగృతి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోళ్ల శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ భూ రాక్షసుల సమితి

● 10 ఏళ్ల పాలనలో కనబడ్డ జాగాలన్నీ కబ్జా చేశారు ● కమీషన్లు దండుకుని కేంద్ర నిధులను కూడా డైవర్ట్ చేశారు ● ఎవరి పొట్ట కొట్టాలి... ఎట్లా పైసలు సంపాదించాలన్నదే బీఆర్ఎస్ నేతల ధ్యాస ● కరీంనగర్ మేయర్ పీఠాన్ని అప్పగిస్తే మోదీని ఒప్పించి పెద్ద ఎత్తున నిధులు తెస్తా ● కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ అంటే భూ రాక్షసుల పార్టీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కనబడ్డ జాగాలన్నీ కబ్జా చేసి దోచుకుతిన్నారని మండిపడ్డారు. కరీంనగర్ లో భూకబ్జాలు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టిన 46 మంది బీఆర్ఎస్ నాయకులను జైలుకు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. పొరపాటున బీఆర్ఎస్ ను గెలిపిస్తే.... మీ ఇండ్లను కూడా కబ్జా చేసి పుస్తెల తాడును కూడా దోచుకుంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నయాపైసా లేదని, నన్ను కోసినా డబ్బుల్లేవని చేతులెత్తేసిందని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే... మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి నిధులు ఎక్కడి నుండి తెస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయకుండా నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం వస్తే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ లోని కోతిరాంపూర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. మాజీ మేయర్ సునీల్ రావుతోపాటు 9, 39, 40 డివిజన్ల అభ్యర్థులు బండారు గాయత్రి, పసుపులేటి శివానంద, కొన్న లక్ష్మీ నర్సవ్వ హాజరయ్యారు. ఈ మూడు డివిజన్ల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.1500 కోట్లు తీసుకొచ్చిన. నేను ఏం అభివృద్ధి చేశాను? ఏయే పనులు చేశానో ఈ వివరాలతో బుక్ లెట్ కొట్టించి ఇంటింటికీ పంపుతున్నా... ఈ బుక్ లో ఉన్న వివరాలు తప్పయితే నాపై కేసు పెట్టుకోవచ్చని సవాల్ చేస్తున్నా..... బీఆర్ఎస్, కాంగ్రెస్ నిజంగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తే ఎందుకు ఆ వివరాలను ఎందుకు బయటపెట్టడం లేదు? మనం నిలబడ్డ ఈ రోడ్డు.. పైన కట్టించే బ్రిడ్జి స్మార్ట్ సిటీ నిధులతో వేసినవే. అంబేద్కర్ స్టేడియం నుంచి గణేష్ నగర్ రోడ్డు దాకా అప్పుడెట్ల ఉండేదో, ఇప్పుడెట్లా ఉందో ఒక్కసారి యాది జేసుకోండి అసలు ఈ రోడ్డు ఇంత బాగా అయితుందని ఊహించలేదని ఇక్కడి ప్రజలే చాలా సార్లు నాతో చెప్పారు. ఇదంతా ఎట్లా సాధ్యమైంది? మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైందన్నారు. డంపింగ్ యార్డ్ దుస్థితి మొదటి దోషి బీఆర్ఎస్సే, డంపింగ్ యార్డ్ ను అక్కడ నుండి తొలగించాలని మీ తరపున కొట్లాడిన. ఆనాటి సీఎంకు కూడా లేఖలు రాసిన. కానీ పట్టించుకోలే. మీరు నన్ను రెండోసారి గెలిపించినంక కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ గారిని కరీంనగర్ తీసుకొచ్చి పరిస్థితిని వివరించిన. 50 కోట్లు నిధులు వచ్చినయ్. స్మార్ట్ సిటీలో అక్కడ ఉన్న చెత్తను అప్పటికప్పుడు బయోమైనింగ్ చేసేందుకు 18 కోట్లు కూడా కేంద్ర నిధులు రెడీగా ఉన్నయ్. టెండర్ పని కూడా పూర్తయింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపకుండా కాలాన్ని జాప్యం చేస్తుంది. నాడు బీఆర్ఎస్, ఈనాడు కాంగ్రెస్ ఇద్దరూ ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాత్రి అయిందంటే మీకు అక్కడి నుండి వచ్చే పొగ వల్ల ఎంత కాలుష్యం ఇబ్బంది ఉందో, దుర్వాసనతో ఎంతగా అల్లాడుతున్నారో నాకు తెలుసు. మీకు మాట ఇస్తున్నా....మీరు ఆశీర్వదించి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించిన వెంటనే సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా. రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి మీ ప్రాణాలను, మీ ఆరోగ్యాలను కాపాడుకోవడమే లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ అంటే భూ రాక్షసుల పార్టీ. 10 ఏళ్ల అధికారంలో ఉన్నంత కాలం కరీంనగర్ తో పాటు తెలంగాణ చుట్టుపక్కల కనబడ్డ భూములన్నీ కబ్జా చేసారు. నేను ఎంపీ అయ్యాక ఆగమాగం చేసారో మీ అందరికీ తెలుసు. ఇక్కడ బీఆర్ఎస్ కార్పొరేటర్ కొందరుంటారు కాకికి భూమిని స్వాహా చేసి.. తప్పుడు పత్రాలు సృష్టించి పేదల పొట్టన కొట్టారు. నేనే స్వయంగా పోలీసు కమిషనర్ తో మాట్లాడి బాధితులకు న్యాయం చేసిన. 46 మంది నాయకులను జైలుకు పంపించిన. పొరపాటున ఈసారి కూడా బీఆర్ ఎస్‌కు ఓటు వేశారో.... మీ ఇండ్లనూ దోచుకుంటారు. మీ పుస్తెల తాళ్లు కూడా కొట్టుకపోతరు. ఈడ నిలబడి ఉన్న ఏది అయినా జాగ కూడా మాదే అంటారు. వాళ్లను ఇంకా నమ్ముకుంటే మీ ఇజ్జతు కూడా అమ్ముకుంటారు. ఎందుకంటే వాళ్లకి పైసలు కావాలి. మాకు ప్రగతి కావాలి. వాళ్లకు మీ భూమి జాగలు కావాలి.. మాకు మీ బాగోగులు కావాలి.. వాళ్లకు అవినీతి పనులు కావాలి. మాకు అభివృద్ధి పాలన కావాలి. అందుకే ఆలోచించండి. బీజేపీ కి అవకాశం ఇవ్వండి. ఈ రోజు కరీంనగర్ అభివృద్ధి మీ కళ్ళముందు కనిపిస్తుంది. ఎట్లా కుట్రలు చేయాలనే విషయంలో వాళ్లు పీహెచ్డీలు చేశారు. ఎవరిని ఎట్లా ముంచాలనే విషయంలో వాళ్లు డబుల్ డిగ్రీలు చేశారు. భూ రాక్షసుల సమితికి రెండే లక్ష్యాలు. ఎవరి పొట్ట కొట్టాలి.

## గురుకులాలు విద్యా నిలయాలా..? విషసర్పాలకు ఆవాసాలా..?

● విద్యార్థిని పూర్తి బాధ్యత సీఎం రేవంత్‌దే

● బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల సంగతి దేవుడెరుగు.. ఉన్న గురుకులాల పరిస్థితి అధ్వాన్నం చేశారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పాము కాటుకు గురై ఆస్పత్రిలో చేరిన గురుకుల విద్యార్థిని ప్రాణానికి పూర్తి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గురుకులంలో ఇంటర్ విద్యార్థిని అక్షిత పాముకాటుకు గురై మృత్యువుతో పోరాడుతుండటం ఘటనపై ఎక్స్ వేదికగా స్పందించారు. విద్యార్థిని పాము కాటుకు గురైన వార్త తనను ఎంతో కలిచివేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి గారు మీ పాలనలో గురుకులాలు విద్యా నిలయాలా..? లేదంటే విషసర్పాలకు ఆవాసాలా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. సీఎంగా, విద్యాశాఖ మంత్రిగా ఇది మీ పరిపాలనా వైఫల్యం కాదా...? రూ.20 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అని చెబుతూ రంగుల లోకం చూపిస్తూ గురుకులాలను మీరు గాలికి వదిలేయడం సిగ్గుచేటన్నారు. గురుకులాల్లో పిచ్చి మొక్కలు తొలగించే దిక్కులేదు. చిమ్మచీకట్లో లైట్లు వేసే నాథుడు లేడు. అపరిశుభ్రత కారణంగా గురుకులాల్లో నేడు కుక్కలు, పాములు, కోతులు సర్వసాధారణంగా మారిపోవడం అత్యంత దుర్మార్గమైన విషయమన్నారు. గురుకుల బిడ్డలకు కడుపునిండా తిండి లేదు.. ప్రాణాలకు రక్షణ లేదన్నారు. సీఎం హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వీడియోల్లో ఫోటోలకు పోజులిస్తే ఇక్కడ పేద విద్యార్థుల భవిష్యత్తు పాముకాట్లకు బలైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలు చదువుకోవడానికి వెళ్తున్నారా..? లేక చావుతో పోరాడేందుకు వెళ్తున్నారా..? అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి పసిబిడ్డల ప్రాణాలను కాపాడాలి. రాజకీయ కక్షసాధింపులపై పెడుతున్న శ్రద్ధలో కొంతైనా పేద పిల్లల బతుకుపై పెట్టండని విజ్ఞప్తి చేశారు. హార్వర్డ్ లో సీఎం కాస్ట్ల చదువు చదువుకుంటే క్షేత్రస్థాయిలో గురుకుల విద్యార్థులకు పాము కాటు ఎందుకన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సంగతి దేవుడెరుగు ఉన్న గురుకులాల పరిస్థితి అధ్వాన్నం చేశారని మండిపడ్డారు. పాము కాటుకు గురై ఆసుపత్రిలో చేరిన గురుకుల బిడ్డ ప్రాణానికి రేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యత అని మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తెలిపారు.

## కేంద్ర సర్కారు సక్షమ్ - 2026

చమురు, గ్యాస్ సంరక్షణపై అవగాహన సదస్సులు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ చమురు, గ్యాస్ శాఖ ఆధ్వర్యంలో చమురు, గ్యాస్ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో నిర్వహిస్తున్న దేశవ్యాప్త కార్యక్రమం 'సక్షమ్ – 2026 ' సికింద్రాబాద్ బోయినపల్లిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసబిలిటీస్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ సర్కిల్ పీఈఎస్ఓ జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్ వీకే మిశ్రా మాట్లాడుతూ ఇంధన పొదుపు అవసరాన్ని నొక్కి చెప్పారు. విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించడంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు, ఎన్ఐఈపీఐడీ వంటి సంస్థల సమిష్టి కృషిని ప్రశంసించారు. గౌరవ అతిథి శ్రవణ్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ సైకియాట్రీ & డిప్యూటీ డైరెక్టర్ (ఇ/సి), ఎన్ఐఈపీఐడీ హాజరవడం ద్వారా ఈ కార్యక్రమానికి మరింత గౌరవం లభించింది, వారు సమ్మిళిత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. మేధో వైకల్యం ఉన్న విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. చమురు మార్కెటింగ్ కంపెనీల రాష్ట్ర అధికారులు పీయూష్ మిట్టల్ (ఐఓసీఎల్), సుశీల్ కుమార్ రాయ్ (హెచ్‌పీసీఎల్), నీరేష్ వైదల్ (బీపీసీఎల్), దేవ్ కాంత్ సిన్హా (గెయిల్) గౌరవ అతిథులుగా హాజరయ్యారు. సికింద్రాబాద్‌లో ఎన్ఐఈపీఐడీలో జరిగిన సక్షమ్–2026 కార్యక్రమం రెండు వారాల పాటు కొనసాగనుంది.





# డాలర్‌కు చెక్ పెట్టే

# ‘డీ-డాలరైజేషన్’

**భారత్ డీ-డాలరైజేషన్ వ్యూహం**

**డాలర్ కు ధీటైన ప్రత్యామ్నాయానికి రంగం సిద్ధం**

**మోదీ దూరదృష్టికి ఇప్పటి ప్రపంచ పరిణామాలే సాక్ష్యం ..**

**ప్రపంచ ఆర్థిక చరిత్రలో మొదలైప ఒక నూతన అధ్యాయం**

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులు సంభవించబోతున్నాయి. ఇప్పటి వరకు అంతర్జాతీయ వాణిజ్యంలో అమెరికా డాలర్ హవా నడుస్తోంది. కానీ, ఇప్పుడు బ్రిక్స్ దేశాలు ఈ గుత్తాధిపత్యానికి ముగింపు పలకాలని గట్టిగా నిర్ణయించుకున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది భారత్ ఆతిథ్యం ఇవ్వబోతున్న బ్రిక్స్ సమ్మిట్‌లో ‘డిజిటల్ పేమెంట్ సిస్టమ్’ ఒక సంచలనంగా మారబోతోంది.**

మూడు దశాబ్దాల తరువాత, అమెరికా ట్రెజరీ బాండ్లను దాటి, బంగారం ప్రపంచంలోనే అతిపెద్ద రిజర్వ్ అసెట్‌గా అవతరించింది.. 2026 ఆరంభంలో బంగారం ధర ఔన్సుకి వి4,500 దాటడం కేవలం ఒక ఆర్థిక పరిణామం మాత్రమే కాదు, ఇది అమెరికా డాలర్ ఆధిపత్యంపై ప్రపంచ దేశాల తిరుగుబాటు! భారతీయులుగా మనం గర్వపడాల్సిన విషయం మన అగ్రనాయకత్వం ముందుచూపు ..ప్రపంచం సంక్షోభంలోపడకముందే..మన ప్రధాని నరేంద్ర మోదీఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టారు పాశ్చాత్య దేశాల ఆర్థిక ఆంక్షలు, డాలర్ అస్థిరత మన దేశాన్ని తాకకుండా ఉండాలని, ఎంతో ముందుచూపుతో ‘డీ-డాలరైజేషన్’ ( విధానానికి శ్రీకారం చుట్టారు..ఎప్పుడైతే ప్రపంచం డాలర్ మత్తులో ఉందో, అప్పుడే భారత్ తన రిజర్వ్ బ్యాంక్ ద్వారా నిశబ్దంగా టన్నుల కొద్దీ బంగారాన్ని కొనుగోలు చేస్తూ, తన ఖజానాను పటిష్టం చేసుకుంది. “డాలర్ కాగితం ముక్క మాత్రమే, బంగారమే అసలైన సంపద” అని నమ్మే భారతీయ మహిళల నమ్మకమే మోదీజీ కూడా నమ్మారు .చైనా, రష్యా వంటి దేశాలు కూడా భారత్ చూపిన బాటలోనే నడుస్తూ బంగారాన్ని పోగుచేసుకుంటున్నాయి.. మోదీ గారి “ఆత్మనిర్భర్ భారత్” నినాదం కేవలం తయారీ రంగానికే కాదు.. మన ఆర్థిక భద్రతకు కూడా రక్షణ కవచంలా నిలిచింది. డాలర్ పతనమవుతున్న వేళ, భారత్ తలెత్తుకుని నిలబడింది అంటే అది మోదీ గారి అద్భుతమైన వ్యూహరచన ఫలితమే!ఇది కేవలంబంగారం విజయం కాదు.. ఇది భారతీయ స్వాభిమాన విజయం! విశ్వగురువుగా భారత్ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు!అడ్డుకోలేరన్న భావనకు వాస్తవరూపం. ప్రపంచ దేశాలు డాలర్‌పై ఆధారాన్ని ఎందుకు తగ్గిస్తున్నాయి? అమెరికా బాండ్ల విక్రయం, బంగారంపై పెట్టుబడులు, బ్రిక్స్ పాత్రతో పాటు భారత్ తీసుకుంటున్న డీ-డాలరైజేషన్ వ్యూహం వెనుక కారణాలపై స్పష్టమైన విశ్లేషణ.

### నిజంగా ధరలు పెరుగుతున్నాయా?

సాధారణంగా రూపాయి విలువ పడిపోయినప్పుడు, మనం విదేశాల నుండి కొనే వస్తువుల (ముఖ్యంగా పెట్రోల్, డీజిల్) ధరలు పెరుగుతాయి. ఎందుకంటే మనం చమురును డాలర్లలో కొంటాము. కానీ మీరు గమనిస్తే, గత ఏడాది కాలంగా రూపాయి విలువ తగ్గినా, రోడ్డు మీద పెట్రోల్ ధరల్లో పెద్దగా మార్పు రాలేదు. ఇది ఎలా సాధ్యం? దీనికి కారణం మనం రష్యా వంటి దేశాల నుండి చౌకగా చమురు కొనడం మరియు డాలర్ల అవసరం




లేకుండా మన లోకల్ కరెన్సీలో వ్యాపారం చేయడమే.

### ఆర్బీఐ అనుసరిస్తున్న కొత్త విధానం...

గతంలో శక్తికాంత దాస్ రూపాయిని 84 వద్ద స్థిరంగా ఉంచడానికి ప్రయత్నించేవారు. కానీ ప్రస్తుత సంజయ్ మల్హోత్రా వంటి అధికారులు “లీనింగ్ టు ద విండ్” అనే పద్ధతిని పాటిస్తున్నారు. అంటే గాలి ఎటు వీస్తే అటు వంగే చెట్టులాగా, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రూపాయి విలువను అలో చేస్తున్నారు. రూపాయి విలువ తగ్గడం వల్ల మన దేశం నుండి వస్తువులను ఎగుమతి చేసే వారికి లాభం చేకూరుతుంది, ఎందుకంటే విదేశీయులకు మన ఉత్పత్తులు చౌకగా దొరుకుతాయి.

### డీ-డాలరైజేషన్ అంటే ఏమిటి?

సాధారణంగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారాలు లేదా విదేశీ నిల్వలు నిర్వహించడానికి అమెరికా డాలర్‌ను ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే, ఇప్పుడు చాలా దేశాలు డాలర్‌పై తమ ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నాయి. దీనినే “డీ-డాలరైజేషన్” అంటారు. ఇటీవలి కాలంలో భారత రిజర్వ్ బ్యాంక్ బ గవర్నర్ మరియు అమెరికా రాయబారి మధ్య జరిగిన సమావేశం ఈ అంశంపై చర్చకు దారితీసింది.

### అమెరికా బాండ్లను భారత్ ఎందుకు విక్రయిస్తోంది?

భారతదేశం గత ఏడాది కాలంలో సుమారు 50 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ట్రెజరీ బాండ్లను తగ్గించుకుంది. ఇది దాదాపు 21% తగ్గింపు, మరియు గత నాలుగేళ్లలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. అసలు యూఎస్ ట్రెజరీ బాండ్లు అంటే ఏమిటంటే, మనం అమెరికా ప్రభుత్వానికి అప్పు ఇస్తున్నట్లు లెక్క. ప్రతిగా వారు మనకు వడ్డీ చెల్లిస్తారు. దశాబ్దాల కాలంగా ఇవి ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన ఆస్తులుగా పరిగణించబడేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి: • అమెరికా ప్రభుత్వ అప్పులు విపరీతంగా పెరిగిపోయాయి. • వడ్డీ రేట్లలో అస్థిరత ఏర్పడింది. • బాండ్ల ధరలు పడిపోతున్నాయి. ఈ కారణాల వల్ల మునుపటిలా అమెరికా బాండ్లపై పూర్తి నమ్మకం ఉంచడం కష్టమవుతోంది.

### బంగారంపై పెరిగిన మక్కువ

బంగారం, వెండి ధరల్లో ఇటీవలి పెరుగుదల గాలికి జరగలేదు. మార్కెట్లో రోజువారీ ధరల పెరుగుదల కేవలం డిమాండ్ లేదా ఊహాగానాల ఫలితం కాదు. దీని వెనుక ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పు ఉంది, ఇది భవిష్యత్తులో మన జేబులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఒక పెద్ద మార్పును సూచిస్తుంది, దీనిని ఆర్థిక నిపుణులు “డీ-డాలరైజేషన్” అని పిలుస్తారు. సరళంగా చెప్పాలంటే ప్రపంచం ఇప్పుడు డాలర్ చిక్కు నుండి విముక్తి పొందడానికి ప్రయత్నిస్తోంది. ఈ ధోరణి కొనసాగితే దశాబ్దాలుగా డాలర్ బలంపై ఆధారపడిన సూపర్ పవర్‌గా అమెరికా ఇమేజ్ శాశ్వతంగా మసకబారుతుంది.

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేర్పిన పాఠం

రష్యాపై విధించిన ఆంక్షల తర్వాత చాలా దేశాలు ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాయి. అమెరికాకు కోపం వస్తే డాలర్ ఆస్తులను స్తంభింపజేయవచ్చని , అంతర్జాతీయ చెల్లింపు వ్యవస్థలను ఒక ఆయుధంగా వాడవచ్చని అర్థమైంది. అందుకే భారత్ వంటి దేశాలు కేవలం ఒక్క ఆస్తిపై లేదా ఒక్క దేశంపై ఆధారపడకుండా తమ పెట్టుబడులను వైవిధ్యపరుచుకుంటున్నాయి



### స్థానిక కరెన్సీల ప్రాముఖ్యత మరియు బ్రిక్స్

డాలర్ ప్రభావం తగ్గించడానికి బ్రిక్స్ వంటి వేదికలు స్థానిక కరెన్సీలలో వ్యాపారం చేయాలని ప్రోత్సహిస్తున్నాయి.

• రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక అడుగు ముందుకేసి, బ్రిక్స్ దేశాల మధ్య వ్యాపార లావాదేవీల కోసం ఒక డిజిటల్ కరెన్సీ నెట్‌వర్క్‌ను ప్రతిపాదించింది.

• దీనివల్ల మనం వస్తువులను కొన్నప్పుడు డాలర్లలో కాకుండా మన సొంత కరెన్సీలలో చెల్లింపులు చేసుకునే అవకాశం ఉంటుంది.

### ఇది అమెరికాకు వ్యతిరేకమా?

భారతదేశం తీసుకుంటున్న ఈ చర్యలు అమెరికాకు వ్యతిరేకం కాదు, ఇవి కేవలం మన దేశ స్థిరత్వం కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు మాత్రమే. ప్రపంచం ఇప్పుడు ఎంతో అస్థిరంగా ఉంది, కాబట్టి ఏ ఒక్క దానిపైనో పూర్తిగా ఆధారపడకుండా మనల్ని మనం రక్షించుకోవడమే భారత్ ఉద్దేశం.

### అమెరికా ఆధిపత్యానికి ముప్పు

డాలర్ విశ్వసనీయత క్షీణించడం అమెరికాకు నిద్రలేని రాత్రులు ఇస్తోందనటంలో సందేహం లేదు. . గత ఏడాది కాలంలో డాలర్ విలువ 11 శాతం పడిపోయి, నాలుగు సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరుకుంది. అమెరికా ఫస్ట్‌ను సమర్థించే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇది పెద్ద దెబ్బ. డాలర్ కాకుండా ఇతర కరెన్సీలలో వ్యాపారం చేసే దేశాలు తీవ్ర ఆంక్షలను ఎదుర్కొంటాయని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. దీనిని అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా కుట్రగా ఆయన భావిస్తున్నారు.

### ఈ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?

ఈ కొత్త సిస్టమ్ రెండు ప్రధాన సూత్రాల మీద పనిచేస్తుంది.. సెటిల్‌మెంట్ సైకిల్స్: ప్రతి చిన్న లావాదేవీని అప్పటికప్పుడే సెటిల్ చేయకుండా ఒక నిర్ణీత కాలం తర్వాత నికర వ్యత్యాసాన్ని మాత్రమే బదిలీ చేస్తారు. దీనివల్ల ఖర్చులు తగ్గుతాయి.ఫారెక్స్ స్వాప్ లైన్స్: ఒక దేశానికి మరో దేశ కరెన్సీ అత్యవసరంగా కావాల్సి వచ్చినప్పుడు.. సెంట్రల్ బ్యాంకులు నేరుగా కరెన్సీలను మార్చుకునే వెసులుబాటు ఉంటుంది.

### డాలర్‌ను భయం పెడుతున్న జియో పాలిటిక్స్

అమెరికా అప్పులు దాదాపు 39 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ప్రపంచం మొత్తం అమెరికా ఆర్థిక పరిస్థితి మీద ఆధారపడటం ప్రమాదకరమని చాలా దేశాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యాను ‘స్విఫ్ట్’ నుంచి తొలగించి, వారి నిధులను స్తంభింపజేయడం చూశాక.. చైనా, ఇండియా వంటి దేశాలు తమ సొంత వ్యవస్థను సిద్ధం చేసుకోవాలని చూస్తున్నాయి. బ్రిక్స్ తీసుకువచ్చే ఈ పేమెంట్ లేయర్ భవిష్యత్తులో గ్లోబల్ షాక్ అబ్జార్బర్‌లా పనిచేస్తుంది.

### ఇది ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది?

ఈ వ్యవస్థ అమలులోకి రావడానికి కొంత సమయం పట్టవచ్చు. ఎందుకంటే చాలా దేశాల్లో డిజిటల్ కరెన్సీలు ఇంకా ట్రయల్ దశలోనే ఉన్నాయి. అయితే ఇప్పటికే భారత్ తన ఖూ×ని యూఏఈ (ఖూజు) తో అనుసంధానించింది. ఇదే మోడల్‌ను బ్రెజిల్, చైనా వంటి దేశాలకు విస్తరిస్తూ.. మెల్లగా పూర్తి స్థాయి బ్రిక్స్ పేమెంట్ నెట్‌వర్క్‌ను నిర్మించనున్నారు.

**వెంకటేశ్వర దాస్ సూర్య కల్చరల్ రిపోర్టర్,**
**విశాఖ పట్నం 99892 65111**



## విదేశీ మారక నిల్వల్లో బంగారం పెరుగుదల




ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు ఇప్పుడు డాలర్ విలువ కలిగిన కాగితపు ముక్కలకు బదులుగా గట్టి బంగారంపై ఆధారపడుతున్నాయి. బాండ్ల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పెద్ద ఎత్తున బంగారం కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తున్నారు. భారతదేశ విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా చారిత్రాత్మక గరిష్ట స్థాయి 15 శాతం కంటే ఎక్కువకు పెరిగింది. 2021, 2025 మధ్య భారతదేశం 126,000 కిలోగ్రాముల బంగారాన్ని కొనుగోలు చేసింది. చైనా మరింత దూకుడుగా వ్యవహరించింది, నాలుగు సంవత్సరాలలో 350,000 కిలోగ్రాముల కంటే ఎక్కువ బంగారాన్ని తన ఖజానాలో సేకరించింది.

డాలర్ ఆస్తులపై నమ్మకం తగ్గుతున్న వేళ, ప్రపంచ దేశాలు మళ్లీ బంగారం వైపు మొగ్గు చూపుతున్నాయి. బంగారానికి ఎటువంటి ‘డిఫాల్ట్ రిస్క్’ (చెల్లింపులు ఆగిపోయే ప్రమాదం) లేదా ‘శాంక్షన్ రిస్క్’ (ఆంక్షల భయం) ఉండదు.• భారతదేశం తన బంగారు నిల్వలను దాదాపు 880 టన్నులకు పెంచుకుంది.• ప్రస్తుతం మన విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా 16.2% కి చేరింది, ఇది గత రెండు దశాబ్దాలలోనే అత్యధికం.

## ఇది కొత్త కరెన్సీ కాదు.. ఒక కొత్త వ్యవస్థ!



చాలా కాలంగా బ్రిక్స్ దేశాలు ఒకే కరెన్సీని తెస్తాయని ప్రచారం జరిగింది. కానీ, చైనా యువాన్ ఆధిపత్యం పెరుగుతుందన్న భయం, దేశాల మధ్య ఆర్థిక అసమానతల వల్ల అది సాధ్యం కాలేదు. అందుకే ఇప్పుడు ఒక మెట్టు దిగి, కరెన్సీకి బదులుగా ఒక ‘కామన్ డిజిటల్ పేమెంట్ సిస్టమ్’ను రూపొందిస్తున్నారు. ఇది మన దేశంలోని యుపిఐ తరహాలో, సభ్య దేశాల డిజిటల్ కరెన్సీలను మ ఒకదానితో ఒకటి అనుసంధానిస్తుంది. అంటే భారత్ తన డిజిటల్ రూపాయిని, చైనా తన డిజిటల్ యువాన్‌ను నేరుగా వాడుకోవచ్చు. మధ్యలో డాలర్ ప్రసక్తి ఉండదు.ప్రస్తుతం మన దేశంలో చాలా మందిని కలవరపెడుతున్న విషయం ఏమిటంటే, అమెరికన్ డాలర్‌తో పోలిస్తే ఇండియన్ రూపాయి విలువ పడిపోవడం. రూపాయి విలువ 84 దాటి 90 వైపు వెళ్తుండటంతో, సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు అందరిలోనూ ఒకటే ఆందోళన మొదలైంది. దీనివల్ల మన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుందా? వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయా? అన్న సందేహాలు వస్తున్నాయి. అయితే, దీని వెనుక రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక సీక్రెట్ స్ట్రాటజీని అమలు చేస్తోందని అంతర్జాతీయ పత్రికలు చెబుతున్నాయి.




## మేరీకోమ్ వ్యాఖ్యలపై వివాదం



భారత బాక్సర్ మేరీకోమ్ ఇటీవల తన వ్యక్తిగత జీవితంపై వార్తల్లో నిలుస్తోంది. ఒక టాక్ షోలో తన మాజీ భర్త కె. ఆన్లర్ కోమ్ నుండి విడాకుల వెనుక కారణాన్ని వెల్లడిస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వ్యతిరేకతను రేకెత్తించాయి. ఆరుసార్లు ఛాంపియన్గా నిలిచిన ఆమె ఇటీవలి ప్రదర్శనలో తన మాజీ భాగస్వామి కరుంగ్ ఓంఖోలర్ (ఆన్లర్) గురించి వ్యాఖ్యానించిన తర్వాత పరిశీలనలో ఉంది.తన విడాకుల గురించి మాట్లాడుతున్నప్పుడు, ఓన్లర్ పురుషుడిగా ఉన్నప్పటికీ స్త్రీ సంపాదనతో జీవిస్తున్నాడని మేరీ పేర్కొంది."కుచ్ భీ విజయవంతమైన కెరీర్ హై హాయ్ నహీ. ఆప్ సునీల్ ఛెత్రీ బాన్ గయే యా భైచుంగ్ భూటియా బన్ గయే? సచ్ బటౌంగి తో షాదీ కీ, మేరీ సంపాదన సే సబ్ కుచ్ మిల్ గయా. ఏక్ రూపియా భీ నహీ కమయా. కౌన్ హోతా హై కమాయిత్కీ లడ్కా? హాయ్, "ఆమె చెప్పింది. ఇప్పుడు, కోమ్ తన ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్లో వీడియోతో వివరణ ఇచ్చింది. తాను పురుష సమాజాన్ని టార్గెట్ చేయలేదని ఆమె తన ప్రకటనలో పేర్కొంది."నమస్కార్. సబ్సే పెహ్లే మాఫీ చాహ్తీ హన్, సోషల్ మీడియా మే మేరా స్టేట్మెంట్ కో లేకర్ కాఫీ లాగ్ కన్ఫ్యూజ్ హో గయా ట్యాబ్ చీజీన్ బాద్లీ, "అని ఆమె తన ఇన్స్టాగ్రామ్ హ్యాండిల్లో పేర్కొంది."మే భవదీయులు ఉన్ సభీ లోగోన్ సే మాఫీ చాహ్తీ హూన్ ఖాస్ కర్ వైడర్ మగ కమ్యూనిటీ సే జింకో మేరీ ఆప్ కీ అదాలత్ షో కే వ్యాఖ్య సే హర్ట్ కియా, నిరాశ హుయ్ థా. వోహ్ వ్యాఖ్య పూర్తిగా హమారే సంఘర్షణ ఔర్ ఇష్యూ సే జుడా హువా థా, వో క్షణం మేరే లియే మానసికంగా అధికం, సలోన్ సే ధాబా హువా దర్ద్, డిప్రెషన్ యూజ్ హోనే కా ఎహ్సాస్ ఔర్ ద్రోహం ఏక్ సాత్ సర్ఫేస్ పర్ ఆ గయా.మేరీ చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో పలు విమర్శలు వచ్చాయి. తనపై వచ్చిన ఆరోపణలపై ఓన్లర్ స్పందిస్తూ, మేరీ తనను మోసం చేసిందని, దానికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పాడు."మొదట, 2013 లో, ఆమె ఒక జూనియర్ బాక్సర్తో ఎఫైర్ కలిగి ఉంది, మా కుటుంబాలు గొడవ పడ్డాయి, ఆ తర్వాత మేము రాజీ పడ్డాము. మరియు 2017 నుండి, ఆమె మేరీ కోమ్ బాక్సింగ్ అకాడమీలో పనిచేసే ఒక వ్యక్తితో సంబంధం కొనసాగిస్తోంది. దానికి సాక్ష్యంగా నా దగ్గర వారి వాట్సాప్ సందేశాలు ఉన్నాయి. ఆమె ఎవరితో వివాహేతర సంబంధం పెట్టుకుందో ఆ వ్యక్తి పేరుతో సహా నా దగ్గర రుజువులు ఉన్నాయి," అని అతను ఐఏఎన్ఎస్తో చెప్పాడు.

### ఐఎస్ఎల్ మీడియా
## హక్కులు ఫ్యాన్కోడ్కు




జియోస్టార్ వంటి దిగ్గజ బిడ్డర్ల నుండి గట్టి పోటీని ఎదుర్కొని, ఫ్యాన్కోడ్ రాబోయే ఇండియన్ సూపర్ లీగ్ సీజన్కు మీడియా హక్కులను దక్కించుకుంది. ముఖ్యంగా, ప్రసార హక్కులు గత సీజన్ కంటే 95 శాతం తక్కువ ధరకు లభించాయి. దీనితో ఐఎస్ఎల్ చుట్టూ నెలకొన్న అనిశ్చితికి ఎట్టకేలకు తెరపడింది. అంతకుముందు, ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్) సీజన్ ఫిబ్రవరి 14 నుండి ప్రారంభమవుతుందని ప్రకటించడంతో షెడ్యూలింగ్పై స్పష్టత వచ్చింది. ఇప్పుడు, ఈ టోర్నమెంట్కు ప్రసార భాగస్వామి కూడా లభించింది.డ్రీమ్-స్పోర్ట్స్ యాజమాన్యంలోని ఈ సంస్థ రెండు వేర్వేరు ప్రతిపాదనలను పంపింది. ఒకటి నిర్మాణానికి, మరొకటి కేవలం ప్రసారం మరియు స్ట్రీమింగ్కు మాత్రమే పరిమితమైనది. ఈ రెండు బిడ్లు రూ. 8.5 కోట్ల మార్కును దాటాయి. బిడ్ మూల్యాంకన కమిటీ నాణ్యత మరియు వ్యయం ఆధారంగా మూల్యాంకనం చేసిన తర్వాత, కేవలం ప్రసారానికి సంబంధించిన ప్రతిపాదనను ఎంపిక చేశారు.ఫ్యాన్కోడ్కు మీడియా హక్కులు జియోస్టార్కు నిరాశ ఈ నిర్ణయం వెనుక ఏఐఎఫ్ఎఫ్ ఆలోచనను ఏఐఎఫ్ఎఫ్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం సత్యనారాయణ వెల్లడించారు."ఐఎస్ఎల్ మీడియా హక్కుల ప్రక్రియను పూర్తి చేసి, భారతదేశంలోని ప్రముఖ క్రీడా ప్లాట్ఫామ్లలో ఒకటైన ఫ్యాన్కోడ్తో భాగస్వామ్యం కుదుర్చుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము," అని సత్యనారాయణ అన్నారు."అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం మరియు అభిమానుల అనుభవంపై ఫ్యాన్కోడ్ దృష్టి పెట్టడం, దేశవ్యాప్తంగా లీగ్ పరిధిని విస్తరించడం మరియు ఎక్కువ మంది ఫుట్బాల్ అభిమానులను ఆకట్టుకోవాలనే మా లక్ష్యానికి అనుగుణంగా ఉంది," అని ఆయన జోడించారు.నిర్మాణ బాధ్యతలను కోల్కతాకు చెందిన కేపీఎస్ స్టూడియోస్ నిర్వహిస్తుంది, వారు రూ. 5.2 కోట్లకు బిడ్ దాఖలు చేశారు. ఈ సంస్థకు ఐ-లీగ్, డ్యూరాండ్ కప్ మరియు బెంగాల్ సూపర్ లీగ్ వంటి టోర్నమెంట్లను నిర్మించడంలో అనుభవం ఉంది.ముఖ్యంగా, జియోస్టార్ రూ. 5 కోట్లకు బిడ్ దాఖలు చేసినప్పటికీ హక్కులను దక్కించుకోవడంలో విఫలమైంది. సోనీ స్పోర్ట్స్ మరియు జీ స్పోర్ట్స్ బిడ్లు సమర్పించలేదు.భారీగా విలువ పతనం త్త ప్రసార ఒప్పందం వాటాదారులకు మరియు అభిమానులకు ఊరటనిచ్చినప్పటికీ, దాని విలువ భారీగా పడిపోయింది.గత సీజన్లో, ఐఎస్ఎల్ ప్రసార ఒప్పందం 163 మ్యాచ్లకు రూ. 275 కోట్లుగా ఉంది, దీని ప్రకారం ఒక్కో మ్యాచ్ విలువ సుమారు రూ. 1.68 కోట్లు. ఈ సీజన్లో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది, ఫ్యాన్కోడ్ కుదించిన 91 మ్యాచ్ల సీజన్కు రూ. 8.62 కోట్లకు బిడ్ను గెలుచుకుంది, దీని ప్రకారం ఒక్కో మ్యాచ్ విలువ రూ. 9.5 లక్షలు. లీగ్ చుట్టూ నెలకొన్న అనిశ్చితి మరియు షెడ్యూలింగ్లో జాప్యం ఉత్పత్తి విలువపై ఎంత ప్రతికూల ప్రభావాన్ని చూపాయో ఈ ఒప్పందం సూచిస్తుంది. ఐఎస్ఎల్ ఫిబ్రవరి 14 నుండి ప్రారంభం ఐఎస్ఎల్ కొత్త సీజన్ ఫిబ్రవరి 14న ప్రారంభం కానుంది. ఈ షెడ్యూలింగ్ వ్యవధిలో మొత్తం 91 మ్యాచ్లు జరగనున్నాయి. ప్రతి జట్టు సొంత మైదానంలో మరియు ప్రత్యర్థి మైదానంలో కలిపి 13 మ్యాచ్లు ఆడుతుంది. మ్యాచ్ల షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు, కానీ ఇతర విషయాలన్నీ కొలిక్కి రావడంతో, షెడ్యూలింగ్కు సంబంధించిన నిర్ణయం త్వరలోనే తీసుకుంటారని భావిస్తున్నారు.

# పద్మశ్రీ అందుకున్న రోహిత్ శర్మ

భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మశ్రీ అవార్డును అందుకున్నందుకు తన కృతజ్ఞతను తెలియజేశారు. ఇది తనకు మరియు తన కుటుంబానికి ఒక ప్రత్యేక క్షణమని ఆయన అభివర్ణించారు మరియు భారతదేశం కోసం మ్యాచ్లు గెలవడానికి తాను నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. ఈ అవార్డును ఒక ప్రత్యేక క్షణంగా పేర్కొంటూ, రోహిత్ భారత ప్రభుత్వానికి మరియు తన క్రికెట్ ప్రయాణంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఎక్స్లో దూరదర్శన్ స్పోర్ట్స్ షేర్ చేసిన ఒక వీడియోలో రోహిత్ శర్మ ఇలా అన్నారు, "పద్మశ్రీ పురస్కారం అందుకోవడం నా కుటుంబానికి ఒక చాలా ప్రత్యేకమైన క్షణం. ఈ గౌరవానికి గాను నేను భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నా కెరీర్లో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికీ కూడా నేను కృతజ్ఞుడను. నా దేశం కోసం మ్యాచ్లు మరియు ట్రోఫీలు గెలవడానికి నేను నిరంతరం కృషి చేస్తాను. ధన్యవాదాలు, జై హింద్."ఈ సంవత్సరం రోహిత్ శర్మతో సహా ఎనిమిది మంది క్రీడాకారులు పద్మ అవార్డులకు ఎంపికయ్యారని గమనించాలి. మాజీ టెన్నిస్ స్టార్ విజయ్ అమృతరాజ్ పద్మభూషణ్ అందుకున్నారు, కాగా మిగిలిన ఏడుగురు క్రీడాకారులు పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ కూడా ఈ అవార్డు గ్రహీతలలో ఉన్నారు.రోహిత్ శర్మ క్రికెట్ కెరీర్ 2007లో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన రోహిత్, గత 19 సంవత్సరాలుగా అన్ని ఫార్మాట్లలో భారతదేశం యొక్క అత్యంత నిలకడైన ప్రదర్శనకారులలో ఒకరిగా నిలిచారు.




బ్యాట్స్మెన్గా మరియు కెప్టెన్గా భారత క్రికెట్పై ఆయన తనదైన ముద్ర వేశారు.రోహిత్ కెప్టెన్సీలో భారతదేశం ప్రపంచ వేదికపై గొప్ప విజయాన్ని సాధించింది. 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి బ్లూ టీమ్ విజయం సాధించింది, తద్వారా ఈ పొట్టి ఫార్మాట్లో ఐసిసి టైటిల్ కోసం సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ఒక సంవత్సరం తర్వాత, 2025లో భారతదేశం ఛాంపియన్స్ ట్రోఫీని కూడా గెలుచుకుంది, ఇది విజయవంతమైన నాయకుడిగా రోహిత్ కీర్తిని మరింత సుస్థిరం చేసింది.మూడు ఫార్మాట్లలో రోహిత్ ప్రదర్శన కెప్టెన్గా తన విజయాలతో పాటు, రోహిత్ అంతర్జాతీయ

క్రికెట్లో ఒ క అద్భుతమైన బ్యా టి ం గ్ రికార్డు ను నెలకొల్పారు. టెస్టుల్లో, అతను 67 మ్యాచ్లలో 1 2 సెంచరీలతో సహా 4,300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. వన్డే ఇంటర్నేషనల్స్లో, రోహిత్ 282 మ్యాచ్లలో 33 సెంచరీలతో 11,500 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. టీ20 ఇంటర్నేషనల్స్లో, అతను ఐదు సెంచరీలతో సహా 4,231 కంటే




ఎక్కువ పరుగులు చేశాడు, ఈ ఫార్మాట్లో అత్యంత విజయవంతమైన బ్యాట్స్మెన్లలో ఒకరిగా నిలిచాడు. రోహిత్ టెస్ట్ మరియు టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు, కానీ అతను 2027 ప్రపంచ కప్లో ఆడాలనే లక్ష్యంతో వన్డేలు ఆడుతూ జట్టు కోసం పరుగులు సాధిస్తున్నాడు.

# టీ20 ప్రపంచకప్కు శ్రీలంక జట్టు




రాజకీయంగా ఉద్రిక్తత నిండిన ఈ ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్కు సహ-ఆతిథ్యమిస్తున్న శ్రీలంక, ఫిబ్రవరి 2న తమ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించిన 20 జట్లలో చివరిది.జట్టు ప్రకటన వెలువడిన రోజునే, ఈ టోర్నమెంట్ తన అతిపెద్ద ఎదురుదెబ్బను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తోంది -- అదే పాకిస్తాన్, భారత్తో జరగాల్సిన తమ కీలక మ్యాచ్ నుండి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం. పెద్ద క్రీడాస్ఫూర్తికి విరుద్ధమైన పరిస్థితులు లంక జట్టు ఎంపిక ప్రాముఖ్యతను కప్పివేశాయి, కానీ ఈ జట్టు ఎంపిక, ప్రక్షాళన కోసం చూస్తున్న సెలెక్టర్ల సుదీర్ఘ మంతనాల తర్వాత జరిగింది. ఈసారి, సెలెక్టర్లు ప్రయోగాలకు స్వస్తి చెప్పి, నమ్మకమైన ఆటగాళ్లకు క్రీజులో సమయం ఇచ్చారు.కెప్టెన్ పునరాగమనం ఇక్కడ పెద్ద వార్త ఏమిటంటే, లోయర్-ఆర్డర్ బ్యాటింగ్ ఆల్రౌండర్ దసున్ షనక కెప్టెన్గా తిరిగి రావడం. శ్రీలంక క్రికెట్ గురించి తెలిసిన వారు షనక తిరిగి రావడం ఈ ఉద్వేగభరితమైన క్రికెట్ దేశానికి 'భవిష్యత్తులోకి తిరిగి వెళ్లిన క్షణం' అని అంటున్నారు.చరిత్ అసలంక కెప్టెన్సీ భారం కింద ఇబ్బంది పడిన తర్వాత -- బలమైన మిడిల్-ఆర్డర్ బ్యాటర్గా బ్యాటింగ్లో కేవలం 16.44 సగటు మాత్రమే సాధించడంతో -- సెలెక్టర్లు తమ స్టార్ ఆటగాడిపై భారాన్ని తగ్గించాలని నిర్ణయించుకున్నారు. కెప్టెన్సీ బాధ్యతలను తిరిగి షనకకు అప్పగించడం ద్వారా, స్వదేశంలో జరిగే ప్రపంచ కప్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవడానికి బోర్డు అనుభవజ్ఞుడి ప్రశాంతతపై నమ్మకం ఉంచుతోంది.స్వదేశ ప్రయోజనం ఇంగ్లాండ్తో జరిగిన సన్నాహక మ్యాచ్లు శ్రీలంకకు అనుకూలంగా సాగకపోయినా, స్వదేశీ జట్టు 2-0తో వెనుకబడి ఉన్నప్పటికీ, ఈ జట్టుకు కొలంబో మరియు క్యాండీలోని తేమతో కూడిన పరిస్థితులను సద్వినియోగం చేసుకుని, వైవిధ్యంతో ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టి, చివరి ఓవర్లలో చెలరేగిపోయే సామర్థ్యం ఉంది.ఈ జట్టులో ప్రధాన ఆయుధం మతీశ పతిరన, ఇతను ఆటలో అత్యంత భయపడే డెత్ బౌలర్లలో ఒకడు. అతని వద్ద స్లింగ్ షాట్ బౌలింగ్ మరియు 150 కి.మీ వేగంతో యార్కర్లు ఉన్నాయి. ప్రేమదాస స్టేడియం ఫ్లడ్లైట్ల వెలుగులో, అతను చెలరేగిపోవడానికి సిద్ధంగా ఉంటాడు. మహీష్ తీక్షణ వేసే ఫింగర్-ఫ్లిక్డ్ క్యారమ్ బాల్తో జతకలిస్తే, ఈ బౌలింగ్ దాడిలో ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టే ఒక రహస్య అంశం ఉంది.ఆల్రౌండర్ల భరోసా లంక జట్టులో వనిందు హసరంగా, కమిందు మెండిస్ మరియు దునిత్ వెల్లాలగే వంటి ఆల్రౌండర్లు కూడా ఉన్నారు, ఇది జట్టుకు 9వ నంబర్ తర్వాత కూడా బ్యాటింగ్ లైనప్ను అందిస్తుంది. వైవిధ్యం మరియు స్థిరత్వంతో కూడిన ఈ అద్భుతమైన లోతు శ్రీలంకకు అతిపెద్ద ఆయుధం. ఆ తర్వాత, సనత్ జయసూర్య రోజుల నాటి దూకుడును తిరిగి తీసుకురావడానికి నిర్భయమైన దూకుడుతో ఆడేందుకు పతుమ్ నిస్సంక మరియు తిరిగి జట్టులోకి వచ్చిన కుసల్ జనిత్ పెరీరా వంటి ఓపెనర్లు ఉన్నారు.ఈ జట్టులో పతుమ్ నిస్సంక, కుసల్ మెండిస్, కుసల్ పెరీరా మరియు చరిత్ అసలంక రూపంలో వైట్-బాల్ క్రికెట్లో బలమైన అనుభవం ఉన్న ఆటగాళ్లు ఉన్నారు.ఆశలు మరియు కఠినమైన నిర్ణయాలు సెలెక్టర్లు నిర్ణయం తీసుకోవడానికి సమయం తీసుకున్నారు, ఆపై ధనంజయ డి సిల్వాను జట్టు నుండి తొలగించడం అనే అత్యంత కఠినమైన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఫార్మాట్లో ఈ క్లాస్ కుడిచేతి వాటం బ్యాట్స్మన్కు ఇది ఒక శకానికి ముగింపు పలికింది. ఈ నిరాశతో పాటు, యువ కమీల్ మిషారా మరియు పవన్ రత్నాయకేలను జట్టులోకి తీసుకోవడం ఒక కొత్త ఉత్సాహాన్ని నింపింది, ఇది స్ట్రోక్ ప్లేకు సులభమైన పరివర్తనను సూచిస్తుంది.

కుసల్ జనిత్ పెరీరాతో తమ భావోద్వేగాలను ముడిపెట్టుకున్న అభిమానులు మనస్ఫూర్తిగా సంతోషిస్తారు. ఖచ్చీ లంకకు అంతిమ వైల్డ్కార్డ్ ఆటగాడిగా మిగిలిపోయాడు మొదటి ఆరు ఓవర్లలోనే ప్రత్యర్థి నుండి ఆటను లాగేసుకోగల ఆటగాడు.ఆట ప్రణాళిక ఆటగాళ్లు ప్రశాంతంగా ఉండేలా శనక నాయకత్వంపై ఆధారపడటం, మధ్య ఓవర్లలో హసరంగా తన మాయాజాలం ప్రదర్శించేలా చూడటం మరియు 2014లో ఫైనల్లో భారత్ను ఓడించి తమ ఏకైక ట్రోఫీని గెలుచుకున్న కీర్తిని పునరావృతం చేయడానికి సొంత ప్రేక్షకుల మద్దతుపై ఆశలు పెట్టుకోవడం ఒక స్పష్టమైన వ్యూహం. నిజానికి, సింహాలు కొన్ని సంవత్సరాలుగా నిశ్శబ్దంగా ఉన్నాయి. ఈ ఫిబ్రవరిలో, అవి మళ్లీ గర్జించడానికి అవసరమైన ఆటగాళ్లు జట్టులో ఉన్నారు.గ్రూప్ బి: శ్రీలంకను గ్రూప్ బిలో ఆస్ట్రేలియా, ఐర్లాండ్, ఒమన్ మరియు జింబాబ్వేలతో పాటు ఉంచారు. వారు ఫేవరెట్లుగా కాకపోయినా, ప్రమాదకరమైన ఆతిథ్య జట్టుగా నిరూపించుకోగలరు. వారు తమ ప్రచారాన్ని ఈ ఆదివారం, ఫిబ్రవరి 8న ఐర్లాండ్తో ప్రారంభిస్తారు.గ్రూప్ దశ మ్యాచ్ల వివరాలు:ఫిబ్రవరి 8: వర్సెస్ ఐర్లాండ్, కొలంబో ,ఫిబ్రవరి 12: వర్సెస్ ఒమన్, పల్లెకెలెఫిబ్రవరి 16: వర్సెస్ ఆస్ట్రేలియా, పల్లెకెలె,ఫిబ్రవరి 19: వర్సెస్ జింబాబ్వే, కొలంబో,జట్టు: దసున్ శనక (కెప్టెన్), పతుమ్ నిస్సంక, కమీల్ మిషారా, కుసల్ మెండిస్, కమీందు మెండిస్, కుసల్ జనిత్ పెరీరా, చరిత్ అసలంక, జనిత్ లియనగే, పవన్ రత్నాయకే, వనిందు హసరంగా, దునిత్ వెల్లాలగే, మహీష్ తీక్షణ, దుష్మంత చమీర, మతీశ పతిరణ, ఇషాన్ మలింగ.

# రొనాల్డో నిరసనతో సంచలనం

సోమవారం అల్ రియాద్తో జరిగిన మ్యాచ్లో అల్ నాస్ర్ 1-0 తేడాతో విజయం సాధించగా, సౌదీ ప్రో లీగ్లో క్రిస్టియానో రొనాల్డో ఆ జట్టు నుంచి తప్పుకోవడంతో సౌదీ ప్రో లీగ్ అపూర్వమైన ప్రతిష్టంభనను ఎదుర్కొంది. ప్రపంచంలోనే టాప్ గోల్స్ సాధించిన ఆటగాడు లేకపోవడం గాయం లేదా పనిభారం వల్ల కాదు, బదులుగా అతని మాజీ రియల్ మాడ్రిడ్ సహచరుడు కరీం బెంజెమాను అల్ ఇట్టిహాద్ నుండి అల్ నాస్ర్కు బదిలీ చేయడం వల్ల జరిగింది. లీగ్ సోపానక్రమానికి నిరసనగా రొనాల్డో ఉద్దేశపూర్వకంగా మ్యాచ్కు దూరమయ్యాడని నివేదించబడింది. సౌదీ అరేబియాలోని "బిగ్ ఫోర్" క్లబ్లలో నియంత్రణ వాటాలను కలిగి ఉన్న సావరిన్ వెల్త్ ఫండ్ అయిన పబ్లిక్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ (ప్రా×ఖీ)పై రొనాల్డో నిరాశకు గురైనట్లు సమాచారం.పోర్చుగీస్ స్టార్ 'పోటీ సమానత్వం లేకపోవడం' అని పిలిచే దానితో, ముఖ్యంగా అల్ హిలాల్కు అందించిన విలాసవంతమైన బలగాల గురించి, కోపంగా ఉన్నట్లు సమాచారం. సౌదీ ప్రో లీగ్లో లీగ్ లీడర్లు అయిన అల్-హిలాల్, డార్విన్ నునెజ్ మరియు థియో హెర్నాండెజ్ మొదలైన వారితో ఇప్పటికే ఆధిపత్యం చెలాయించే జట్టును బలోపేతం చేయడానికి బెంజెమాను ఉచిత బదిలీలో విజయవంతంగా పొందాడనే వాస్తవం, లీగ్లో జరుగుతున్న బదిలీ వ్యాపారం గురించి చెబుతుంది.మరోవైపు, అల్ నాస్ర్ తమ శీతాకాలపు విండోను ప్రశాంతంగా ముగించారు, క్లబ్ 21 ఏళ్ల ఇరాకీ మిడ్ఫీల్డర్ హేదర్ అబ్దుల్కరీమ్తో మాత్రమే ఒప్పందం కుదుర్చుకుంది.నివేదికల ప్రకారం, రొనాల్డో ఈ చర్యను వ్యతిరేకిస్తూ, లీగ్లో "పోటీ సమతుల్యతను" కొనసాగించాలని అన్నారు. ఈ ప్రయత్నాలు ఉన్నప్పటికీ, బదిలీ విండో ముగిసేలోపు ప్రా×ఖీ మద్దతుతో బెంజెమా కోసం తరలింపును ఖరారు చేశారు. నిరసనగా, రొనాల్డో తనను తాను మ్యాచ్డే జట్టు నుండి దూరంగా ఉంచుకోవాలని నిర్ణయించుకున్నారు.అల్ నాస్ర్ క్రీడా డైరెక్టర్ సిమావో కౌటిన్హో మరియు జజుూ జోస్ సెమెడో - ఇద్దరూ పోర్చుగీస్ - క్లబ్ బోర్డు వారి అధికారాన్ని "స్తంభింపజేసినట్లు" కూడా నివేదించబడింది. క్లబ్కు అల్ హిలాల్ యొక్క "రాజకీయ శక్తి" లేదని మేనేజర్ జార్జ్ జీసస్ బహిరంగంగా అంగీకరించిన తర్వాత పవర్ డైనమిక్స్లో మార్పులు వచ్చాయి. ఎప్పుడూ లేనంత ప్రతిష్టాత్మకంగా ఉండే రొనాల్డో, లీగ్ టైటిల్ వేటలో ఒంటరిగా ఉన్నట్లు అర్థం చేసుకోవచ్చు. రొనాల్డో లేనప్పుడు, సెనెగల్ ఫార్వర్డ్ సాడియో మానే ఒంటరి గోల్తో అల్-నాస్ర్కు మూడు పాయింట్లు లభించాయి.






ఈ శుక్రవారం అల్ ఇట్టిహాద్తో జరిగే కీలక పోరుకు జట్టు సిద్ధమవుతుండగా, రొనాల్డో బరిలోకి దిగుతాడా లేదా అనేది ఆసక్తికరంగా ఉంటుంది. పోర్చుగీస్ సూపర్స్టార్ క్రిస్టియానో రొనాల్డో, ప్రిన్స్ తుర్కి బిన్ అబ్దుల్ అజీజ్ స్టేడియంలో అల్-రియాద్తో జరిగిన సౌదీ ప్రో లీగ్ మ్యాచ్లో అల్-నస్ర్ జట్టు ప్లేయింగ్ ఎలెవన్లో గానీ, రిజర్వ్ బెంచ్లో గానీ భాగం కాలేదు. ఈ టోర్నమెంట్ టైటిల్ రేసు మధ్యలో ఉంది, అల్-నస్ర్ తమ చిరకాల ప్రత్యర్థి అల్ హిలాల్తో పాయింట్ల వ్యత్యాసాన్ని తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం, టోర్నమెంట్ ప్రారంభంలో పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రొనాల్డో జట్టు, ప్రత్యర్థి క్లబ్ కంటే మూడు పాయింట్లు వెనుకబడి ఉంది. ఇంకా 16 మ్యాచ్లు ఆడాల్సి ఉంది, కాబట్టి అల్-నస్ర్ 2009 తర్వాత మొదటిసారిగా టైటిల్ను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.రొనాల్డో ఎందుకు సమ్మె చేస్తున్నాడు మరియు అల్ రియాద్తో జరిగిన మ్యాచ్లో జట్టులో ఎందుకు భాగం కాలేదు ఫుట్బాల్ జర్నలిస్ట్ ఫాబ్రిజియో రొమానో నివేదించిన ప్రకారం, పోర్చుగీస్ స్టార్ ఫిట్గా ఉన్నప్పటికీ మరియు అతని పనిభారంపై ఎలాంటి ఆందోళనలు లేనప్పటికీ, జట్టు లైనప్లో భాగం కాలేదు. అతని నిర్ణయం వెనుక కారణాన్ని వివరిస్తూ అనేక నివేదికలు వెలువడ్డాయి. పోర్చుగీస్ మీడియా సంస్థ ఎ బోలా ప్రకారం, ఐదుసార్లు బ్యాలన్ డి'ఓర్ విజేత బదిలీల మార్కెట్లో కార్యకలాపాలు లేకపోవడంపై సంతోషంగా లేడు. ఈ విండోలో క్లబ్ కేవలం 21 ఏళ్ల మిడ్ఫీల్డర్ హేదర్ అబ్దుల్కరీమ్ను మాత్రమే జట్టులోకి తీసుకుంది. మరోవైపు, అల్ హిలాల్, జట్టులోకి తీసుకుంది.స్కై స్పోర్ట్స్ యొక్క మరో భావిస్తున్నాడు.

# గ్యాప్‌లేకుండా తగ్గేదేలే అంటున్న బన్నీ



టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కెరీర్ స్పీడ్ ను ఇప్పుడు చూస్తుంటే బన్నీకి బ్రేక్ అన్నమాటే లేదేమో అని అనిపిస్తోంది. ఎందుకంటే ఒక సినిమా పూర్తి కాకముందే మరో మూడు చిత్రాలను లైన్ లో పెట్టేస్తూ ఫుల్ బిజీ బిజీ షెడ్యూల్ తో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఆయన లైనప్ చూసిన అభిమానులు, సినీ వర్గాల్లో అసలు గ్యాప్ ఎక్కడుందని ప్రశ్న వినిపిస్తోంది. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న ఓ భారీ ప్రాజెక్ట్ షూటింగ్ లో పాల్గొంటున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో హై బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఆ సినిమాపై ఇప్పటికే ఆడియన్స్, అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అట్లీ స్టైల్ మాస్ ట్రీట్మెంట్, బన్నీ ఎనర్జీ కలిస్తే బాక్సాఫీస్ షేక్ అవుతుందనే నమ్మకం అభిమానుల్లో కనిపిస్తోంది. అదే సమయంలో మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగారాజ్ తో కూడా బన్నీ సినిమా చేయనున్నట్టు అధికారిక ప్రకటన రావడం విశేషం. ఖైదీ, విక్రమ్, లియో వంటి స్టైలిష్ యాక్షన్ సినిమాలతో లోకేష్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. దీంతో ఆ కాంబోపై కూడా భారీ హైప్ నెలకొంది. బన్నీని లోకేష్ ఎలా ప్రెజెంట్ చేస్తారో అన్న ఆసక్తి అందరిలో ఉంది. అంతటితో ఆగలేదు. ఇప్పటికే సంచలనం సృష్టించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో కూడా అల్లు అర్జున్ మూవీ ఫిక్స్ అయ్యింది. మధ్యలో ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందనే వార్తలు వచ్చినప్పటికీ, తాజాగా ఇది ఇంకా లైనప్ లోనే ఉందని క్లారిటీ వచ్చింది. సందీప్ వంగా స్టైల్ ఇంటెన్స్ డ్రామాలో బన్నీ కనిపిస్తే అది కంప్లీట్ గా కొత్త యాంగిల్ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికైనా మార్పు వస్తుందా? అలాగే, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో మరోసారి చేతులు కలపనున్నారనే టాక్ కూడా బలంగా వినిపిస్తోంది. జులాయి, సన్ ఆఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో వంటి హిట్ సినిమాల తర్వాత ఆ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అయితే ఫ్యాన్స్ కు పండుగే. తాజాగా బాలీవుడ్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కూడా బన్నీకి కథ వినిపించారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధురంధర్ తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఆయన కథ చెప్పడంతో మరో కొత్త కాంబినేషన్ చర్చకు వచ్చింది.

## సుమతీ శతకం" టీజర్, ట్రైలర్‌కు

# మాస్ మహారాజా ప్రశంసలు



విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మాణంలో, ఎంఎం నాయుడు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'సుమతి శతకం'. అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఇప్పటికే విజయానికి సంబంధించిన ఫస్ట్ లుక్, టీజర్ ఇంకా పాటలకు మంచి స్పందన లభించింది. పాటల్లో అమర్దీప్ వేసిన స్టెప్పులకు ప్రేక్షకుల నుండి మంచి అభినందనలు లభించాయి. సుభాష్ ఆనంద్ సంగీతం పాటలకు మరింత ప్రాముఖ్యతను పెంచింది. రాయలసీమ ప్రాంతంలో ఇప్పటికే ప్రమోషన్స్ టూర్ లో చక్కటి స్పందన తెచ్చుకుంది సుమతి శతకం చిత్ర బృందం. అలాగే తిరుపతిలోని ఒక కళాశాలలో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. సీరియల్స్ అలాగే బిగ్బాస్ ద్వారా ప్రతి ఇంట్లో ఒకరిగా అందరికీ పరిచయమైన అమర్దీప్ చౌదరి మాస్ మహారాజ్ రవితేజ అభిమాని అని అందరికీ తెలిసిన విషయమే. ఈ చిత్రానికి సంబంధించిన కంటెంట్ చూసిన మాస్ మహారాజ్ రవితేజ గారు స్పందిస్తూ... "అమర్దీప్, నీ సినిమా సుమతీ శతకం చిత్ర టీజర్, ట్రైలర్ ఇంకా ఇతర కంటెంట్ చూడడం జరిగింది.

## అడివి శేష్ ఆవిష్కరించిన 'క్యాట్'



వి.ఆర్.జి.ఆర్ మూవీస్ బ్యానర్ పై వై. గంగాధర్ సమర్పణలో, రజని గొంగటి నిర్మాతగా నూతన దర్శకుడు జి.వి. నాయుడు దర్శకత్వం వహించిన చిత్రం క్యాట్ ఫస్ట్ కాపీ రెడీ చేసుకుని త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం కాన్సెప్ట్ పోస్టర్ ని ప్రముఖ సినీ హీరో అడివి శేష్ హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియో లో విడుదల చేశారు. ఈ సందర్భంగా అడివి శేష్ మాట్లాడుతూ.. నటీనటులకు, సాంకేతిక నిపుణులకు శుభాకాంక్షలు తెలిపి "క్యాట్" మూవీ ఘన విజయం సాధించాలి అని అన్నారు. డ్రామా, థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో జి.వి. నాయుడు, వి.జె. బాలు, లావణ్య, కళ్యాణి రాణి ప్రధాన పాత్రల్లో నటించారు.

## "కపుల్ ఫ్రెండ్లీ" మూవీ ట్రైలర్‌కు

# ప్రభాస్ ప్రశంసలు



సంతోష్ శోభన్, మానస వారణాసి హీరో హీరోయిన్లుగా నటించిన "కపుల్ ఫ్రెండ్లీ" మూవీ ట్రైలర్ రీసెంట్ గా రిలీజైంది. ఈ ట్రైలర్ బాగుందంటూ ప్రశంసలు అందించారు రెబల్ స్టార్ ప్రభాస్. ఆయన "కపుల్ ఫ్రెండ్లీ" ట్రైలర్ ను ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. ఇది నేరుగా హృదయాల్లోంచి చెప్పిన ప్రేమ కథ అంటూ అప్రిషియేట్ చేశారు. తమ మూవీ ట్రైలర్ కు ప్రభాస్ నుంచి వచ్చిన ప్రశంసలతో "కపుల్ ఫ్రెండ్లీ" మూవీ టీమ్ సంతోషాన్ని వ్యక్తం చేస్తోంది.

## బీసీ సెంటర్స్ ఆడియన్స్‌కు

# 'ఎర్రచీర' బంపర్ ఆఫర్



బేబి దమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్టైన్మెంట్స్, శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "ఎర్రచీర -- ది బిగినింగ్". మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ అంశాలతో రూపొందిన ఈ చిత్రం ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ ముద్దుల మనవరాలు బేబీ సాయి తేజస్విని కీలక పాత్రలో నటించగా, దర్శకుడు క్రియేటివ్ స్టార్ సుమన్ బాబు స్వీయ దర్శకత్వం వహిస్తూ ఒక ముఖ్య పాత్రను కూడా పోషించారు. సినిమా విడుదలకు సమీపిస్తున్న సందర్భంగా దర్శకుడు క్రియేటివ్ స్టార్ సుమన్ బాబు ప్రింట్, వెబ్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎర్రచీర -- ది బిగినింగ్ ఒక విలక్షణమైన కథాంశంతో రూపొందిన సినిమా. మదర్ సెంటిమెంట్‌కు హారర్, యాక్షన్ అంశాలు బలంగా మిళితమయ్యాయి" అని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రాన్ని వీక్షించిన డిస్ట్రిబ్యూటర్లు, సెన్సార్ బోర్డు సభ్యులు సినిమా కంటెంట్‌పై ప్రశంసలు కురిపించారని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా సినిమాలోని ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటాయని సెన్సార్ టీమ్ అభిప్రాయపడినట్లు తెలిపారు. సినిమా విడుదలకు కొంత ఆలస్యమైనప్పటికీ, చూసిన ప్రతి ఒక్కరూ కంటెంట్ అద్భుతంగా ఉందని ప్రశంసించారని, ఇది ఒక లేడీ ఓరియెంటెడ్ చిత్రం అయినప్పటికీ కుటుంబమంతా కలిసి చూసేలా రూపొందించామని దర్శకుడు క్రియేటివ్ స్టార్ సుమన్ బాబు అన్నారు.

## "బ్లడ్ రోజస్" యూనిట్‌కు

# బాబు మోహన్ బెస్ట్ విషెస్



టీబీఆర్ సినీ క్రియేషన్స్‌లో కె,నాగన్న మరియు కె లక్ష్మమ్మ సమర్పణలో హరీష్ కమర్తి నిర్మాతగా ఎల్లప్ప కో ప్రొడ్యూసర్ గా ఎంజిఆర్ రచయిత మరియు దర్శకత్వంలో వస్తోన్న చిత్రం బ్లడ్ రోజస్. ధర్మ కీర్తి రాజు, అప్సర రాణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ ట్రైలర్ ను ఇటీవల రాజేంద్రప్రసాద్ విడుదల చేశారు. తాజాగా చిత్ర యూనిట్ కు నటుడు బాబు మోహన్ బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సినిమాలో కీలక పాత్రలో శ్రీలు, క్రాంతి కిల్లి నటించగా,సుమన్, ఘర్షణ శ్రీనివాస్, టార్జన్, రాజేంద్ర, జూనియర్ రేలంగి, జగదీశ్వరి, మణి కుమార్ , ధ్రువ, అనిల్, నరేంద్ర , ప్రగ్యా, నవిత, జబర్దస్త్ జీఎంఆర్, జబర్దస్త్ రాము, జబర్దస్త్ బాబు, ఈటీవీ జీవన్, మమత రెడ్డి, జ్యోతి, ఆచార్యలు తదితరులు నటించారు. దర్శకుడు ఎంజిఆర్ ఈ సినిమాను గ్రిప్పింగ్ స్క్రీన్ ప్లే తో ప్రేక్షకులు ఎంగేజ్ అయ్యే విధంగా చిత్రీకరణ చేశారు.

## "పల్లి చట్టంబి" నుంచి

# కయదు ఫస్ట్‌లుక్



మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ "పల్లిచట్టంబి". ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ రోజు కయదు లోహర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. డ్రాగన్ మూవీ సక్సెస్ తర్వాత ఆడియెన్స్ లో పెరిగిన ఆమె క్రేజ్ ఈ సినిమాను ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఇటీవలే ఐదు భాషల్లో రిలీజ్ చేసిన "పల్లిచట్టంబి" మోషన్ పోస్టర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ ప్రెస్టీజియస్ మూవీ ఏప్రిల్ 9న హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ ఐదు భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. 50, 60 దశకాల నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ మూవీలో హీరో టొవినో థామస్ ఇప్పటిదాకా చూడని విధంగా సరికొత్తగా కనిపించనున్నారు. "పల్లి చట్టంబి" సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు నెలకొంటున్నాయి.

## 6వ తేదీన వరల్డ్ వైడ్‌గా

# దక్షిణ కాళీ



సుబ్బు, ప్రియాంక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా దక్షిణ కాళీ. హీరోయిన్ అర్చన అమ్మవారి పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రానికి కథను అందించి శ్రీనిధి క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు సత్యవాణి మీసాల. డివోషనల్ కథతో తెరకెక్కిస్తున్నారు దర్శకుడు తోట కృష్ణ. ఈ సినిమా ఈ నెల 6న తెలుగు, తమిళ, కన్నడలో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర సాంగ్స్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ దర్శకుడు వి. సముద్ర, నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. పాటల విడుదల అనంతరం దర్శకుడు వి సముద్ర మాట్లాడుతూ దక్షిణ కాళీ సినిమా పాటలు, ట్రైలర్ చాలా బాగున్నాయని అన్నారు. ఈ సినిమా కంటెంట్ చూస్తుంటే అమ్మోరు మూవీ గుర్తుకు వస్తోందని అన్నారు. అరుంధతి సినిమాలో సోనూ సూద్ లా ఈ చిత్రంలో విలన్ గా నటించిన ఆజాద్ కు పేరు రావాలని ఆయన చెప్పారు. సోనూసూద్ ను అంత రెమ్యునరేషన్ ఇచ్చి పెట్టుకోలేని నిర్మాతలకు ఆజాద్ మంచి ఆప్షన్ అవుతాడని వి.సముద్ర అన్నారు.

## శ్రీ చిదంబరంతో వాళ్ల మనోభావాలు

# సంతృప్తి చెందుతాయి

**దర్శకుడు వినయ్ రత్నం**

శ్రీమతి. చింతా వరలక్ష్మీ సమర్పణలో శ్రీ చక్రాస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ మీద చింతా వినీష రెడ్డి, చింతా గోపాల కృష్ణా రెడ్డి నిర్మాతలుగా చింతా రాజశేఖర్ రెడ్డి సహ నిర్మాతగా రూపొందిన 'శ్రీ చిదంబరం'. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా వినయ్ రత్నం దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈసందర్భంగా దర్శకుడు వినయ్ రత్నం మంగళవారం పాత్రికేయులతో ముచ్చటించాడు. ఆ విశేషాలివి.



**'శ్రీ చిదంబరం గారు' అనే ఈ కథ ఎందుకు చెప్పాలనుకున్నారు?**

ఈ ప్రజెంటేషన్ మోర్ ఇన్ఫరియట్ కాంప్లక్స్, ఇన్‌సెక్యూరిటీస్‌తో ఫీలవుతూ వాళ్ల లైఫ్‌ను కాన్ఫిడెంట్‌గా లీడ్ చేయాలేకపోతున్నారు. పక్కవాళ్లకు ఉన్నవి చూసి మనకు అవి లేవు కదా అని కంపేర్ చేసుకుంటున్నారు. ఈ టైమ్‌లో చెప్పాల్సిన కథ అనిపించింది. అందుకే ఇలాంటి కథను సున్నితమైన భావోద్వేగాలతో చెప్పాలని అనుకున్నాను.

**ఈ కథ ద్వారా మీరు ఎలాంటి అంశాన్ని డీల్ చేస్తున్నారు?**

అద్దంలో నిలబడి మనల్ని మనం చూసుకుని మనం బాగున్నామని ముందు మనం నమ్మాలి. ఒక మనిషిని నువ్వు ప్రేమించగలగాలి అంటే మొదట నిన్ను నువ్వు ప్రేమించాలి అనేది ఈ కథ సారాంశం.

**మీ నేపథ్యం ఏమిటి:? ఈ సినిమా అవకాశం ఎలా వచ్చింది?**

25 షార్ట్ ఫిల్మ్ చేశాను. రాజమండ్రి మాది. నిహారిక కొణిదెల గారి సమర్పణలో ఫిల్మ్ ఫెస్టివల్స్ కోసం ఓ షార్ట్ ఫిల్మ్‌చేశాను. థియేట్రికల్‌గా ఇది మొదటి సినిమా. మొదట ఈ సినిమా క్రౌడ్ ఫండింగ్‌తో స్టార్ట్ చేశాము. ఆ తరువాత నిర్మాత చింతా గోపాల కృష్ణారెడ్డి గారి ఈ కథ నచ్చి ప్రొడ్యూస్ చేశాడు.

**ఈసినిమాలో ఆర్టిస్టుల ఎంపిక ఎలా జరిగింది?**

ఈ సినిమాలో చిదంబరం అనే పాత్రకు సింగిల్ టేక్‌లో ప్లే చేయాలి. ఈ కథ అనుకున్నప్పుడే వంశీని హీరోగా అనుకున్నాను. మెల్ల కన్నుతో ఈ పాత్ర చేయడం అంతా ఈజీ కాదు .దానికి చాలా ప్రాక్టిస్ కావాలి. ఇక మిగతా ఆర్టిస్టులందరిని ఈస్ట్ గోదావరిలో అడిషన్ తీసుకుని, నేచురాలిటి కోసం రాజమండ్రిలో అడిషన్ తీసుకుని అక్కడి వాళ్లనే తీసకున్నాను. అందర్ని వర్క్‌షాప్ ద్వారానే తీసుకున్నాను.

**ఈ సినిమా ప్రీమియర్స్‌కు ఎలా స్పందన వస్తోంది?**

సినిమా చూసిన వాళ్లందరూ చాలా ఫ్రెష్ సినిమా చూశామని అన్నారు. కేరాఫ్ కంచరపాలెం , పెళ్లి చూపులు సినిమాతో కంపేర్ చేస్తున్నారు. నేను ఈ సినిమాలు చూసి నేర్చుకున్నాను. ఆ సినిమాలతో నా సినిమాను పోల్చడం ఆనందంగా ఉంది.

**ఈ సినిమాలో వినోదానికి ఎంత వరకు స్కోప్ ఉంది?**

ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రం కాదు. ప్యూర్ ఎమోషనల్ జర్నీ ఇది. కాకపోతే ఈ సినిమాలో ఎవ్వరిని ఇబ్బంది పెట్టని క్లీన్ కామెడీ ఉంటుంది.

**మీ రియల్‌లైఫ్‌లో శ్రీ చిదంబరం గారు పాత్ర తరహా మనుషులు తారసపడ్డారా?**

చాలా మంది స్నేహితులని చూశాను. ఇన్‌సెక్యూర్డ్‌గా ఫీలవుతున్న వాళ్లందరు ఈ సినిమా కథకు ఇన్‌స్పిరేషన్. ఇప్పటికీ నా స్నేహితుడు జయంత్. యూఎస్‌లో ఉంటాడు. వాడు ఎక్కడికి వెళ్లడు. ఎవ్వరిని ఇబ్బంది పెట్టాడు. వాడ్ని చూసి ఈ కథ చెప్పాలని అనిపించింది.

**ఈ సినిమాలో సంగీతం ఎలా ఉంటుంది?**

ఈ సినిమాకు మ్యూజిక్ ఎంతో ప్రాణం. అయిదు పాటలు ఉంటాయి. కీరవాణి గారు పాడిన పాటతో పాటు అన్ని పాటలు బాగుంటాయి. అన్ని పాటలు కథను చెబుతాయి. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చాలా బాగుంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-